RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 21 Issue No. 11 Monthly November 2024 ISSN No. 2456-4702 Rs. : 15/-



## భావ కవి దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి

## Southern Private Lecturers Teachers Organisation (SPLTO) ఆధ్వర్యంలో

# డా॥. ఎ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం




ఆంధ్ర విశ్వవిద్యాలయం సహాచార్యులు డా॥. బూసి వెంకటస్వామి గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు



ప్రభుత్వ డిగ్రీ కళాశాల సహాచార్యులు
డా॥. జి. వెంకటలాల్ గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు




చలపతి ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు
డా॥. రత్నబాబు పిల్లి గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు



కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు
డా॥. మంథని శంకరయ్య గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆచార్యులు
డా॥. పడాల జగన్నాధరావు గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# భావవీణ

(కళలు - సాహిత్య - సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)




# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522 034.
Mail : bhavaveena2024@gmail.com
Cell : 99499 29674, 79890 88274.

**BHAVAVEENA**
(MONTHLY MAGAZINE)
Journal - Arts, Literature, Culture and Language Study

ISSN No. : 2456-4702
RNI No. : APTEL/2003/12253

| | | |
|---|---|---|
| ముద్రణ | : | **నవంబర్ - 2024** |
| ప్రతులు | : | **500** |
| వెల | : | **రూ. 15/-** |
| కాపీలకు | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| గమనిక | : | **ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం.** |
| ఎడిటోరియల్ చిరునామా | : | **డి. నెం. 135-14-716, 12వ లైన్, ద్వారకా నగర్, నగరాలు, గుంటూరు - 034.** |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | **తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్ గుంటూరు జిల్లా, సెల్ : 94 94 660 509.** |




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)



***Founder :***

Kolla Sri Krishnarao (Late)

***E-mail :***

bhavaveena2024@gmail.com

7989781963

9949929674

7989088274

# 135-14-716, Dwaraka Nagar,
12th Lane, Nagaralu, Guntur - 522034.



**Vol. 21 - Issue. 11 - November 2024 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



**EDITORIAL BOARD**

*Honourable Editor*

**Dr. PITTA SANTHI**

*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),Ph.D.*

*Chief Editor*

**Dr. PAYARDA NAGAIAH**

*M.A.(Tel), M.A(Pol-Sci).,M.Ed.,Ph.D.*

# 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034.

**ADVISORY COMMITTEE**

1. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Vice Chancellor,
   Dravidian University, Kuppam, A.P.
2. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Prof. Darla Venkateswara Rao,** M.A., M.Phil., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Hyderabad Central University, Hydetabad, Telangana.
5. **Dr. Thottempudi Sree Ganesh,** M.A., M.Phil
   (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics
   and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San).,
   M.A (Ling)., PhD.
   Associate Professor, Dept. of Telugu &
   Chairman, BOS Philothrophy & Religion Studies,
   Andhra University, Visakhapatnam, A.P.
7. **Prof. T. Rama Prasad Reddy**
   Dean, Faculty of Arts & Education,
   Yogi Vemana University, Kadapa, Andhra Pradesh.
8. **Dr. T. Swarupa Rani,** M.Sc., M.Ed., M. Phil., Ph.D.
   Principal,
   St.Joseph's College of Education for Women,
   Sambasivapet, Guntur, Andhra Pradesh.

**ASSOCIATE EDITORS**

1. **Dr. N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   HOD, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI,
   Tamilnadu.

3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.

4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.

5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.

6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
University of Hyderabad, Gachibowli - 46,
Hyderabad, Telangana.

11. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Vice Principal,
Govt. Degree College, Yemmiganuru.

12. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University,
Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Pitta Sundara Babu**, ***M.A., B.L.,***
Advocate, Narasapur.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, Guntur - 2. Cell : 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed and Published by Dr. P. Nagaiah, #135-14-716, Dwaraka Nagar, 12th Lane,
Nagaralu, GUNTUR - 522 034. Andhra Pradesh. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com. Printed at : GLS Enterprises, Guntur - 2. Ph. 94 94 660 509.

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# భావ కవి - దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి

(జననం : నవంబర్ 1 1897 మరణం : ఫిబ్రవరి 24 1980)

"కృష్ణశాస్త్రి ఒక గంధర్వ గీతం. విశ్వాస పారిజాతం. కథ శిల్ప వివరించి పాటల పరమేశ్వరుడు. భావుకథా పట్టభద్రుడు. వేదనా మందాకిని. ఆయన స్పర్శతో ప్రాణం గాన. పదం శిల్పం అయింది. వలాహక ఘోష వాక్యములో ఇమిడింది. సాగరం అక్షరం లోకి చొరబడింది" అని డాక్టర్ సి.నారాయణరెడ్డి కవితాత్మకంగా దేవులపల్లి కృష్ణశాస్త్రి గురించి పేర్కొన్నారు.

దేవరపల్లి వెంకట కృష్ణశాస్త్రి పిఠాపురం దగ్గర చంద్రంపాలెం, తూర్పుగోదావరి జిల్లా(ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసిన ఏటిపాక మండలం)లో పండిత కుటుంబంలో తమన్న శాస్త్రి సీతమ్మలకి 1897 నవంబర్ 2వ తేదీ జన్మించాడు. పిఠాపురం హైస్కూల్లో వీరి ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారు. అక్కడే వీరికి కూచి నరసింహ, రఘుపతి వెంకటరత్నం గార్లతో పరిచయం ఏర్పడి, ఆంగ్ల సాహిత్యం వైపు అభివృద్ధి నేర్పరిచారని కృష్ణశాస్త్రి స్వయంగా చెప్పారు. తరువాత 1918 ఆ సంవత్సరం విజయ నగరం వెళ్లి అక్కడ రాజా గారి కళాశాల డిగ్రీ పూర్తి చేశారు. తిరిగి కాకినాడ చేరుకుని పిఠాపురం మిషన్ హై స్కూల్లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. బ్రహ్మ సమాజం సూత్రాలు పట్ల ఆకర్షితుడై ఉద్యోగంకి రాజీనామా చేసి బ్రహ్మ సమాజ కార్యక్రమాలు నిర్వహించారు.

వీరికి రాజహంసతో వివాహన అయింది. వీరు అన్యోన్య దాంపత్యం గుర్తు ఒక కుమారుడు దేవరపల్లి సుబ్బరాయ శాస్త్రి, కూతురు సీత. వీరి దాంపత్యం ఎంతో కాలం నిలవలేదు. భార్య చనిపోయింది తర్వాత వీరు 1922లో రెండో పెళ్లి చేసుకున్నారు. మీరు నవ్య కవుల కవితలని గానం చేస్తూ నలుమూలలలో తిరుగుతూ గడిపారు. 1929లో శాంతినికేతను దర్శించారు అక్కడ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తో పరిచయం ఏర్పడింది. మీరు పరిచయంతో వీరి మధ్య సాహిత్య సంబంధాలు బలపడ్డాయి. 1930లో పిఠాపురంలో వేశ్య వివాహ సంస్థ ను స్థాపించి, వేశ్యలకులకి వాహనం చేయించారు. 1933-41 మధ్యకాలంలో కాకినాడ కాలేజీలో తిరిగి అధ్యాపక వృత్తిని చేపట్టారు. 1942లో బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో మల్లేశ్వరి చిత్రానికి పాటలు రాశాడు. తరువాత అనేక చిత్రాలకు సాహిత్యం అందించారు. ఆకాశవాణిలో చేరి తెలుగు సాహిత్య ప్రయోక్తక అనేక గేయాలు, నాటికలు ప్రసంగాలు అందించారు. భావ కవిగా ఆంధ్ర షెల్లీల్గా ప్రసికెక్కాడు దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి. దేవులపల్లి కృష్ణశాస్త్రి సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించారు. ఆ పాత మధురమైన కృష్ణశాస్త్రి సాహిత్యం ఇక్షుర సార్ణవం వంటిదని శ్రీ శ్రీ శ్లాఘించారు. లాలిత్యం సారల్యం, ప్రకృతి సౌందర్యం కృష్ణశాస్త్ర పాటల్లోని ప్రధాన లక్షణాలు. భావోద్వేగాలకు, హృదయ స్పందనలకు అక్షరరూపం ఇచ్చిన భావ కవితలంత సుకుమారంగా ప్రణయ విహార గీతాల్ని రాసిన కవి. ఆత్మ నివేదన, ఆరాధన గల భక్తి గీతాలు కూడా అనేకం. రాజ మకుటం, సుఖదుఃఖాలు, కలిసిన మనసులు, అమెరికా అమ్మాయి, గోరింటాకు మొదలగు చిత్రాలలో 170 పైగా పాట రాశారు. తెలుగు సినిమా పాటకు దిశా నిర్దేశం చేసిన కవులు కృష్ణ శాస్త్రి ఒకరు. గొప్ప వక్తగా, రచయితగా, భావకవుల ప్రతినిధిగా పేరుపొందిన కృష్ణశాస్త్రి గొంతు క్యాన్సర్ తన గొంతు మూగ పోయింది. కానీ ఆయన రచన పరపర కొనసాగింది ఆయనకు అనేక సన్మానాలు ప్రశంసలు.

- చీఫ్ ఎడిటర్

# Contents (విషయ సూచిక)

| | | | |
|---|---|---|---|
| 1. | తెలుగు సామెతలు - సాంఘిక, సాంస్కృతిక జనజీవన చిత్రణం | - డా॥. డి. జ్యోతమ్మ | 7 |
| 2. | కవి ఊహా....! | - డా॥. మహ్మద్ హసేన | 13 |
| 3. | దీపం, వెలుగు - జ్యోతి, జ్ఞాన ప్రకాశం | - ఎం. గంగా భవాని | 16 |
| 4. | ప్రజలందరి గొడవే "నా గొడవ" - ప్రజాకవి కాళోజి | - డా॥. సంగాల కోమల | 19 |
| 5. | తెలుగు శతక సాహిత్యం - సామాజిక విశ్లేషణ | - మేకల శిరీష | 22 |
| 6. | విజయం మనదే - నాటకం - కమ్యూనిస్టు బావజాలం | - డా॥. పురుషోత్తం గుంట | 28 |
| 7. | తెలుగు జానపదుల వైద్య విధానం | - గంటెపోగు రత్నకుమారి | 31 |
| 8. | విభిన్న సృజన సాహిత్య ధోరణులు - సుజనా దేవి | - పర్లపల్లి శ్రీశైలం | 35 |
| 9. | భూతం ముత్యాలు మొగలి నవల - ఒక పరిశీలన | - పుల్ల కుమారస్వామి | 41 |
| 10. | సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య సేవ | - సాలి ధనావత్ | 46 |

# తెలుగు సామెతలు – సాంఘిక, సాంస్కృతిక జనజీవన చిత్రణం

– డా॥. డి. జ్యోతమ్మ, ఎడిటోరియల్ అసిస్టెంట్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ఏదైనా ఒక విషయాన్ని చెప్పేటప్పుడు పోలికకోసం చెప్పే వాక్యం 'సామెత'. 'సామెత'ను నానుడులు, సుద్దులు, జనశ్రుతులు, శాస్త్రములు, మాటలు అనే పదాలతో కూడా వ్యవహరిస్తారు. 'సామెత'కు బదులు తెలుగు సాహిత్యంలో లోకోక్తి, శ్లోకము, సామ్యము, జనవాదము, లోకహితోక్తి, నానుడి, నుడికారము పదాలు ఉపయోగించారు.

## సామెత నిర్వచనాలు :

### విదేశీయుల నిర్వచనాలు

**అరిస్టాటిల్** : "Proverb is a remnant from old philosophy preserves amidst count less destructions by reason of its brevity and Fitness for use" (సంక్షిప్తత, ప్రయోగార్హత కారణాలుగా అసంఖ్యాకమైన ఆటుపోట్లకు ఎదురొడ్డి నిలిచిన ప్రాచీన జిజ్ఞాసా అవశేషమే సామెత)

**Cervantes :** "Short sentences drawn from long experience" (తరతరాల అనుభవం సృష్టించిన సంక్షిప్తవాక్యాలు సామెతలు)

**Bacon :** "Edged tools of speech" (పదునైన వాక్పరికరాలు సామెతలు)

**Hamid :** "A proverb is to speech what salt is to food" (భోజనానికి ఉప్పులాంటిది భాషకు సామెత)

### ఆంగ్ల నిఘంటువులు - సామెత నిర్వచనం :

(ఆక్స్‌ఫర్డ్ ఆంగ్లసామెతల నిఘంటువు) The oxford Dictionary of English proverbs

*"A short, pithy saying in common and recognised use"*

(సార్వజనీనకంగా గుర్తించబడిన, సారవంతమైన, సంక్షిప్త వ్యక్తీకరణమే సామెత.)

### వివిధ విజ్ఞాన సర్వస్వాలు - సామెత నిర్వచనం : Encyclopedia Americana

*"A short, pithy saying presenting in striking form well known truth"*

(ఒక ప్రసిద్ధి చెందిన సత్యాన్ని ఉటంకించే సంక్షిప్త సారవంతమైన వాక్యమే సామెత)

### తెలుగులో సామెతకు నిర్వచనాలు :

శ్రీ సంపత్ రాఘవాచారి - "జనవ్యవహార క్షుణ్ణమైన ఉక్తి సామెత"

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ - "ఒక పిండితార్థాన్ని కొద్ది మాటల్లో చెబుతుంది సామెత"

శ్రీ నేదునూరి గంగాధరం - "పూర్వులు తమ అనుభవాలను సూత్రప్రాయంగా చెపుతూ వచ్చినవే సామెతలు".

క్రమంగా కొన్ని నీతులు, కథలు, బోధనలు కూడా సామెతలుగా ఉన్నాయి.

### తెలుగు సామెత ముఖ్య లక్షణాలు :

సామ్యం, ప్రాచుర్యత, తరతరాల అనుభవమూలం సాంప్రదాయికత, సారవత్తత - సంక్షిప్తత, శ్రావ్యత అనేవి ముఖ్య లక్షణాలు.

### సామ్యం :

తెలుగులో సామెతకు పోలిక, ప్రాణం, సాటవ కూడా సాదృశ్య అర్థాన్ని బోధిస్తుంది. సంభాషణలో మనం చెప్పే విషయాన్ని స్పష్టం చేయడానికి ఆ విషయాన్ని పోలిన మరో విషయం చెపుతాం అదే సామెత. శ్రోత అభిప్రాయాన్ని ఖండించడానికి గాని, బలపరచడానికి గాని వక్త సామెతల్ని ఉపయోగించుకోవచ్చు.

**ఉదా** : 'నేను బాగా రాసిన మాష్టారు మార్కులు వేయలేదు' అనే మాటను 'ఆడలేనమ్మ మద్దెల ఓడన్నదట'

అనే సామెతతో ఖండించవచ్చు. అంటే వక్త చెప్ప దలచుకొన్న అంశానికి మద్దతునిచ్చే పోలిక వాక్యాలుగా సామెతలు ఉపయోగపడున్నాయి.

**ప్రాచుర్యత :**

ప్రాచుర్యంలో లేనిది సామెత కాలేదు. ప్రజలు ఎక్కువగా వాడినప్పుడే సామెతకు విలువ వస్తుంది.

**తరతరాల అనుభవమూలం :**

తరతరాల అనుభవాల్ని దాచుకొన్న రసగుళికలు సామెతలు. చాలా సామెతలు వ్యక్తుల అనుభవం నుంచే పుడుతాయి. ఉదా: 'అత్తలేని కోడలుత్తమురాలు - కోడలు లేనత్త గుణవంతురాలు' అనే సామెత అత్తాకోడళ్ల అనుభవం నుంచి వచ్చిందే.

తెలుగు సామెతలు - ప్రజల సాంఘిక, సాంస్కృతిక జీవన చిత్రణం గూర్చి ఈ వ్యాసంలో విపులంగా చర్చించ దలచాను.

**తెలుగు సామెతలు - సాంఘిక జన జీవన చిత్రణం:**

తెలుగు సామెతల్లో వృత్తి, ప్రజల ఆహారపుటలవాట్లు, వ్యాపారం, నాణేలు, కొలతలు, పరిపాలన, న్యాయ సంబంధిత సామెతలు ప్రజల సాంఘిక జీవన చిత్రణకు సంబంధించినవి.

**వృత్తి :**

జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులంతా వంశ పారంపర్యంగా చేసే పనిని 'వృత్తి' అనవచ్చు. కులంతో ముడిపెట్టే వీలులేని సామెతలు ప్రధానంగా తొమ్మిదున్నాయి. వీటికి సంబంధించిన సామెతలు అనేకమున్నాయి. 1. వ్యవసాయం - పశుపోషణ 2. వైద్యం 3. మంత్రసాని వృత్తి 4. పూటకూళ్ల వృత్తి 5. కసాయి/కటిక వృత్తి 6. కూలిపని 7. పడుపు వృత్తి 8. దొంగతనం 9. బిక్షాటన వృత్తి.

**రైతు ప్రాముఖ్యతను తెలిపే సామెతలు :**

భూమి గొప్పదనం, పంటపొలాల విభజన, అడును పదును, ఎద్దు, వ్యవసాయ అవసరాలు - మూలధనం, ఇంటిపనులు, కూలీలు, ఉపకరణాలు (అరక, బండి) విత్తనాలు, ఎరువులు, పశువుల ఎరువు, ఆకు ఎరువు, గొర్రెలమంద కట్టించడం, మట్టి వేపపిండికి సంబంధించిన సామెతలున్నాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో పండే పంటలు :**

1. ఆహార ధాన్యాలు - వరి, జొన్న, సజ్జ, ఆరిక, తమిద 2. పప్పు ధాన్యాలు - పెసలు, శనగలు, కందులు, ఉలవలు, మినుములు 3. నూనె గింజలు - ఆముదాలు, నువ్వులు 4. వ్యాపార పంటలు - చెఱకు, ప్రత్తి, పొగాకు, జనుము 5. కూరగాయాలు - దుంపలు, మిరప, ఉల్లి, ధనియాలు, చేమ మొదలైనవి 6. తోటలు - పండ్ల తోటలు మొదలైన వాటికి సంబంధించిన అనేక సామెతలున్నాయి.

**ప్రజల ఆహారపుటలవాట్లకు సంబంధించిన సామెతలు :**

ఆహార ధాన్యలు, భోజనానికి సంబంధించిన, విందు - పంక్తి భోజనం, భోజనవేళ, పళ్ళు తోముకోవడం, ఆకలి - రుచి, వంటచేసే స్త్రీలు, భోజనానికి మరుగు, వంట పరికరాలు - భోజన పరికరాలు, కుండలు, భోజనం చేసే సాధనాలు, వండడం, వరి అన్నం, కొర్రన్నం, సంగటి, చద్ది అన్నం, అంబలి-గంజి, జావ, కలి, తవుడు, పప్పు, కూరగాయులు, ఆకుకూరలు, ఉప్పు-కారము, కుడుములు, రొట్టెలు, గారెలు, అప్పడాలు, పులగం, పిండివంటలు మొదలైన వాటిని గురించిన సామెతలు అనేకమున్నాయి.

**వ్యాపారానికి సంబంధించిన సామెతలు :**

వ్యాపార విషయాలు, వివిధ వ్యాపారాలు, బేరం, అమ్మకం, ధర, లాభనష్టాలు, అంగడి-సంత, కొసరు, తేరసొమ్ము, సుంకం అనే అంశాలకు సంబంధించిన అనేక విషయాలను తెలిపే సామెతలున్నాయి.

**నాణేలు, కొలతలకు సంబంధించిన సామెతలు :**

వస్తుపరిమాణం నిర్ణయించేది కొలతలు, ధన పరిమాణం నిర్ణయించేవి నాణేలు. నాణేలు, కొలతలు తరతరానికి మారుతుంటాయి. నాణేల్లో మొదట వరహాలు, తర్వాత రూపాయలు - అణాలు; ఇప్పుడు రూపాయలు - పైసలు; కొలతల్లో పూర్వం శేరు, వీశె,

గజాలు, ఇప్పుడు లీటరు, కిలోగ్రాము, మీటర్లు. కొలతల్లో నిర్దిష్టమైనవి, అనిర్దిష్టమైనవని రెండు రకాలు. కొలతల్లో ఒక నిర్ణీత ప్రమాణాన్ని చెప్పేవి నిర్దిష్టమైనవి. అనిర్దిష్ట మైనవి దాదాపు పరిమాణాన్ని చెప్పేవి. నిర్దిష్టమైన కొలతకు శేరు, తవ్వ, పుట్టి మొదలైనవి ఉదాహరణాలు. పుటికెడు, గాదెడు, గోరంత, ఆకాశమంత లాంటివి అనిర్దిష్ట పరిమాణాలు.

ధనం, నాణేలు, ధాన్యం కొలత, ద్రవ్య పదార్థాల కొలత, ఆహార పదార్థాల పరిమాణం, వస్తుపరిమాణం, బట్టలు - నూలు కొలత, ఎత్తు, లోతు, పొడవు, దూరం, లావు, తూకం, కాలం, సంఖ్యలు, దారిద్ర్యం మొదలైన అనేక విషయాలకు సంబంధించిన సామెతలున్నాయి.

## పరిపాలన - న్యాయానికి సంబంధించిన సామెతలు :

పరిపాలనలో రాజు, మంత్రి, సేనాపతి మొదలైన రాజోద్యోగులు, రెడ్డి, కరణం తలారిలాంటి గ్రామోద్యో గులు, న్యాయానికి సంబంధించిన కోర్టుల గురించి అనేక సామెతలున్నాయి.

ప్రజల సాంఘిక జన జీవన చిత్రణకు సంబంధించిన తెలుగు సామెతలను మచ్చుకు కొన్నింటిని క్రింద విశ్లేషించడమైంది.

"అందరికీ అన్నం పెట్టేవాడు రైతే"

"రైతు క్షేమమే రాజుకు భాగ్యం"

"రైతు బాగుపడితే దేశం బాగుపడుతుంది."

ఈ సామెతల్లో రైతు ప్రాముఖ్యతను గూర్చి చెప్పడం జరిగింది. రైతు దేశానికి వెన్నెముక. రైతు సంఘానికీ, దేశానికీ ఎంత అవసరమో, అతని స్థితిగతులేమిటో సామెతల ద్వారా మనం తెలుసుకోవచ్చు.

మహారాజుకైనా, స్వాములకైనా, చదువుకున్న వారికైనా అన్నం పెట్టేవాడు రైతే. ప్రభుత్వంగాని, దేశంగాని, రాజుగాని బాగుపడాలంటే రైతు బాగుండాలి. రైతు బాగుంటే దేశం బాగుంటుంది.

"అన్నీ పండించిన రైతుకు అన్నమే కరువు"

'దున్నేవాడు లెక్కచూస్తే నాగలి కూడా మిగలదు"

రైతు ప్రశస్తిని చాటే సామెతలే, రైతు నిస్సహాయస్థితిని, వ్యవసాయంలో వచ్చే నష్టాన్ని కూడా తెలుపుతున్నాయి.

"కోటి విద్యలు కొండ్రకు లోకువే"

ఈ సామెత మనసాంఘిక జీవితంలో వ్యవసాయానికి సంబంధించినది. కోటి విద్యలు కూటి కోసమే. మనం ఏ పని చేసి డబ్బు సంపాదించిన కూటి కోసమే అన్నది ఇక్కడ స్పష్టంగా తెలుస్తున్నది.

'ఇల్లు కట్టి చూడు, పెళ్ళి చేసి చూడు'

ఈ సామెత కుటుంబ జీవనానికి సంబంధించినది. ఒక తండ్రి కూతురి పెళ్ళి చేయడానికి పడే అవస్థను తెలుపుతుంది. ఇల్లు కట్టాలన్నా, పెండ్లి చేయాలన్నా ఎక్కువ డబ్బు ఖర్చవుతుంది. రెండింటికి ఖర్చు ఎక్కువే. ఇల్లు కట్టడానికి యజమాని పడే బాధను ఈ సామెత గుర్తు చేస్తుంది. లోకానుభవాన్ని ఈ సామెత స్పష్టంగా చెపుతున్నది.

'తల్లిముఖం చూడని బిడ్డ, వానముఖం చూడని పైరు ఒకటే'.

వానముఖం చూడని పైరు ఎండిపోతుంది. ఆ పైరు కొంచెం పెద్దదైతే ఎండిన తర్వాత ఆవులకు వేస్తారు. లేకుంటే అది ఎందుకూ పనికి రాదు. అలాగే తల్లి ముఖం చూడని బిడ్డకు ప్రేమాభిమానాలుండవు. కనుకనే 'కన్నతల్లి నీడ కానుగ నీడ' అన్నారు. వేపచెట్టును వెర్రితల్లితో పోలుస్తారు. బిడ్డకు తల్లి ముఖ్యం, తల్లి ప్రేమ ముఖ్యం.

'ఆడది తిరిగి చెడితే, మగవాడు తిరగక చెడ్డాడు'

'ఆడదాని బ్రతుకు అరిటాకువంటిది',

'అరిటాకు మీద ముల్లుపడ్డా, ముల్లు మీద అరిటాకు పడ్డా ఆకుకే నష్టం'.

కన్నెపిల్ల కాలుజారితే కన్న తల్లిదండ్రులకు అవ మానమే కాక ఆ ఆడదాని బ్రతుకు ఎవరూలేని అనాథ బ్రతుకవుతుంది. అందుకనే 'ఆడది తిరిగి చెడితే, మగవాడు తిరగక చెడ్డాడు' అన్న సామెత పుట్టింది.

'పూజకొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డలు'

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

ఆడపిల్ల అదృష్టం పండితే మంచి భర్త, అత్తమామలు, ఆడబిడ్డలు వస్తారు. లేకపోతే ఆమె జీవితం నరకమవు తుంది. కనుకనే పూజకొద్దీ పురుషుడు, దానం కొద్దీ బిడ్డలన్నారు. భర్త మంచివాడైతే అది తన పూర్వజన్మ సుకృతమనుకుంటుంది. మంచి వాడు కాకపోతే తనకర్మమనుకుంటుంది.

'పిల్లలు లేనిది ఇల్లుకాదు, పిట్టలు లేనిది తోటకాదు'

పిల్లలు ఇంటి మణిదీపాలు. ఇలాంటి 'పిల్లలు లేని ఇల్లు కందులు గొట్టిన కళ్ళం' వంటిది. కనుకనే గొడ్రాలి తనం స్త్రీకి మంచిదికాదు. ఆమెను ఎగతాళి చేస్తుంది సమాజం. నిజానికి మాతృత్వమనేది స్త్రీకి వరం లాంటిది. సంతానమున్నప్పుడే సంఘంలో స్త్రీకి గౌరవస్థాన ముంటుంది. స్త్రీకి పిల్లలు లేకుంటే సమాజంలో గౌరవ ముండదు. అందుకే 'పిల్లలు లేని ఇల్లు ఇల్లు కాదు పిట్టలు లేనిది తోటకాదు' అంటారు. అందుకే స్త్రీ సంతానం కోసం ఎందరో దేవుళ్ళను పూజిస్తుంది. వ్రతాలు, నోములు చేస్తుంది. ఉపవాసాలు చేస్తుంది. 'పుట్టి చచ్చినా పుత్రుడే మేల'ని విలపిస్తుంది.

'వానరాకడ, ప్రాణం పోకడ తెలియవు'.

వానవుంటే కరువు, పెనిమిటి వుంటే బీదతనం రాదు. పంటలు బాగా పండాలంటే వర్షాలు పడాలి. పంటలేనిదే వంటలేదు. వంటలేనిదే తిండిలేదు. తిండిలేకపోతే కండ వుండదు. కండలేకపోతే మనుగడే లేదు ఇందులో సందేహం లేదు. వానలు పడితే కరువురాదు. అదేవిధంగా వాన ఎప్పుడు పడుతుందో, ప్రాణం ఎప్పుడు పోతుందో, ఎవరికీ తెలియదు. పెనిమిటి వుంటే బీదతనం రాదు.

రైతులు వర్షం మీద ఆధారపడి వ్యవసాయం చేస్తారు. కనుక రైతుల నోళ్ళలో వర్షానికి సంబంధించిన సామెతలు అనేకమున్నాయి. ఏ వర్షం ఏ పంటకు అనుకూలమో, కాదో రైతులకు బాగా తెలుసు. వ్యవసాయమే వీళ్ళ వృత్తి. కాబట్టి ఈ అనుభవాలన్నీ నరనరాల్లో జీర్ణించుకు పోయాయి.

'ఎంత వెలుగుకు అంత చీకటి'

'ఎంత చెట్టుకంతగాలి' ఎంత వెలుగుకు అంత చీకటి ఉంటుంది. అదేవిధంగా ఎంత సంసారానికి అంత ఖర్చుంటుంది.

'ఉత్తకుండకు ఊపులెక్కువ'. 'నిండుకుండతొణకదు' ఏమీలేని ఆకు ఎగసెగసి పడితే, అన్నీవున్న ఆకు అణిగి మణిగి వుంటుంది'.

ఇవి బడాయిపడే వాళ్ళని గురించి చెప్పే సామెతలు. ఏమి లేనమ్మ ఎగిరెగిరిపడుతుంది. అన్నీ ఉన్నమ్మ అనిగిమనిగి వుంటుందని కూడా చెపుతారు. కొంతమంది ఏమీ లేకపోయినా అన్నీ ఉన్నట్లు ఎగిసి పడతారు. కొంతమందికి ఆస్తులు, డబ్బు వగైరా అన్నీ వున్నా అనకువుగా వుంటారు. అందుకే బడాయి బచ్చా, కూడులేక సచ్చా' అన్నారు. డౌలు చేస్తే దరిద్రం పోతుందా?

'ఆత్రగాడికి బుద్ధిమట్టు', 'నిదానమే ప్రధానం'

ఏ పని చేసినా ఆలోచించుకొని చేయాలి. చెప్పేలో గానే, విన్పించుకోకుండా కొందరు పనులు చేస్తుంటారు. ఇలాంటివి ఎన్నో అనర్థాలకు దారితీసే అవకాశముంది. కనుక ఏదైనా ఒక పని చేసేముందు తొందర పడకుండా ఆలస్యమైన బాగా ఆలోచించి చేయాలి.

## తెలుగు సామెతల్లో సాంస్కృతిక జన జీవన చిత్రణం :

ఒక జాతిని మరొక జాతి నుంచి వేరుగా నిరూపించే చిహ్నాల్లో ఆ జాతి మత విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, వేషం, భాష, జాతి, నివాసదేశం ముఖ్యమైనవి.

సంస్కృతిలో భాగాలైన మతం, విద్య-వైద్యం-కళలు, వినోద విలాసాలు, ఆటలు, ఆచార వ్యవహరాలు, ప్రజల నమ్మకాలు, వస్త్ర భూషణాలంకరణలు అనే అంశాల్ని వేరు చేసి ప్రజల సాంస్కృతిక జీవనాన్ని పరిశీలించవచ్చు. వీటిల్లో అలౌకిక జీవితానికి సంబంధించినది మతం, ఆచార వ్యవహారాలు, నమ్మకాలు లౌకికా లౌకిక జీవితాల్లో ఉప యోగించేవి విద్య, వైద్యం, కళలు, వినోద విలాసాలు - ఆటలు, వస్త్ర భూషణాలంకరణలు లౌకిక జీవితానికి చెందినవి.

ఆంధ్రుల వివిధ మతాలు, ఆ మత విశ్వాసాలు ప్రజలపై చూపించిన ప్రభావం, మతకలహాలపై

సామాన్యుని అవగాహనను సామెతల ఆధారంగా చర్చించవచ్చు.

1975-76 అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో హిందువులు 88%, ముస్లింలు 8%, క్రైస్తవులు 4%, సిక్కులు 0.03%, బౌద్దులు 0.02% ఉన్నారు. మతం పూజకు సంబంధించిన ధర్మ సంబంధమైన తెలుగు సామెతలున్నాయి. వైదిక, వైష్ణవ, శైవ, జైన, ఇస్లాం, క్రైస్తవ మతాలకు సంబంధించిన సామెతలున్నాయి.

'తాను ఒకటి తలిస్తే దైవం ఇంకొకటి తలచినట్లు'

మనిషి తలచిందానికి దేవుడు విరుద్ధంగా తలవచ్చని, దేవుని దయ ఉంటే ఎంతటి ఆపదలైనా పటాపంచలవుతాయని, లేకుంటే చిన్న ఆపదలే పెద్దవవుతాయని సామెతలు చెపుతున్నాయి.

'యముడికి శివుడికి వెరువనివాడు'

'మృత్యువు పంచాంగం చూచి పని చేయదు'

యమునికి, మృత్యువుకు సంబంధించిన సామెతల్లో సాహసవంతుడు యమునికి భయపడడని, ఎన్ని పంచాంగాలు చూసినా మృత్యువు ఆసన్నమయ్యేకాలాన్ని నిర్ణయించలేమని, మృత్యువు అనుక్షణమూ పొంచి ఉంటుందని ఈ సామెతలు చెపుతున్నాయి.

'ఇంటికన్నా గుడిపదిలం'

గుడి, మఠం, సత్రం, హిందూమత స్థావరాలుగా చెప్పుకోవచ్చు. దైవ నివాసం గుడి. దైవ భక్తుల నివాసాలు మఠాలు, సత్రాలు. ఒక్కోసారి గుడిలోనూ దైవ భక్తులు కాలక్షేపం చేస్తూ వుంటారు. గుడి నిర్మాణం అభేద్యంగా ఉంటుంది. ఇంట్లో ఆలు, పిల్లల పోరు వుంటుంది. గుళ్లో దేవుని పోరు ఉండదని' ఇంటి కన్నా గుడిపదిలం' అనే సామెత వచ్చింది.

'రోగము రట్టు సంసారము గుట్టు'

'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్నారు పెద్దలు. మన ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు ఆరోగ్య విషయాలు, అనారోగ్య లక్షణాలు, వివిధ వ్యాధులు, వాటి ఔషధాలు తెలియడం అవసరం. రోగాన్ని బయటికి చెప్పుకోవాలి. సంసారం గుట్టును గోప్యంగా ఉంచుకోవాలి. అన్నీ సాగితే రోగం దర్జాగా ఉంటుందని, చూసుకునే వాళ్ళుంటే రోగాలు కోరుకుంటారని, దిగులు పెద్ద వ్యాధి అని, అనుమానం రోగం కన్నా ఎక్కువ కీడు చేస్తుందని 'రోగము రట్టు సంసారము గుట్టు' అన్నారు.

'అత్తయింట అల్లుని చూడాలి. ఆముదపు చేలో ఆబోతును చూడాలి'

పెండ్లైన తర్వాత అత్తగారు అల్లునికి కొద్దిరోజులు షడ్రసోపేతమైన విందులు చేస్తారు. దీనిని మను గుడుపులు అంటారు. అల్లెం, అల్లెడం తినడం అని అంటారు. నేతి పిండి వంటలు తిని అల్లుడు పుష్టిగా తయారవుతారు. అల్లెంలో అతిరసాలు తప్పకుండా ఉంటాయి. అందుకనే కొత్తగా పెళ్ళైన రోజుల్లో అత్తయింట అల్లుని చూడాలి అంటారు. అదేవిధంగా ఆముదపు చేల్లో మేసిన ఆబోతు కూడా పుష్టిగా నున్నగా వుంటుంది. అందుకనే అత్త ఇంట కొత్త అల్లుడుని ఆముదపు చేల్లో ఆబోతుతో పోలుస్తారు.

'అర్జీలకు పనులు కావు ఆశీర్వచనాలకు బిడ్డలు పుట్టరు' 'పుట్టలో పాలు పోసి పొట్ట తడుముకొన్నట్లు'.

ఈ సామెతలు పిల్లలు పుట్టని స్త్రీకి సంబంధించినవి. సంతానవతికి సంఘంలో ఉన్న గౌరవం గొడ్రాలికి లేదు. గొడ్రాలి మొగం చూస్తే పాపమని, అపశకునమని భావిస్తారు. పిల్లల్ని కనడం తన స్త్రీత్వానికి సార్థకంగా ప్రతి వివాహిత తలుస్తుంది. స్త్రీలు పిల్లల కోసం ఎన్నో బాధలు పడతారు. పెద్దల చేత, సన్యాసుల చేత దీవెనలు పొందడం, తాయెత్తులు కట్టించుకోవడం, నాగులకు పుట్టలో పాలు పోయడం, అశ్వత్థ ప్రదక్షిణం చేయడం, భర్తతో సరి గంగా స్నానాలు చేయడం, సప్తసాగర యాత్ర పోవడం లాంటివి చేస్తారు. సామెతల్లో ఈ కార్యాలన్నింటినీ పరిహసించడమూ, వ్యతిరేకంగా చూడడమూ జరిగింది.

'ఆరవ కాన్పు ఆడపిల్ల అత్తవారింటికి లక్ష్మి'

ఇది ప్రజల నమ్మకానికి సంబంధించిన సామెత అదృష్ట దురదృష్టాల మీద ప్రజల కెంతో నమ్మకముంది. తాము చేసిన పని ఫలిస్తే అదృష్టమని, ఫలించకపోతే దురదృష్టమని భావిస్తారు. ఆరవ కాన్పు ఆడపిల్ల అదృష్టవంతురాలు. అత్తవారింటికి లక్ష్మి అంటారు.

'మాట వెండి మౌనం బంగారం'

శ్రేష్టంగా అందంగా ఉండే విలువైన దాన్ని బంగారంతో పోలుస్తారు. బంగారు ఉండడం సిరికి చిహ్నం. అదృష్ట వంతులు పట్టిందంతా బంగారమవుతుంది. కొద్ది బంగార్రైనా మనిషికి అహం పెంచుతుంది. ఎన్ని సార్లు పుటం పెట్టిన ఇత్తడి బంగారం కాదు. బంగారం ప్రకాశవంతంగా వుంటుంది. బంగారం కరిగించాలంటే వెలిగారం అవసరం నిప్పులో వేసి పుటం పెట్టేకొద్దీ బంగారు ఇంకా ఎక్కువ మెరుస్తుంటుంది. బంగారం వేసుకొనే కొద్దీ స్త్రీల సింగారం పెరుగుతుంది. ఎంత విలువైన దానికైనా ఆసరా అవసరముంటుంది. కనుకనే 'మాట వెండి మౌనం బంగారం' అనే సామెతలో. మాటను వెండితో, మౌనాన్ని బంగారంతో పోల్చారు. ఎవరైనా అనవసర విషయాలు మాట్లాడేప్పుడు మనం మాట్లాడే కంటే మౌనంగా వుండడం ఉత్తమం. కనుక మౌనం బంగారంతో సమానం. ఈ విధంగా మన సాంఘిక, సాంస్కృతిక జీవితంలో ఎన్నో సామెతలు నిలద్రొక్కుకున్నాయి. జాతులు, ఆచారాలు - విశ్వాసాలు, వృత్తులు, ఆహారం, వైదం, నీతులు, పండుగలు పబ్బాలు, ఉపదేశాలకు సంబంధిం చిన సామెతలెన్నో మన సాంఘిక, సాంస్కృతిక జీవితంతో ముడిపెట్టుకొన్నాయి. సామెతలలో సాంఘిక జీవితం, సాంఘిక జీవితంలో సామెతలు ఒకదానికొకటి పేనవేసు కొన్నాయి. ఇదే విధంగా సామెతలలో సాంస్కృతిక జీవితం, సాంస్కృతిక జీవితంలో సామెతలు ఒకదానికొకటి పేనవేసుకొన్నాయి. సామెతలు సమాజాన్ని ప్రతిబింబించే నిలువుటద్దాలనడంలో అతిశయోక్తి లేదు. అనుభవసారాన్ని తెలిపే సామెతలు సమాజాధ్యయనానికి, అభ్యుదయానికి ఒక సాధనమని చెప్పవచ్చు.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు సామెతలు - జనజీవనం - తెలుగు అకాడమి - డా॥ పాపిరెడ్డి నరసింహారెడ్డి.
2. జానపద విజ్ఞానాధ్యయనం - ఆచార్య జి.ఎస్. మోహన్.
3. సామెతలు - నిర్వచనము (వ్యాసం) స్రవంతి, ఏప్రిల్ 1964 (పు.27-31)
4. Encyclopedia Americana (Vol. XXII) (pps 704-705)
5. తెలుగు విజ్ఞాన సర్వస్వము (మూడవ సంపుటం)
6. తెలుగు సామెతలు (వ్యాసం) - నాయని కృష్ణకుమారి.
7. తెలుగు సామెతలు (పుట. 369).
8. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, సాహిత్య చరిత్ర (పుట. 290) (పుట:369)

★★★

# కవి ఊహా....!

- డా॥. మహ్మద్ హుస్సేన, అధ్యక్షులు, తెలుగు శాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హాలియా, నల్లగొండ.

"గాలి కదుపు లేదు కడలికంతు లేదు, గంగవెల్లువ కమండలంలో ఇమిడేదేనా ...? ఉరికే మనసుకు గిరిగీస్తే అది ఆగేదేనా...! ఇది ఓ కవి ఊహ. నిజమే కవికి కవి ఊహకు కవి వేగానికి హద్దులుండవు, అంతుండదు, అందుకే "ఆకులో ఆకునై పువ్వులో పువ్వునై ఈ అడవి దాగిపోనా" అంటాడు, చెట్టైనా, పుట్టైన అన్నీ తానై ఊహిచుకుంటాడు, దేనికి అతీతుడు కాడు కాలేడు కూడా. మహాకవి "కాదేదీ కవిత కనర్హం" అన్నట్లు అన్నీ కవిత వస్తువులే అది "అగ్గిపుల్ల" కావచ్చు, "సబ్బు బిల్లా" కావచ్చు, చిన్న పిల్లాడి లాగా, పండు ముసలిలాగా, యవ్వనంతో తొనికీసలాడేపడుచు యువతిలాగా కన్నె పరువాలు ఒలకబోస్తు ప్రియుడి కోసం వలపులు, తలపులు, అన్నీ తనే ఊహించుకుంటూ "నువ్వేం మాయ చేశావో గాని ఓ మనసా చెప్పమ్మ నిజాన్ని" అంటాడు, మరోచోట "సిరి మల్లెపువ్వా సిరి మల్లె పువ్వా చిన్నారి చిలమ్మ నా వాడు ఎవడే నాతోడు ఎవడే"? అంటూ ప్రశ్నిస్తాడు, మరోచోట ప్రకృతిని, ఋతువులను నదీ, నదాలను, ఏర్లను, సెలయేర్లను వర్ణిస్తూ "తరలిరాద తనే వసంతం తన దరికిరాని వనాల కోసం, గగానాల దాక అల సాగకుంటే మేఘాల రాగం ఇల చేరుకోదా" అంటాడు. "వసంతం" వనాల దగ్గరికి వస్తుంది కానీ వసంతం "వనం" దగ్గరికి వెళ్ళదు అనే వాస్తవిక దృశ్యాలతో అవాస్తవిక దృశ్యాన్ని సందర్భాన్ని బట్టి ఊహించి అక్షరూపం ఇస్తాడు. ప్రియుడి వేదనకు, ఆవేదనకు అక్షర రూపం ఇచ్చే క్రమంలో తానే ఆ విరహ వేదనను అనుభవిస్తు నట్లుగా తాద్యాత్మీకరణం చెంది "ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠినం చేసినాను ప్రేమ సాగర మధనం మింగినాను హలాహలం" అంటూ వర్ణిస్తాడు, మరోచోట "పల్లవించవా నా గొంతులో పల్లవి కావా నా పాటలో" అంటూ ప్రేమ పల్లవిని అందుకుంటాడు. ప్రియురాలు దూరమైనప్పుడు ఆ విరహ వేదనను తట్టు కోలేక మేఘ సందేశం పంపుతూ "ఆకాశదేశానా ఆషాడ మాసన మెరిసేటి ఓ మేఘమా, మెరిసేటి మేఘమా విరహమో, దాహమో విడలేని మోహమో వినిపించు నా చెలికి మేఘ సందేశం" అంటూ మేఘ సందేశం పంపు తాడు. తనలో వైరాగ్యం ఆవహించినప్పుడు "ఆగదు ఏ నిమిషం నీ కోసము" అంటూ కాలం విలువను, గతం గొప్పతనాన్ని వివరిస్తాడు", అదే మరోచోట ఓటమి ఎదురైనప్పుడు "ఎప్పుడు ఒప్పుకో వద్దురా ఓటమీ" అంటూ గెలుపు కోసం "తలుపు" తెరిచే వుంది ప్రయత్నం చేయమంటూ స్ఫూర్తిని రగిలిస్తాడు మరోచోట. అలాగే నువ్వు ఎంత ఎదిగినా ఒదిగి వుండాలని, "మౌనంగానే ఎదుగమని మొక్క నీకు చెబుతుంది ఎదిగిన కొద్ది ఒదగమని అర్థమందులో వుంది" అంటూ నిగూఢమైన అర్థాన్ని బోధిస్తాడు గురువులా. అన్నదమ్ముల అనుబంధాలు మనీ బంధాలుగా మారుతున్న ఈరోజుల్లో సెంటు భూమి దగ్గర, వంద రూపాయల దగ్గర కూడా ఆస్తి గొడవలు హత్యలు, ఆత్మహత్యలు నిత్యం మనం ఎక్కడో చోట చూస్తూనే వున్నామ్. అలాంటి వారికి గుణపాఠం చెప్పటానికి "నేనున్న గర్భంలోనే ఏడాది నువ్వున్నావు తమ్ముడా, ఇప్పుడు నువ్వాడ నేనీడ మనకెందుకు అడ్డుగోడ తమ్ముడా? అంటూ ప్రశ్నిస్తాడు. బంధాలు, బంధుత్వాలు ఈ జన్మలోనే భౌతికంగా ఎవరు ఎవరి నుండి దూరమైనా కంటికి కంపించరు, బ్రతికి ఉన్నప్పుడే కలిసిమెలిసి వుండాలని ఆస్తి పంపకాలు, అంతస్థుల అంతరాలు పక్కన పెట్టాలని బోధిస్తాడు, ఇందులో అలాగే తల్లిదండ్రులను పిల్లలు పెరిగి పెద్దైన తర్వాత మాకు ఏం ఆస్తులు ఇచ్చారని అడగవద్దంటూ "ఏమిచ్చావని ఏమిచ్చావని నింధించకురా నాన్నను" అంటూ హెచ్చరిస్తాడు. నాన్నైనా, అమ్మైన నీకు విలువైన జీవితాన్ని ఇచ్చారు ఇంత కన్నా కావాల్సింది ఏముంది? నీలో ప్రతిభ వుంటే నువ్వే సంపాదించుకోవాలి కానీ తల్లిదండ్రులను నిందించవద్దు అంటూ సున్నితంగా మందలిస్తాడు. తండ్రి ప్రేమకు దూరమై పెరిగి పెద్ద

వాడైతే ఆ తండ్రి ప్రేమ ఎంత గొప్పదో "నాన్న నువు నా ప్రాణం అనినా సరిపోదట ఆమాట నాన్న నీకై ప్రాణం ఇవ్వనా ఇదిగో నా మాట" అంటూ నాన్న గొప్పతనం గూర్చి వివరిస్తాడు. సమస్య వచ్చినప్పుడు దానికి జవాబు కూడా నీ వద్దనే వుంటుందని "నీ ప్రశ్నలు నీవే ఎవ్వరూ బదులివ్వరుగా, నీ చిక్కులు నీవే ఎవరూ విడిపించరుగా, పదినెలలు తనలో నిన్ను మోసిన అమ్మైన అప్పుడో ఇపుడో కననే కనను అంటుందా"? అంటూ ప్రశ్న నీదే సమాధానం కూడా నీ దగ్గరే ఉంటుంది వెతకుతూ ముందుకు సాగాలని సూచిస్తాడు.

వెంటనే తేరుకొని పదహారు సంవత్సరాల పడుచు ప్రాయంలోకి వెళ్ళి మరీ "పదహారేళ్ళ వయస్సు పడిపడి లేత మనసు పట్టుకో పట్టుకో పగ్గమేసి పట్టుకో" అంటూ యవ్వనంలోని మాధుర్యాన్ని కళ్ళెం వేసి పట్టుకోమంటాడు. వెళ్ళిపోతే తిరిగి రానిది యవ్వనం అంటూ మరోచోట "నిండు జాబిల్లికై నా వుంది మచ్చ నీకు లేనందుకే వచ్చా" అంటూ ప్రియురాలిని బుట్టలో వేసుకోవడానికి పొగడుతూ "నెల్లూరి నెరజాణ నే కుంకుమల్లే మారిపోనా" అంటూ తన్మయత్వం చెందుతూ "నీ నవ్వు చెప్పింది నాతో నేనెవ్వరో ఏమిటో" అంటాడు. మరో చోట "నిదుర రాని పడకిళ్ళు బ్రహ్మచారి పొదరిల్లు" అంటూ బ్రహ్మచారి గూర్చి వివరిస్తాడు. వృద్ధాప్యంలోకి వచ్చినప్పుడు బాల్య స్నేహితుడు కనిపిస్తే "ఆనాటి ఆ స్నేహ మానందగీతం ఆ జ్ఞాపకాలన్ని మధురతిమధురం ఈనాడు ఆహోయి రాదేల నేస్తం ఆ రోజులు మునుముందిక రావేమిరా లేదురా సుఖం రాదురా ఆ గతం ఏమిటో జీవితం" అంటూ గతం గుర్తు చేసుకొని బాధపడతాడు. ఇలా రాసు కుంటూ పోతే మనిషి జీవితంలో బాల్యం నుండి వృద్ధాప్యం వరకు మనిషి పొందే ఉద్వేగాలు, అను భూతులు, సంఘటనలు చూడటం లేదా తను స్వయంగా అనుభవించి ప్రతి స్పందిస్తాడు. ఒక కవికి మాత్రమే అన్ని రకాల స్పందలను తన స్పందనగా తనకు తానుగా సంఘర్షించుకొని సన్నివేశంలోకో, సంఘటనలోకో, సందర్భంలోకో పరకాయ ప్రవేశం చేసి చిన్న పిల్లవాడిగా, యువకుడిగా, యువతిగా, సరిహద్దులు కాపాడే సిపాయిగా పండు ముసలిగా దేశంలో జరిగే నేరాలు, ఘోరాలు, అవినీతి అక్రమాలు చూసి చిటికలో స్పంది స్తాడు. "నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవశ్చవాన్ని మారదు లోకం" అంటూ ఆవేశంగా ఊగిపోతాడు. "తెలుగు వీర లేవరా దీక్ష భూని సాగరా దేశమత స్వేచ్ఛ కొరకు తిరుగుబాటు చేయరా" అంటూ పరాయి పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటుని ప్రకటిస్తాడు, అంటే ఇక్కడ కవి స్పందన, కవి కల్పన సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని ఓ పాత్ర ద్వారా హెచ్చరిక పంపిస్తాడు, "రామబాణం ఆపిందా రావణ కాష్ఠం? కృష్ణగీత ఆపిందా నిత్యకురుక్షేత్రం" అంటాడు.

నేటికి ప్రపంచవ్యాప్తంగా ఏదో మూలన ఘర్షణలు జరుగుతూనే వున్నాయ్ మనుషుల మధ్య విభజన రేఖలు గీసిన మత గ్రంథాలు, వాటిని మనిషి సరిగ్గా అర్థం చేసుకోకపోవడం ఫలితంగా స్వార్థ రాజకీయ నాయకులు అధికారం కోసం ప్రజల మధ్య కులాల కుంపట్లు, మతాల మంటలు రాజుకుంటున్నాయ్ అంటూ దీనికి ప్రతిగా మరోచోట "తెల్లవారక ముందే పల్లె లేచింది తన వారం దరినీ తట్టి లేపింది" అంటూ పల్లె సొగసులు వివరిస్తాడు. "వాక్యం రసాత్మకం కావ్యం" అంటాడు విశ్వనాధుడు. వ్రాసిన వాక్యం ఏదైన రస్మాత్మకంగా వుంటే అది పాఠకు లకు, ప్రేక్షకులకు, వీక్షకులకు చేరి ఆలోచింపజేస్తుంది. అది ఒక్క కవికి మాత్రమే దైవ వరంగా లభించింది. వ్రాసే వాక్యం ఏదైనా కావచ్చు. ఒక మనిషిని ఇంతలా కదిలించగలిగే శక్తి కేవలం సాహిత్యానికే వుంది, అది "అక్షరానికి" మాత్రమే వుంటుంది. అందుకే "విశ్వశ్రేయం కావ్యం" అన్నారు పెద్దలు. కవి స్పందనను ఊహించటం, కవి వేగానికి మీటర్లు పెట్టి లెక్కించడం సాధ్యం కాదు. కవి ఏవిధంగానైనా స్పందించగలడు. బాధితుల వైపు బాధ్యుల వైపు నిలబడగలడు, కవికీ కవితా వస్తువు ఏది నిషేదం కాదు, అందుకే కవి కల్పనకు అంతుండదు అవధులు అంతకన్నా వుండవు. కవి నిత్య చిరంజీవి, "రాజు జీవించు రాతి విగ్రహముల యందు కవి జీవించు ప్రజల నాలుకల యందు" అన్న ఓ కవి అక్షరాలు అక్షర సత్యాలు. కవికి ఇంత కన్నా ఏం కావాలి. ఇది చరిత్ర చెప్తున్న సత్యమే కదా...!

**పరిశీలనా గ్రంధాలు :**

1) తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానా శాస్త్రి
2) తెలుగు సాహిత్య విమర్శ - S.V రామారావు
3) కవి సమయాలు - ఇరివెంటి కృష్ణమూర్తి
4) పాటలో ఏముంది నా మాటలో ఏముంది - డా.శ్రీ నారాయణ రెడ్డి
5) తెలుగు సినిమా పాటలు - అంతర్జాలం

★★★

# దీపం, వెలుగు - జ్యోతి, జ్ఞాన ప్రకాశం

- ఎం. గంగా భవాని, రిటైర్డ్ Sr DPO, VSKP Division, East Coas Railway.

**సంక్షిప్త పరిచయం :**

పూర్ణగురువులు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు విశ్వ మానవాళికి, విశిష్ట పర్వదినాలలో, అనుగ్రహించిన అనేక దివ్య సందేశాలలో, కార్తీక పౌర్ణమి, 2022వ సంవత్సరంలో అనుగ్రహించిన దివ్య సందేశ సారాంశం తెలియజేసే ప్రయత్నం.

**ముఖ్యాంశాలు :**

ఇంద్రియ మనసు, అంతఃస్పర్శ, అవిరామ ప్రకాశం, అఖండ జ్యోతి, ఆత్మకారకం, ఆధ్యాత్మిక ఆత్మ జ్యోతి, ఆశయ దీక్ష, ఆచరణ సమర్థత, కార్యనిర్వహణ, విశ్వ ఆవిర్భావ కారకం, స్వయంభువు, విశ్వ జ్యోతి, విశ్వ తేజస్సు, దివ్య తేజం, ఓజస్సు, జీవకళ, ఆత్మజ్యోతి, బ్రెయిన్ ప్రతిస్పందన, ప్రస్థాన విధానం, ధ్యాన మనో ప్రస్థానం, విశ్వస్థాయి, పూర్ణజ్ఞానం, పూర్ణ జ్ఞాన యోగం, జ్ఞాన వినియోగం, అంతర్వాహిని, విశ్వవ్యాప్తత, అంతః చేతన, శివ తత్వం.

**విషయ వివరణ :**

కార్తీకం అంటే దీపాల పండుగ, కార్తీక మాసంలో పెట్టుకునే దీపం, దీపావళి నాడు పెట్టుకునే దీపం, పూజకు పెట్టుకునే ఆరాధనా దీపం, ప్రతిరోజూ పెట్టుకునే దీపం, అఖండ (అవిరామంగా వెలిగే) దీపం, ఇలా, దీపాల భిన్నత ఉంటుంది.

ఏ జీవికయినా, దీపంలా వెలుగును చూపించేది, నేత్రం. కనిపించకుండా, తనలోనే వున్న దీపం, ఇంద్రియ మనసు; అంతఃస్పర్శగా వున్న దీపం, అంతరాత్మ; ఆకాశమంతటికీ, వెలుగునిచ్చే దీపం, చంద్రుడు; అంతరిక్షమంతటికీ అవిరామ ప్రకాశం, అఖండ జ్యోతి, సూర్యుడు; ఆత్మ కారకంగా వున్న జ్యోతి, ఆధ్యాత్మికమైతే, ఆధ్యాత్మికమైన జ్యోతి, దివ్యాత్మ అని వివిధ దీపాలు - జ్యోతుల, వివరణ తెలియజేశారు, శ్రీ గురు విశ్వస్ఫూర్తి.

వెలుగులో వున్నది కాంతి అయితే, కాంతిని కలిగించేది, దీపం. తేజస్సును జ్వలింపజేసేది జ్యోతి. దీపాన్ని వెలిగించాలి, జ్యోతిని ప్రజ్వలింప జేయాలి, అని విశద పరిచారు. అలాగే వెలుగు సాధనాలు అనేకం, దీపం, జ్యోతి, అఖండ జ్యోతి ఏదయినా, సూర్యునితో సహా, వెలుగును కలిగించే, సాధనాలు, ఇంధన సాధనాలు. అంటే ఈ సాధనాలు ఏవయినా పదార్థగతమైనవే! ఆత్మ సంబంధ ఆధ్యాత్మిక ఆత్మజ్యోతి మాత్రమే తనకు తానుగా ప్రకాశించేది. పదార్థ సంబంధ భౌతికమైన వెలుగులో, వస్తు, సంబంధ విషయజ్ఞానం, ఆధ్యాత్మిక స్వయం ప్రకాశ వెలుగులో, ఆత్మ, బ్రహ్మజ్ఞానం, తెలిసే అవకాశం వుంది. తద్వారా శాస్త్రజ్ఞానం, అంతరాత్మ సంబంధ శాశ్వత జ్ఞానం,.... ఇవి అజ్ఞానాన్ని, రూపుమాపేందుకు, ఉద్దేశింప బడినవే! కనుక వెలుగు - జ్ఞానంల మధ్య విడదీయలేని బంధం, సహజంగానే వుంది. వెలుగును చూడగలిగే నేత్రం జీవికి; జ్ఞానాన్ని కలిగించే దీపం, ఆశయదీక్షకు; ఆచరణ సమర్థతకు, జ్ఞానజ్యోతి మార్గాన్ని చూపిస్తుంది. కంటి వెలుగులోనే బయట(బాహ్యత) కనిపించి, అది ఫలానా అని అర్థమై అనిపించేది, బుద్ధితో ఆలోచనగా, గ్రహణ శక్తితో యోచనగా, సహజ జ్ఞానంతో విచక్షణగా,.. ఇలా తత్సంబంధ కార్యనిర్వహణ జరుగుతుంది. ఫలిత అనుభవం వాస్తవ రీతిలో మనసుకు తెలుస్తుంది. ఇలా జరుగుతున్న కార్యనిర్వహణ, అనుభవం ఆధారంగా నేర్పరితనంతో, సమర్థవంతంగా నేర్చుకుంటూ, (మనసుకు) నేర్పటం ద్వారా జ్ఞానవృద్ధి కలుగుతుంది.

విశ్వ ఆవిర్భావ కారకం అయిన స్వయంభుః, విశ్వమాతకు సంబంధించి, దివ్యతేజస్సు, విస్తరింపబడిన శక్తిగా, సృష్టి పదార్థ నిర్మాణానికి, కాంతి,(సూర్య) ప్రకాశం, ప్రభలు, రేడియన్స్‌గ, భూగోళ జీవులకు, అలాగే, వివిధ రీతుల వెలుగు, కాంతి..., ఓజస్సు, జీవకళగా విశ్వవ్యాప్తమై వుంది. దీపం వెలుగునిచ్చేది, జ్యోతి జ్వలించేది, ఆకాశం

ప్రకాశించేది, స్వయంభుః, విశ్వజ్యోతిగా, శక్తిని తేజోమయంగా ప్రసరింపచేసేది. భౌతికపర(ంగా) మైన, సంపద, అనురక్తిని కలిగించి, సంతోషానికి కారణమయితే ఆధ్యాత్మిక(కంగా)పరమైన ఆత్మానందాన్ని కలిగించే విశ్వతేజస్సు, (విశ్వమాత, స్వయంభుః) అనంతమైనది, శాశ్వతమైనది...అది కారణ, కార్య, హేతువు.

ఈ విధమైన జీవకళ నుండి, విశ్వానికి ఆధారమైన, స్వయంభుః యొక్క దివ్యతేజంగా వ్యాపించివున్న శక్తి, దానికి సంబంధించిన వెలుగు, కాంతి(జ్ఞానాన్ని)ని, అవగాహన చేసుకునే అవకాశం, మనిషికి మాత్రమే వుంది. భౌతిక విషయ జ్ఞానానికి, పంచ జ్ఞానేంద్రియాల స్పందన, బ్రెయిన్ ప్రతిస్పందన, అవసరమైనట్లే, భౌతికాతీత (ఇంద్రియాతీత) సంబంధమైనది తెలియడానికి ఆత్మ జ్ఞాన(ఆత్మ జ్ఞానాన్ని ఆకళింపు చేసుకునే)స్థాయి కావాలి. దానికోసం, ఇంద్రియ గత సాధారణ మనసును, ప్రస్థాన విధానంలో, ధ్యానం చేస్తూ, జ్ఞానపూర్ణతను కలిగిన పూర్ణ యోగస్థాయికి అంటే దివ్యతను చేరవలసిందే! అందుకు, ''ధ్యానమనోప్రస్థాన సాధన'', ఒక మార్గం, అని ''పూర్ణ జ్ఞానయోగ'' మార్గాన్ని నిర్దేశించారు శ్రీ గురు విశ్వస్ఫూర్తి.

తల్లి గర్భంలో చీకటి నుండి, విశాల వెలుగున్న ప్రకృతి మాత ఒడిలోకి, జన్మగా వచ్చినప్పటికీ, జ్ఞానమనే జ్యోతి నీడలో, అజ్ఞాన ఛాయలో జీవితం గడుస్తూ వుంది. వెలుగు కాంతిలో జ్ఞానులంగా కాదు, (కదా!) మూఢత్వం, మూర్ఖత, మతవాదమత్తు, ఛాదస్తం, గతకాల ఘనత, కథలు, వాటి స్మృతి, స్మరణలతో మానవత్వం లేని మానవులుగా, వివేకంలేకుండా, కాలం గడిపేసి, మరణించడం, జీవులలో శ్రేష్ఠత కలిగిన, మానవజాతి ప్రత్యేకతకు విరుద్ధమే సుమా!

కనుక, విషయజ్ఞాన సంబంధమైన తెలివితో పాటు, వివేకం, ఆత్మ సంబంధ జ్ఞానతేజం, మనీషికి తప్పనిసరిగా ఉండాలి. సూర్యకాంతి చీకటిలేని వెలుగయినా, సూర్యునిపై, చీకటి మచ్చలు వున్నట్లు, మనిషి జ్ఞానం కూడా మసక చీకటే!

చిన్న దీపం మొదలు, ఆకాశదీపం, విశ్వజ్యోతి వరకు, వెలుగు, కాంతి ఎలా అయితే వ్యాపించి, విస్తరించి వున్నదో, అలాగే, సృష్టి పదార్ధ సూక్ష్మత అయిన ఆటంలోని న్యూక్లియస్‌గ, జీవిలో, జీవకణంలోని ప్రాణశక్తి సూక్ష్మతగ, మనిషిలోని దివ్యాత్మ పరమ సూక్ష్మత(యే), విశ్వాత్మ పరమ సూక్ష్మత వరకు, వ్యాప్తమై, అగ్ని, ఉష్ణముల ప్రమాణికం(కొలమానం)గా వెలుగు, కాంతి శాశ్వత వుంది. ఈ సత్యం తెలుసుకోగల శక్తి మనీషిగా మనిషికి మాత్రమే సాధ్యమవుతుంది. సైన్స్ విషయజ్ఞానంతో ఎనర్జీ సూక్ష్మతను, ఆధ్యాత్మిక సాధనతో, ఆత్మజ్ఞానం, బ్రహ్మజ్ఞానం, ఎరుక కాగల అవకాశం వున్నా, రజోగుణ అహంకారంతో జ్ఞానవినియోగం వికృతమవుతూ వుంది.

శక్తి అంతఃచేతనా పరిణామంగా వెలుగు, కాంతి/ తేజస్సు కలుగుతున్నాయి, అన్నది స్పష్టం. అందువలన అవి సృష్టి అనంతత మరియు విశ్వ శాశ్వతను కలిగి వున్నాయి. భూగోళజీవులు, (ప్రత్యేకించి మనిషి), విశ్వాత్మ యొక్క దివ్యతా సూక్ష్మతను మరియు దాని తేజస్సును కలిగి ఉన్నాయి. దానిని, ఆ శక్తి అంతఃచేతనను, దివ్యతా పరిపూర్ణ పరమ సూక్ష్మతను, విశాల విశ్వస్థాయికి ధ్యాన మనో ప్రస్థాన విధానం ద్వారా (చేర్చాలి), యోగీకరించాలి. శుభకరమైన శివశక్తి నొసటి అగ్ని దీపం, కార్తీక దీపమైన, తీరుగానే, అంతర్వాహినిగా వున్న దివ్యశక్తిని అవగాహన చేసుకొనుటకు, తాత్విక చింతన అవసరమవుతుంది. దుష్టతను హరించే సంకేతం, దీపావళి దీపమైతే, శుభ ప్రదమైనది, కార్తీక దీపం.

గుడి తలుపులు తెరిస్తే దర్శనం అయినట్లే, గ్రహణ సమయంలో మూస్తే, మంగళం అవుతుంది. గ్రహణంతో సంబంధంలేని దైవశక్తి విశ్వవ్యాప్తమై ఉంటుంది. శ్వాస సాగినంత సేపూ, శరీరం సజీవం, శ్వాస ఆగిపోతే, అది జడమై, శవమైనా.......అంతవరకూ, దాని సజీవతకు కారణమైవున్న ప్రాణశక్తి, జీవశక్తి, పంచభూత ప్రకృతిలో నిక్షిప్తం చెందుతుంది. ఎప్పుడైతే అది వస్తుందో, అప్పుడు అది పోతుంది. నేత్రాలు తెరిస్తే వెలుగు, మూస్తే చీకటి. కానీ, వెలుగు, చీకటి కంటికి లేనట్లే, దీపాన్ని వెలిగిస్తేనే, దీపం వెలుగు. అంతేకాని, వెలుగు దీపానిది కాదు.

## ముగింపు :

శివతత్వంతో వెలిగించిన కార్తీక దీపంలోని, జ్ఞాన

తేజోమయమైన శివాగ్ని సాక్షిగా, మనిషి తనలోని నకారాత్మక ఆలోచనలు, చెడు అలవాట్లను తొలగించుకుని, తన ధర్మ కర్మ నిర్వహణతో, మానవ జాతి మేలు కోరి చేసే మంచి, మానవత్వాన్ని తనలో నిలిపి వుంచుకోవటమే, కార్తీక పూర్ణిమ నాడు జరుపుకునే దీపాల ఉత్సవానికి సార్ధకత, సాఫల్యత, అని పూర్ణ గురువులు శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి, కార్తీక పూర్ణిమ విశిష్ఠత, దాని సంబంధంగా మనిషి జీవిత లక్ష్యంను, వారి దివ్య సందేశం ద్వారా విశ్వ మానవాళికి అనుగ్రహించారు. అందరికీ వారి దివ్య ఆశీస్సులు అనుగ్రహించి, సర్వ జనుల శ్రేయస్సును కాంక్షిస్తూ, దీవించారు, శ్రీ శ్రీ శ్రీ విశ్వస్ఫూర్తి గురువర్యులు.

**ఆధార గ్రంథం :**

1. సనూతన స్ఫూర్తి, శ్రీ శ్రీ శ్రీ విశ్వస్ఫూర్తి గురుదేవుల దివ్యసందేశాల సంకలనం, Published by స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్, తెలంగాణ.

★★★

BHAVAVEENA
Vol. 21, Issue. 11, November 2024

భావవీణ

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# ప్రజలందరి గొడవే "నా గొడవ" - ప్రజాకవి కాళోజి

- డా॥. సంగాల కోమల, అధ్యాపకురాలు, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్లు, తెలంగాణ.

కాళోజి ఒక విశిష్టమైన వ్యక్తి, నిజాన్ని నిర్భయంగా వ్యక్తం చేయగల మనస్తత్వం కాళోజిది. ప్రజలందరి గొడవనే తన గొడవగా భావించి "నా గొడవ"ను ఆవిష్కరించిన మహోన్నత వ్యక్తి కాళోజి. తన కోసం తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజం కోసం ఆలోచించే మహనీయుడు కాళోజి. కాళోజి గారి అసలు పేరు రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజి. ఈయన 1914 సెప్టెంబర్ 9న కర్నాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని రట్టహళ్లి గ్రామంలో జన్మించారు. అతని తల్లి రమాబాయి (కన్నడిగ) తండ్రి కాళోజి రంగారావు (మహారాష్ట్ర) 1940లో రుక్మిణిభాయి గారితో కాళోజి వివాహం జరిగింది. వీరి కుటుంబం వరంగల్ దగ్గరంలోని మడికొండలో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ పొందిన వ్యక్తి కాళోజి. కాళోజి నారాయణరావు ప్రజాకవిగా విశ్వకవిగా పేరుపొందారు. "కాలన్న"గా అందరికీ సుపరిచితులు. తెలంగాణ వైతాళికుడు, మహనీయుడు కాళోజి. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా "కలం" ఎత్తిన కవి కాళోజి. ఇతను స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమకారుడు, తెలంగాణ తొలిపొద్దు కాళోజి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళోజి జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 9న "తెలంగాణ భాషా దినోత్సవం"గా ప్రకటించింది. కాళోజిది నిరాడంబర జీవితం. నిండైన వ్యక్తిత్వం. చూడటానికి కాళోజి ఒక ఋషిలా కనిపిస్తారు. ఆయన చూపుల్లో తీక్షణత, స్వార్థం లేని మాట తత్వం, దోపిడీదారుల గుండెల్లో దడ పుట్టించే శైలి, నిజాన్ని నిర్భయంగా వ్యక్తం చేయగల ధైర్యం, హాస్యం కలగిన మాట తీరు, సామాన్యులకు నేరుగా చేరుతుంది. ప్రజల హృదయాల్లో చైతన్య దివిటీలను రగిలించే కవిత పటిమ కాళోజి కవితది. కాళోజి గారి కవిత్వం అంతా నిరంతరం తన చుట్టూ జరుగుతున్న సామాజిక సంఘటనలను స్పర్శిస్తూ ఉంటుంది. తన మనుసులోని భావాలను వీలైనంత తేలికగా వ్యక్తం చేయడమే కాళోజి లక్ష్యం.

సమాజంలోని సమకాలీన సామాజిక సమస్యలపై నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా, కటువుగా, అక్షరాలనే ఆయుధాలుగా మార్చుకొని, తన కలంతో ధిక్కరించే వ్యక్తి కాళోజి. కాళోజి గారి సాహిత్యంలో తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం కనిపిస్తుంది. "ఖడ్గం" చేయలేని పనులను కూడా చేతి "కలం" చేస్తుందని నిరూపించిన వ్యక్తి కాళోజి.

"పుట్టుక నీది చావు నీది"
"బతుకంతా దేశానిది"

మనిషి జన్మ మృత్యువులు ఎవరి చేతిలో ఉండవు. కానీ బతుకు మాత్రం మనుషుల చేతిలో ఉంటుంది. మనిషి బతికి ఉండే కాలంలోనైనా దేశానికి ఉపయోగపడే విధంగా బతకాలని కవి అభిప్రాయాన్ని తెలియజేశాడు.

పదునైన మాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించడం కాళోజి కవిత యొక్క ప్రత్యేకత. కాళోజి అనగా ఒక ధిక్కార స్వరం, ఒక తిరుగుబాటు భావుటా, మూర్తీభవించిన మానవతా స్వరూపం.

"అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి
అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి
అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకారాధ్యుడు"

అని "నా గొడవ"లో సగర్వంగా ప్రకటించిన ప్రజాకవి కాళోజి. ఆయన కవితలో ప్రతి అక్షరం తెలంగాణ ప్రజల గుండె చప్పుడు.

### నా గొడవలోని వ్యత్యాసాలు కవితలో...

"అన్నపురాసులు ఒకచోట...
ఆకలి మంటలు ఒకొచోట...
హంస తూలికలు ఒకచోట...
అలసిన దేహాలొకచోట...

సంపదలన్నీ ఒకచోట...
గంపెడు బలగం బొకచోట..."

అంటూ అవసరంలో ఉన్నవారికి ఏవి అందుబాటులో ఉండవని, అవసరం లేని వారికి మాత్రం అన్ని అందు బాటులో ఉంటాయని, కవి ఆవేదనను తెలియజేశాడు. నా గొడవతో ప్రజలందరి "గోడు"ను ప్రపంచానికి చాటిచెప్పిన అభినవ ఋషి కాళోజి. తన కలంతో, తన గళంతో, పోరాటయోధులకు అండగా నిలిచిన ధీశాలి కాళోజి.

కాళోజి గారి జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని వేరువేరుగా చూడలేము. ఆయన జీవితం అంతా ఉద్యమాలతోనే గడిచింది.

## ఎందుకో నా హృదిని అన్ని ఆవేదనలు? అనే కవితలో...

"అవనిపై జరిగేటి అవకతవకలు జూచి
ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు
పరుల కష్టము జూసి పగిలిపోవును గుండె
పతిత మానవు జూసి చితికిపోవును మనసు"

అంటూ పరితపిస్తాడు కాళోజి. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ఇక్కడే పాతేయాలంటాడు కాళోజి. కష్టాలు, బాధలు, ఆవేదనలు లేని తెలంగాణ సమాజాన్ని ఆకాంక్షించాడు కాళోజి. సమస్యలపై అన్యాయాలపై ఎక్కుపెట్టి కవితా బాణాలను సంధించిన నిత్యశీలి కాళోజి. కాళోజి గారిది ఒకే మాట, ఒకే బాట, ఎవరికైనా తలవంచేది లేదు, ప్రలోభాలకు గురయ్యేది లేదు, కాళోజి నిజమైన మానవతావాది, మానవత్వం స్వార్ధంలోంచి రాదు, కానీ మనిషి మనసులో నుంచి వస్తుంది. అతని నిరాడంబర జీవితం, మనిషిని మనిషిగా ప్రేమించే తత్వం, ప్రజ లందరికీ ఎంతో ఆదర్శంగా నిలిచింది. కాళోజి నిత్య చైతన్యశీలి, నిరంతరం ప్రజలతో నడిచినవాడు. ప్రజల భావాలను అర్థం చేసుకున్నవాడు. కాళోజి గారి ఆలోచనలు చైతన్యపుధారులై వెలుగునిస్తాయి. తెలుగువారై ఉండి తెలుగు మాట్లాడటానికి ఇష్టపడని వారిని...

## ఆంధ్రుడా కవితలో...

"తెలుగు బిడ్డవురోరి తెలుగు మాట్లాడుటకు
సంకోచ పడియెదవు సంగతేమిటిరా?
అన్యభాషలు నేర్చి ఆంధ్రము రాదంచు సకిలించు
ఆంధ్రుడా చావవెందుకురా?..."

తెలుగు బిడ్డలుగా ఉంటూ తెలుగు రాదని చెప్పే వారు సిగ్గుపడాలని, అన్ని భాషలపై ఉన్న వ్యామోహం తెలుగు భాషపై కూడా ఉండాలని అభిప్రాయపడ్డాడు. తెలుగు భాషలో మాట్లాడడానికి మాత్రం సిగ్గుపడుతున్న ప్రజానీకానికి చావమని కాళోజి తన కవితలో చెప్పకనే చెప్పాడు.

## చాలింక కవితలో...

"బాధ్యతలేని ప్రభుత్వ భటులు పెట్టే బాధలు చాలింక...
బాధ్యత గల పరిపాలన లేక బ్రతికిన బ్రతుకులు చాలింక...
హద్దుమీరి అధికార వర్గము ఆడిన ఆటలు చాలింక...
రక్కసితనమునకు పిశాచ వృత్తికి దొరికిన రక్షణ చాలింక...

కాళోజి తెలంగాణ విమోచనానికి పూర్వం ఎంత ధిక్కారస్వరాన్ని వినిపించాడో, ప్రభుత్వంలోని అవక తవకల్ని అంతే ధిక్కార స్వరంతో ప్రశ్నించాడు. ప్రభుత్వం విధివిధానాల పట్ల, అధికార వర్గం దుర్వినియోగం పట్ల, మేలు చేయలేని పరిపాలన వ్యవస్థ పట్ల, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ కవితను రాశాడు కాళోజి.

## నిజాం నిరంకుశ పాలనను ఎండగడుతూ రాసిన కవిత...

"కాటేసి తీరాలే" అనే కవితలో...
"కాలంబు రాగానే కాటేసి తీరాలే...
తిట్టినా నాలుకలను చేపట్ట కొయ్యాలే...
కొంగు లాగిన వేళ్ళ కొలిమిలో పెట్టాలే...
కన్ను గీటిన కళ్ళ కారాలు చల్లాలె...
తన్నినా కాళ్ళను డాకలిగా వాడాలె...

కండకండగ కోసి కాకులకు వేయాలె...
కాలంబు రాగానే కాటేసి తీరాలె...

నిజాం రజాకారుల దురాగతాలపై కలం కత్తిని దూసిన కాళోజి, పీడిత ప్రజల యధార్ధమైన జనజీవన చిత్రణ ఈ కవితలో చేశాడు. ప్రజాగ్రహాన్ని తన కవిత్వంలో వ్యక్తి చేసిన కవి కాళోజి. నిజాం కాల పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలకు ప్రతిగా కాలం రాగానే కాటేసి తీరాలి, అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

**"బ్రతుకు" కవితలో...**

బ్రతుకు పోరాటము...
పడకు ఆరాటము...
సుతరాం తప్పదు...
చూపతలచిన జోరు...
రేపనుట ఒప్పదు...

ఈ కవితలో బ్రతుకంటే ఒక పోరాటమని బ్రతకడం కోసం ఆరాటపడుతూ తప్పులు చేయవద్దని బ్రతికి నిలదొక్కుకోవాలంటే సమాజంలో నిత్యం పోరు తప్పదని హెచ్చరించాడు కాళోజి.

**లోకం అనే కవితలో...**

"మాయ లోకము మానజనుల మనసులో గల మాట యొకటి
పైకి నుడివెడి పలుకు యొకటి చేయదలచిన చేష్ట యొకటి మనసులో గల మాట యేదో...
మాయ ఎరుగని మానవులకు సాటి లేదిల చోటు లేది..."

మానవుడు మయాకుడు కావద్దని, లోకమంతా మాయ జనులతో నిండి ఉందని, పైకి ఒక విధంగా లోపల మరొకవిధంగా ఉంటారని, మనుషులు మనసులోని మాటలని అంత సులువుగా బయట పెట్టరని, మాయలేని మనిషి లేడని, మాయ చేయలేని మనిషికి సమాజంలో చోటే లేదని పై కవితో కాళోజి తెలియజేశాడు.

నా గొడవ ఒక కాళోజి గొడవే కాదు "ప్రజలందరి గొడవ" సామాన్యుల గొడవ, తెలంగాణ గొడవ. కాళోజి గారి నా గొడవను అర్థం చేసుకుంటే సమాజం, మనుషులు వారి అంతరార్థాలు తెలుస్తాయి. సమ సమాజంలో పౌరులుగా ఎలా మసులుకోవాలో తెలుస్తుంది. అక్రమాలతో, అన్యాయాలతో, అరాచకాలతో, వివక్షలతో, నిరంతరం గొడవ పడుతూనే వచ్చాడు కాళోజి. ప్రజాకవి కాళోజి ప్రజల కోసమే జీవించిన కవి. కాళోజి కవిత్వం ఒక తత్వం. అల్పక్షరాలతో అనంతార్థాన్ని సృష్టించగలదు. సమాజం కోసం పడే ఆవేదన, ఆవేశం, ఆక్రోశం, ధిక్కారం, చీత్కారం, సత్కారం మొదలైన అన్ని భావాలు కాళోజి కవిత్వంలో కనిపిస్తాయి. కాళోజీ కవిత్వం నికార్సైన కవిత్వం, కాళోజి గారు ఈ కవిత్వాన్ని వరాల కోసం వరహాల కోసం రాయలేదు గానీ ఒక సామాన్యుడిని మాన్యుడిలా తీర్చిదిద్దడం కోసం, బలహీనులకు బలం ఇవ్వడం కోసం, అండగా నిలిచిన కవిత్వం. కాళోజి కవిత్వం ధర్మం కోసం, మానవత్వం కోసం, హక్కుల కోసం, బాధ్యత కోసం, ప్రజారక్షణ కోసం, సమాజం పట్ల నిబద్ధత వారి రచనల్లో ప్రతిఫలిస్తుంది. చెప్పాలనుకున్న విషయాన్ని సూటిగా చెప్పడం కాళోజి కవిత్వంలోని ప్రత్యేకత.

★★★

BHAVAVEENA
Vol. 21, Issue. 11, November 2024

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# తెలుగు శతక సాహిత్యం - సామాజిక విశ్లేషణ

- **మేకల శిరీష,** తెలుగు అధ్యాపకురాలు, తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల,
షిర్డి సాయి నగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ.

తెలుగు సాహిత్యంలో శతకములకు ఒక ప్రత్యేక స్థానము ఉంది. శతకం అనగా వంద పద్యాలతో రచించే ఒక సాహితీ ప్రక్రియ. శతక సాహితీ ప్రక్రియలో ఒకే మకుటము గల పద్యాలు కనీసం వంద వ్రాస్తారు. ఆంధ్ర వాఙ్మయమున శాఖోపశాఖలుగా వికాసం చెందిన కావ్య ప్రక్రియలో శతకం ఒకటి. ప్రాకృత, సంస్కృత ప్రక్రియలను అనుసరించి తెలుగు శతక రచన ఆరంభింపబడి, కాల క్రమంలో విశిష్ట సాహితీ ప్రక్రియగా రూపొందినది. తెలుగులో పన్నెండవ శతాబ్దంలో శతకము ఆవిర్భవించింది. ఈ ఎనిమిది వందల సంవత్సరాలలో తెలుగు శతకం వివిధ శాఖలుగా విస్తరించి స్వరూపంలోను, స్వభావంలో ఎంతో మార్పు పొందింది. భారతీయ భాషలలో దేనిలోనైనా శతక ప్రక్రియ తెలుగులో వలె బహుముఖ వికాసం పొందలేదు. సజీవ స్రవంతి వలె అవిచ్ఛిన్నంగా సాగుతూ వస్తున్నది "శతకమే" అని శతక సాహిత్యంపై పరిశోధన చేసిన ఆచార్య కె. గోపాలకృష్ణారావు అభిప్రాయం. శతకములు పురాణముల వలె కథా ప్రధానమైనవి కావు. ప్రబంధముల వలే వర్ణనా ప్రాధాన్యములు కావు. గేయ కృతుల వలే సంగీత ప్రాధాన్యములు కావు. కాని తెలుగు నాట పండిత పామరులచే తారతమ్యము లేక, పిల్లలు - పెద్దలు అనే తేడా లేక, చదువు రాని వారితో సహా అందరిలోను బహుళ ప్రచారం పొందినది శతక సాహిత్యం. ఇంతటి బహుళ ప్రాచుర్యమును పొందిన తెలుగు సాహిత్య ప్రక్రియగా శతక సాహిత్యం గుర్తింపు పొందినది. తెలుగు భాషకు సజాతీయములైన కన్నడ, తమిళము, మలయాళము భాషలలో వెలువడిన శతకముల సంఖ్య చాలా తక్కువ. కన్నడ భాషలో శతక రచన తెలుగు భాష కంటే ముందు ప్రారంభమైనను ఆ భాషలో శతక సాహిత్యానికి ప్రాధాన్యత ఎంత మాత్రము లేదని చెప్పవచ్చు. తెలుగు మాతృకమైన సంస్కృతములో కూడా ఇన్ని శతకములు లేవు. తెలుగులో మాత్రమే శతక సాహిత్యము ప్రత్యేకతను చాటుకున్నది.

శతకములో ప్రతీ పద్యానికి చివరలో ఒక పదము గానీ, పదాలు గానీ, పూర్తి చరణము గానీ ఉండటం ఆనవాయితీగా వస్తుంది. ఇది ఆ రచయిత సంతకం లాంటిది. దీనిని ఆ శతకం యొక్క మకుటం అంటారు. ఉదాహరణకు "విశ్వదాభిరామ వినురవేమ" అనునది వేమన శతకమునకు మకుటము. అలాగే "సుమతీ" అనునది సుమతీ శతకమునకు మకుటము, అలాగే వెంకటేశ్వరా, దాశరథి అనునవి ఇతర శతకాలకు చెందిన మకుటాలకు ఉదాహరణలు. తెలుగు సాహిత్యంలో విశ్వనాధ సత్యనారాయణ శ్రీగిరి శతకం, శ్రీకాళహస్తి శతకం, భద్రగిరి శతకం, కులస్వామి శతకం, నెకరు మల్లు శతకం, మున్నంగి శతకము, వేములవాడ శతకం మొదలైన శతకాలకు మధ్యాక్కరలు రచించాడు. ఈ శతక సాహిత్యాకాశంలో విశ్వనాథ వారు గొప్ప కృషి చేశారు.

తెలుగు సాహిత్యంలోని మిగిలిన సాహిత్య ప్రక్రియల కున్న అలంకారక, లాక్షణిక నియమాలు అనే బంధాలు శతక సాహిత్యానికి లేవు. ఛందస్సుకు అనుగుణంగా ఉంటే చాలు. కవి చెప్పదలుచుకున్న విషయాన్ని ఒక్క పద్యంలో వివరించవచ్చు లేదా పది పద్యాలలో విస్తరింపవచ్చును. కథ చెప్పాలనీ, ముగింపు ఉండాలనీ నియమం లేదు. కనుక కవికి బోలెడంత స్వేచ్ఛ ఉంది. పాఠకులకు కూడా రోజుల తరబడి ఒకే గ్రంథాన్ని అధ్యయనం చేయవలసిన పని ఉండదు. కనుక ఒక పద్యంతోనే కవికీ, చదువరికీ అనుబంధం ఏర్పడవచ్చును. శతకాలు క్లుప్తంగా విషయాన్ని విడమరచి చెప్పే సాధనాలు. అందుకే ఇవి ప్రజా కవిత్వముగా ఆదరణ సంతరించుకొని ఉండవచ్చును. శతకానికి ఉండవలసిన లక్షణాలను ముఖ్యంగా ఐదింటిని పేర్కొనవచ్చును. అవి 1) సంఖ్యా నియమము, 2) మకుట నియమము, 3) వృత్త నియమము, 4) రస నియమము, 5) భాషా నియమము. శతకాలు నైతిక విలువలను పెంపొందింపజేస్తాయి. సమాజ నడవడికను, లోకం పోకడలను తెలుపుతాయి. రేపటి సమాజానికి

మానవతా విలువలను అందిస్తాయి. మంచి చెడుల వివక్షణను నేర్పుతాయి. భావి జీవితాన్ని తీర్చిదిద్దుతాయి. ఈ విధంగా తెలుగు సాహిత్యంలో శతక ప్రక్రియ ప్రముఖ పాత్రను పోషిస్తుంది.

**ఉద్దేశ్యం :**

తెలుగు సాహిత్యంలో శతక ప్రక్రియ అనేక వివిధ రకాల మానవీయ విలువలు, మంచి చెడులకు నీతి, మంచి నడవడికతో కూడిన నియమాలను కలిగి ఉన్న పద్యాలను కలిగి ఉంటుంది. నేటి యువతను, విద్యార్థులను మంచి పౌరులుగా మార్పు చెందించడంలో భాగంగా శతక సాహిత్యంలోని సామాజిక అంశాలను, నైతిక విలువలను వెలికి తీసి పాఠక లోకానికి అందించడమే ఈ పత్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**తెలుగు శతకాలు - సామాజిక విశ్లేషణ :**

**సుమతీ శతకం - బద్దెన :**

బహుజన ప్రియమైన శతకాలలో సుమతీ శతకం ఒకటి. ఇది బద్దెన అనే కవి రచించినాడని అంటారు. సరళమైన చిన్న పద్యాలలో చెప్పబడిన నీతులు తెలుగు వారి జీవితంలోనూ, భాషలోనూ భాగాలై పోయాయి. ''అప్పిచ్చువాడు వైద్యుడు'', ''తన కోపమే తన శత్రువు'' వంటి పద్యాలు తెలియని తెలుగువారు ఉండరు. ఈ శతకంలోని ఎన్నో పద్య భాగాలను సామెతలు లేదా జాతీయములుగా పరిగణించవచ్చు. ఈ శతకానికి మకుటం ''సుమతీ''. సాధారణంగా ఇతర కావ్య, సాహిత్య ప్రక్రియలు పండితులకు పరిమితమైనా గానీ, శతకాలు మాత్రం సామాన్య ప్రజానీకంలో ఆదరణ పొందినవి.

ఇలా తెలుగులో శతక సాహిత్యం పామరులకూ, పండితులకూ వారధిగా నిలిచింది. వీటిలో వేమన శతకానికి, సుమతీ శతకానికీ ఉన్న ప్రాచుర్యము అత్యధికం. సుమతీ శతకం 108 నీతి పద్యాల సమాహారం. సుమతీ శతకం వ్రాసినదెవరో ఖచ్చితమైన సమాచారం లభించడం లేదు. పలు రచనల్లో సుమతీ శతక కర్త బద్దెన అని ప్రస్తావించడం జరుగుతుంది. సా. శ. 1220-1280 మధ్య కాలంలో బద్దెన లేదా భద్ర భూపాలుడు అనే కవి సుమతీ శతకం రచించాడని సాహితీ కారుల అభిప్రాయం. ఇతడు కాకతీయ రాణి రుద్రమదేవి (1262-1296) రాజ్యంలో ఒక చోళ సామంతరాజు. ఈ రచయితే రాజనీతికి సంబంధించిన సూక్తులతో ''నీతి శాస్త్ర ముక్తావళి'' అనే గ్రంథాన్ని వ్రాశాడు. ఇతడు మహాకవి తిక్కనకు శిష్యుడు. సుమతీ శతకాన్ని బద్దెనయే రచించినట్లయితే తెలుగు భాషలో వచ్చిన మొదటి శతకాలలో ఇది ఒకటి అవుతుందని చరిత్రకారుల అభిప్రాయం.

శతాబ్దాలుగా సుమతీ శతకం పద్యాలు పండితుల, పామరుల నోళ్ళలో నానుతున్నాయి. సుమతీ శతకం పద్యాలలోని పదాలు చాలా తేలికగా గుర్తుంటాయి. అనేక సందర్భాలలో ఇందులోని పదాలను ఉదహరించడం జరుగుతాయి. సుమారు ఏడు వందల ఏళ్ళ క్రితం వ్రాయబడినా దాదాపు అన్ని పదాలు ఇప్పటికి భాషలోనూ వాడుకలో ఉన్నాయి. ఇది పాత కాలం కవిత్వమని అస్సలు అనిపించదు. పండితులకు మాత్రమే పరిమితమైన మాతృభాష కాదు. పెద్దగా కష్టపడకుండా గుర్తుపెట్టుకొనే శక్తి సుమతీ పద్యాలలో కనిపిస్తుంది. పూర్తి పద్యం రానివారు కూడా ఒకటి రెండు పాదాలను ఉట్టంకించడం తరుచు జరుగుతుంది. ఇందుకు కొన్ని ఉదాహరణలు.

''అక్కరకు రాని చుట్టము'', ''అప్పిచ్చువాడు వైద్యుడు'', ''ఇత్తడి బంగారమగునె'', ''తను వలచినదియె రంభ'', ''ఖలునకు నిలువెల్లవిషము'', ''బలవంతమైన సర్పము చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ'', ''కనకపు సింహాసనమున శునకము కూర్చుండ బెట్టి'', ''ఎప్పుడు సంపదలు గలిగినప్పుడు బంధువులు వత్తురు'', తరతరాలుగా తల్లిదండ్రులు తమ పిల్లలకూ, పంతుళ్ళు తమ శిష్యులకూ సుమతీ శతకంలోని నీతులను ఉపదేశిస్తున్నారు.

700 సంవత్సరాల తరువాత కూడా ఇందులోని సూక్తులు నిత్య జీవనానికి సంపూర్ణంగా వర్తిస్తాయి. చెప్పదలచిన విషయాన్ని సూటిగా, కొద్ది పదాలలో చెప్పిన విధానం అత్యద్భుతం. మొదటి పద్యంలోనే కవి ''ధారాళమైన నీతులు, నోరూరగ జవులు పుట్ట, ఔరా

యనగా, నుడివెద'' నని చెప్పుకున్నాడు. ఇందుకు పూర్తి న్యాయం చేయగలిగాడు.

**దాశరథి శతకం - కంచెర్ల గోపన్న :**

రామదాసుగా పేరుపొందిన కంచెర్ల గోపన్న ''దాశరథి కరుణాపయోనిధీ'' అన్న మకుటంతో దాశరథి శతకాన్ని రాసి, భద్రాచల శ్రీరామచంద్రునికి అంకితమిచ్చాడు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన ఈయన కీర్తనలు ఇప్పటికీ తెలుగు వారి నాల్కలపై నాట్యమాడుతూనే ఉన్నాయి. దాశరథి శతకంలో గోపన్న ''వనకరి చిక్కె మైనసకు, వాచకిం జెడిపోయే మీను'' అనే పద్యం ద్వారా ఓ కరుణా సముద్రుడా! దశరథ పుత్రుడా! శ్రీరామా! తనమేని దురదను పోగొట్టుకోవడానికి ఏనుగు, నోటికి రుచి ఆశింపి మీను రాగానికి లొంగి పాము, దృష్టి భ్రమకు లోనై జింక, పూల వాసనకు మైమరచి తుమ్మెదలు బందీ లవుతున్నాయి. ఇట్లా ఒక్కొక్క ప్రాణి ఒక్కొక్క ఇంద్రియ చపలత్వం వల్ల నశిస్తుంది. ఈ పంచేంద్రియ చాపల్యం గల నేను వాటి నుండి ఎలా బయటపడగలను? నీవే నా చాపల్యాన్ని దూరం చేసి స్థిరమైన బుద్ధిని ప్రసాదించుమని మానవుల పంచేంద్రియాల వల్ల సత్ప్రవర్తన లోపించడాన్ని కవి చాలా చక్కగా వర్ణించారు.

''శ్రీరఘు రామ చారు తులసీదళ దామ శమక్షమాది శృంగార'' అనే పద్యంలో రఘువంశమున పుట్టినవాడవు. సొంపైన తులసీ దండలు గలవాడవు, శాంతి, ఓరిమి మొదలు గుణములచే నొప్పువాడవు, ముల్లోకముల బొగడదగిన పరాక్రమ లక్ష్మిని ఆభరణమైన వాడా! వారింపనలవి కాని కబంధుడను రాక్షసుని సంహరించిన వాడా! జనుల పాపములను సముద్రమును దాటించు నామము గలవాడా! దయకు సముద్రము వంటివాడా! భద్రాచలమందుండు శ్రీరామ! అంటూ శ్రీరామచంద్రుడి యొక్క గొప్పతనాన్ని ఆ శ్రీరాముడిపై తనకున్న భక్తిని చాలా చక్కగా తన దాశరథి శతకంలో వర్ణించిన గొప్ప రామభక్తుడు కంచెర్ల గోపన్న.

**నరసింహ శతకం మరియు నృకేసరి శతకం - కాకుత్సం శేషప్ప కవి :**

శ్రీ నరసింహ శతకము తెలుగు శతక సాహిత్యంలో ప్రముఖమైనది. ఈ శతకమును రచించినది కరీంనగర్ (ప్రస్తుతం జగిత్యాల) జిల్లా ధర్మపురికి చెందిన శేషప్ప కవి. తన జీవితాన్ని ధర్మపురి నారసింహునికి అంకితం ఇచ్చిన సత్కవి. జన వ్యవహార నుడికారాలు, పద బంధాలు, లోకోక్తులను పద్య రూపంలో వ్యక్తీకరించిన నరసింహ శతకం ఈయనకు అమిత కీర్తిని తెచ్చి పెట్టింది. శేషప్ప కవి ''లోకమందెవడైన లోభిమానవుడన్న బిక్షమర్థికి చేత (బెట్టలేదు'' అనే పద్యంలో ఆభరణాలచే ప్రకాశించే వాడా! శ్రీ ధర్మపురంలో నివసించే వాడా! దుష్టులను సంహరించేవాడా! పాపాలను దూరం చేసేవాడా! ఓ నరసింహ! పిసినారి, యాచకులకు తన చేతితో బిక్షం పెట్టడు. పెట్టకపోతే ఏ గొడవ లేదు. కాని ఇతరులు పెట్టినప్పుడు చూసి తాను ఓర్వలేడు. దానం చేసే దాత దగ్గరకు పోయి తన ముల్లె (సొమ్ము) పోయినట్లుగా నోటి దురుసుతో చాడీలు చెబుతాడు. లోభి తాను అనుకున్నట్టు దానం చేయడం విఫలమైతే చాలా సంతోషిస్తాడు. ఇతరులకు మేలు కలిగితే బాధపడుతాడు. ఓ శ్రీరామా నాథా! ఇటువంటి వారిని బిక్షకుల శత్రువుగా చెప్పవచ్చు కదా! అంటూ సమాజంలో పిసినారి, లోభి యొక్క నీచమైన ప్రవర్తనను వ్యక్తపరుస్తూ, మరొకవైపు ప్రజలంతా లోభి వలే కాకుండా, దాత వలే తమకు చేతనైనంతా ఇతరులకు సహాయం చేసి మానవత్వాన్ని పెంపొందింపజేయాలని కవి చాలా చక్కగా వివరించాడు.

కాకుత్సం శేషప్ప కవి తన నృకేసరి శతకంలో ''ఏనుగు బోవ( జూచి ధ్వనులెత్తుచు గుక్కలు గూయసాగుచో దాని మనస్సు కోపపడి దందడి వానిని వెంబడించునే'' అనే పద్యంలో ధర్మపురి నరసింహా! ఏనుగు పోతుంటే చూసిన కుక్కలు ఎంత మొరిగినా ఆ ఏనుగు వాటిపై కోపంతో వెనుదిరిగి తరుమదు. అట్లాగే ఒక సజ్జనుడిని కొందరు మూర్ఖులు గేలిచేసినా, అతడు కోపించి వారితో వాదులాడబోడు. ఇది సజ్జనుని స్వభావం అంటూ కవి సజ్జనుడు. దుర్జనుల మధ్య గల స్వభావంలోని బేధాలను వివరిస్తూ మానవ సామాజిక ప్రవర్తనలో మార్పు కోరుకున్నాడని చెప్పవచ్చు. ''ధరణిలో వేయేండ్లు తనువు నిల్వగబోదు ధనమెన్నటికి శాశ్వతంబు గాదు'' అనే పద్యంలో సొమ్ములచే మిక్కిలి ప్రకాశించే వాడా! దుష్టులను (పాపులను) సంహరించువాడా! శ్రీ ధర్మపురి

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

యందు నివసించేవాడా! ఓ నరసింహ స్వామీ! పాపములను దూరము చేసేవాడా! నరసింహ! భూమిలో వేయి సంవత్సరాలు దేహము నిలువదు. ధనము, ఎప్పటికీ స్థిరము కాదు. భార్య, పిల్లలు తమ వెంట రాలేరు. సేవకులు తన చావును తప్పించలేరు. చుట్టముల గుంపు తనను బ్రతికించుకోలేరు. తన శక్తి శౌర్యములు ఏమియూ పనికి రావు. గొప్పగా సకల సంపదలు ఉన్ననూ, గోచిపాతంతైనా మనిషి తన వెంట తీసికొని వెళ్ళడు. వెఱ్ఱి కుక్కలవలె తలుపులను తలపక, నిన్ను సేవించెడి వారికీ, మిక్కిలి సౌఖ్యము కలుగుతుంది అనే భావనతో ఈ లోకంలో మానవ జీవితం ఎప్పటికైనా నశించి పోతూ విలువను తగ్గించుకుంటూ సాగుతుంది. కానీ నిన్ను సేవించటం వల్ల కలిగే పుణ్య భాగ్యాలు చాలా గొప్పవి అంటూ కవి నరసింహునిపై తనకున్న భక్తి శ్రద్ధలతో కూడిన ఆధ్యాత్మిక భావనను చాలా చక్కగా ప్రతిబింబింప చేశాడు.

"గార్ధ భంబున కేల కస్తూరి తిలకంబు? మర్కటంబున కేల మలయజంబు?" అనే పద్యం ద్వారా ఓ నరసింహ స్వామీ! గాడిదకు కస్తూరి బొట్టు, కోతికి గంధము, బెబ్బులికి చక్కెర పిండి వంట, పందికి మామిడిపండు, పిల్లికి మల్లెపూల చెండు, గుడ్లగూడలకు చెవి పోగులు, దున్నపోతునకు పరిశుభ్రమైన వస్త్రము, కొంగలకు ఏవిధంగా అక్కర లేదో అలాగే చెడు ఆలోచలను చేసే దుర్మార్గులకు, తియ్యనైన నీ నామ మంత్రము అవసరము లేదు అని పాపులకు దైవభక్తి ఉండదని గుర్తు చేస్తూ, పాపం చేస్తున్నవారు తమ ప్రవర్తనను మార్చుకొని దైవ మార్గంలో ప్రయాణిస్తే పుణ్యం, పరలోక ప్రాప్తి సిద్ధిస్తుందని పాపులని కవి తనదైన రచనా శైలిలో హెచ్చరించాడు. "భుజ బలంబున పెద్ద పులుల జంపంగ వచ్చు పాము కంఠము జేత బట్టవచ్చు" అనే పద్యంలో ఓ నరసింహస్వామీ! భుజముల శక్తి చేత, పెద్ద పులు ను చంపవచ్చును. పాము కంఠమును చేతితో పట్టుకోవచ్చును. బ్రహ్మ రాక్షసులను ఎందర నైననూ, పారద్రోలవచ్చును. మనుష్యుల రోగములను మాన్పవచ్చును. నాలుకకు ఇష్టము కాని చేదును మ్రింగవచ్చును.

పదునైన కత్తితో అదుమవచ్చును. కష్టపడి ముండ్ల కంపలో ప్రవేశింపవచ్చును. తిట్టుబోతుల నోళ్ళను మూయించవచ్చును. భూమి యందు ఎంతటి సమర్ధుడైననూ, దుర్మార్గులకు దేవుని గూర్చిన జ్ఞాన బోధను జేసి, వారిని మంచిగా చేయజాలడు అంటూ దైవభక్తి పట్ల దుర్మార్గుల స్వభావాన్ని కవి చక్కగా వర్ణించాడు. ఈ విధంగా సమాజంలో మార్పు కోసం అనేక పద్యాలతోను వివరిస్తూ నరసింహ శతకాన్ని రచించాడు.

**భాస్కర శతకం - మారద వెంకయ్య :**

భాస్కర శతకం ప్రాశస్త్యం పొందిన నీతి శతకాలలో ఒకటి. దీనిని మారద వెంకయ్య కవి (క్రీ.శ. 1550-1650) రచించాడు. అతను సూర్య భగవానుని భక్తుడు. శ్రీకాకుళం - విజయనగరం దగ్గర నివసించిన ఈ కళింగ కవి అరసవిల్లి సూర్యనారాయణ భక్తుడు అగుట వలన, సూర్యదేవుని పేరు మీదుగా ఈ శతక పద్యాలు రాయటం జరిగింది. ఈ పద్యాలకు మకుట పదం భాస్కరా. ఆ ప్రదేశాలలో సూర్య నారాయణుని భక్తులు ఉండటం వలన, మారద కవి పద్యాలు ఎంతో పొందికగా నీతి బద్ధమైనవిగా ఉండటం వలన బాగా ప్రాశస్త్యం పొందాయి. భాస్కర శతకంలో మొట్టమొదటగా దృష్టాలంకారం ఉపయోగించబడింది. పద్యాలు రెండు ఛందో ప్రక్రియలలో చేయబడ్డాయి. ఉత్పలమాలలో 64 పద్యాలు, చంపకమాలలో 42 పద్యాలు చేయబడ్డాయి. పురాణాల నుండి ఎన్నో ఉదాహరణలు ఉపయోగించి నైతిక విలువల గురించి, మనిషి ప్రవర్తన ఆలోచన, నిమీషమాత్రమైన ధన వైభవం గురించి, వ్యక్తీ సామాజిక బాధ్యతల గురించి, త్యాగబుద్ధి, పట్టుదల, స్త్రీలతో సంబంధములు తదితర విషయముల గురించి ఎక్కువగా పద్యాలు రాయబడ్డాయి.

మారద వెంకయ్య భాస్కర శతకంలో అనేక పద్యాల ద్వారా మానవీయ విలువలను వ్యక్తపరిచారు. "పలుమాఱు సజ్జనుండు ప్రియభాష లెపల్కు గఠోర వాక్యముల్ పలుక డొకా నొకప్పుడవి పల్కిన గీడును గాదు నిక్కమే" అనే పద్యంలో ఓ భాస్కరా! అగ్ని గొప్ప మంటలతో ఒక అడవిని దహించేటప్పుడు ఆ అగ్నికి వాయువు సహాయ

కారిగా ఉంటుంది కాని, ఆ అగ్నియే ఒక చిన్న దీపము రూపమున ప్రకాశించునప్పుడు ఆ వాయువు దానికి శత్రువై, ఆ దీపమును ఆర్పుతుంది. అట్లే మానవుడు బలము కలిగి యున్నపుడు తన బంధువులు అందరూ అతనికి స్నేహితులై సహాయము చేస్తారు. అతనికి బలము లేనప్పుడు అతని చుట్టములే అతనికి శత్రువులు అవుతారు. మన దగ్గర డబ్బు, ధనం ఉన్నప్పుడు, లేనపుడు మానవ సంబంధాలు ఎలా ఉంటాయనే విషయాన్ని కవి వివరించాడు. సమాజంలో ధనమే ప్రధానం కాదు. దానితో పాటు మానవత్వం, మంచితనం చాలా అవసరం అని కవి తన పద్యం ద్వారా చిత్రీ కరించారు.

**వేమన శతకం – ప్రజాకవి వేమన :**

వేమన శతకం యోగి వేమన ఆటవెలది పద్యాలలో ఆశువుగా చెప్పిన పద్యాలు. వేమన సుమారు 1367-1478 మధ్యకాలములో జీవించాడు. వేమన పద్యాలలో ఎక్కువ లోక నీతులు, సామాజిక చైతన్యమునకు సంబంధించి నవి ఉంటాయి. అతను స్పృశించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలను భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించాడు. ఈ పద్యాలకు బహుళ ప్రచారం లభించటానికి కారణాలు చాలా ఉన్నాయి. సామాన్య నీతులను ప్రజల హృదయాలకు హత్తుకొనేటట్లు వారికి పరిచితమైన భాషలో, స్పష్టమైన రీతిలో సూటిగా, తేటగా, శక్తివంతంగా వ్యక్తీకరించటం, సామాన్యులైన వారిలో తనను ఒకనిగా భావించుకొని నీతి ఉపదేశం చేయటం వేమన నీతులలో ప్రధాన గుణం. సునిశితమైన హాస్య, వ్యంగ్య, అదిక్షేప చమత్కృతులతో కల్పించి, నవ్వించి ఎదుటివారి లోపాలను, తన లోపాలను, గుర్తెరిగి ఉపదేశించిన రీతిని గమనించేటట్లు చేసే శైలిని ఆయన ప్రదర్శించాడు. సామాన్యాలు మనోజ్ఞాలు అయిన ఉపమాన దృష్టాంతాలతో సూక్తిప్రాయంగా నీతులను బోధించాడు.

వేమన పద్యాలన్నీ ఆటవెలది ఛందస్సులోనే చెప్పాడు. ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో, చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా చెప్పాడు. సాధారణంగా మొదటి రెండు పాదాల్లోను నీతిని ప్రతి పాదించి, మూడో పాదంలో దానికి తగిన సామ్యం చూపిస్తాడు. నాలుగో పాదం "విశ్వదాభిరామ వినురవేమ" అనే మకుటం. ప్రజా కవి వేమన "అల్పుడెపుడు బల్కు నాడంబరము గాను సజ్జనుండు పలుకు చల్లగాను" అనే పద్యంలో అల్పబుద్ధి కలిగినవాడు ఎప్పుడూ, డాంబికాలు పోతూ, ఆడంబరంగా మాటలు చెప్పుకుంటాడు. అదే శాంత స్వభావి మాత్రం సున్నితంగా మాట్లాడుతాడు. ఎల్లప్పుడూ శాంతంగా ఉంటాడు. కంచు శబ్దం చేసి నట్లుగా, బంగారం శబ్దం చేయదు కదా...! అలాగే అల్ప బుద్ధి కలిగినవాడిని కంచుతోనూ, శాంత స్వభావిని బంగారంతో పోల్చాడు ఈ పద్యంలో మహాకవి వేమన. కొన్ని పద్యాలల్లో ముందే సామ్యం చెప్పి, తరువాత నీతిని చెబుతాడు. ఉదాహరణకు "అనగననగరాగ మతి శయిల్లుచునుండు తినగ తినగ వేము తియ్యనుండు" అనే పద్యం ద్వారా ఓ వేమా! తరుచుగా పాడుచుండిన కంఠధ్వని మాధుర్యముగ నుండును. ప్రతి దినము తినుచుండిన వేప చేదైనను తియ్యగ నుండు ప్రయత్నము చేయుచుండిన పనులు నెరవేరును. ఈ ప్రపంచమున పద్ధతులు ఈ విధముగా నుండును అని కవి వివరిస్తూ, మనం పని చేయాలని తలపెట్టినపుడు వాటిని ప్రతిరోజు క్రమంగా తప్పకుండా సాధన చేస్తూ వుంటే ఎంత కష్టమైన పనిని అయినా సాధించవచ్చు అని కవి చాలా చక్కగా వివరించాడు.

"గంగిగోవు పాలు గరిటడైనను చాలు కడివడైన నేమి ఖరము పాలు" అనే పద్యంలో కవి మంచి ఆవు పాలు కొన్ని ఉన్నా చాలు, గాడిద పాలు ఎన్ని ఉన్నా ఆవు పాలకు సమానం కావు. రకరకాల ఆహార పదార్థాలతో వండిన విందు భోజనం కంటే సాత్వికమైనది. దేవునిపై భక్తి కలిగించేది అయినది కొంచెం ఆహారం చాలు అని

వేమన భక్తితత్వం యొక్క గొప్పతనాన్ని చాలా చక్కగా చిత్రీకరించాడు. ఈ విధంగా ప్రజాకవి వేమన సమాజం లోని విభిన్న కోణాలను స్పృశిస్తూ సామాజిక చైతన్యం కోసం అశువు రూపంలో అనేక పద్యాలు అందించారు.

**నగ్న సత్యాలు శతకం - రావికంటి రామయ్య గుప్త :**

రావికంటి రామయ్య గుప్త "నగ్న సత్యాలు శతకం" రాశాడు. ఈయన పెద్దపల్లి జిల్లాలోని మంథనికి చెందినవాడు. గౌతమేశ్వర శతకం, గీతామృతం, వరద గోదావరి ఈయన రచనలు. ఈయన వరకవిగా మంత్ర కూట వేమనగా సుప్రసిద్ధుడు. నగ్న సత్యాలు శతకం యొక్క మకుటం "రావికంటి మాట!" అనే పదం. "ధనమదమ్ము చేత దానవుండై పోయి పేదవాడు పడెడు బాధ గనక" అనే పద్యంలో ధనబలంతో రాక్షసులుగా మారి, పేదవారు బాధపడుతున్నా లెక్కచేయక, వారిని కష్టాల పాలు చేసే మానవులు కలకాలం నిలువరు కదా! ఇది నిజం అని ధన గర్వంచే గర్వంగా ఉండే వారి నీచ మైన స్వభావాన్ని కవి చిత్రీకరించి ఇతరులకు చేతనైనంతా సహాయం చేస్తూ మానవత్వాన్ని పెంపొందించాలని కవి సమాజాన్ని మేల్కొల్పుతున్నాడు.

**శ్రీ శ్రీనివాస బొమ్మల శతకం - డా॥ ఆడెపు చంద్రమౌళి:**

వరంగల్ అర్బన్ జిల్లా రంగశాయిపేట గ్రామానికి చెందిన ఈయన బిరుదు "కవి శశాంక" వేములవాడ రాజరాజేశ్వర శతకం, రామాయణ రమణీయం (పద్య కావ్యం) రచించాడు. సరళమైన భాషలో, అందరికి అర్థ మయ్యే శైలిలో పద్యాలు రాయడం వీరి ప్రత్యేకత. సత్పురుషుల మైత్రి సలుపగా మనసిమ్ము కమలనయన నిన్ను గాంచనిమ్ము" అనే పద్యంలో కవి ఓ శ్రీనివాసా! జ్ఞాన విలాసం చేత ప్రకాశించేవాడా! మంచి వారితో స్నేహం చేసే మనసును ఇవ్వు, కమలాల వంటి కన్నులు కల వాడా! నిన్ను కనులారా చూడనివ్వు. ప్రపంచ శాంతిని కోరే విజ్ఞానాన్ని ఇవ్వు అంటూ ప్రపంచశాంతిని కోరుతూ, మంచివారితో స్నేహాన్ని ప్రసాదించమని కవి భగవంతుని వేడుకుంటాడు.

**శ్రీ యాదగిరి లక్ష్మినృసింహ శతకం - శ్రీ దూపాటి సంపత్కుమారాచార్య :**

శ్రీ దూపాటి సంపత్కుమారాచార్య ఖమ్మం జిల్లాకు చెందిన కవి. ఈయన శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహ శతకంలో యాదగిరి వాస! నృసింహ! రమావిభో! ప్రభో! అనే మకుటంతో చక్కని పద్యాలు రాశాడు. ఇవన్నీ భక్తితో పాటు నైతిక విలువలను పెంపొందింపజేస్తాయి. కవి తన శతకంలో "జననియు జన్మభూమియును స్వర్గముకన్న ఘనమ్ములన్న" సూక్తిని వెలయింప సత్యమని దివ్య పురా విభవైక" అనే పద్యం ద్వారా యాదగిరి వాసా! నరసింహా! లక్ష్మీదేవికి భర్త అయినవాడా! ప్రభో! జన్మనిచ్చిన తల్లి, జన్మభూమి స్వర్గం కంటే మిన్న. ఈ సూక్తిని నిజమని చెప్పటానికి, దివ్యమైన ప్రాచీన వైభవాన్ని నూతన కాంతులతో నిరంతరం వెలిగించడానికి తల్లిపాద పీఠం మీద తల ఉంచి ప్రాణాలు విడిచే తెగువను నాకు ప్రసాదించు అని ఆ నరసింహుని వేడుకొంటూ భక్తితత్వం యొక్క గొప్పతనాన్ని చాలా చక్కగా వర్ణించాడు.

**ముగింపు :**

ఈ "తెలుగు శతక సాహిత్యం - సామాజిక విశ్లేషణ" అనే పత్రంలో సుమతీ, దాశరథి, నరసింహ, భాస్కర, వేమన మొదలైన శతకాలను వాటి గొప్పతనాన్ని సంక్షిప్తంగా విశ్లేషించడం జరిగింది. తెలుగు సాహిత్యంలో వివిధ రకాల శతక పద్యాల యొక్క ఔన్నత్యాన్ని వెలికి తీసి భావితరాలకు, పాఠకలోకానికి అందించి సమాజంలో మానవీయ విలువలను, భక్తితత్వంతో కూడిన సత్ప్రవర్తనను పెంపొందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**ఉపయుక్త గ్రంథ సూచి :**

1) ఆంధ్ర శతక సాహిత్య వికాసము - డా॥ కె. గోపాలకృష్ణరావు
2) తెలుగు శతక మంజరి - సంపాదకుడు: డా॥ వెలగా వేంకటప్పయ్య
3) నవోదయం తెలుగు పాఠ్య పుస్తకం, ఇంటర్మీడియట్ - మొదటి సంవత్సరం తెలుగు అకాడమి హైదరాబాదు.

BHAVAVEENA
Vol. 21, Issue. 11, November 2024

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

# విజయం మనదే - నాటకం - కమ్యూనిస్టు బావజాలం

- డా॥. పురుషోత్తం గుంట, తెలుగు పరిశోధకులు, తమ్మినాయుడుపేట, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం.

నాటకం ఒక దృశ్య శ్రవ్య ప్రక్రియ ఇది ప్రేక్షకులను రంజింప చేస్తుంది. తెలుగులో తొలి నాటకం కోరాడ రామచంద్ర శాస్త్రి వ్రాసిన "మంజిరి మధుకరీయం" దీనితో ప్రారంభమైంది. తెలుగు నాటక రచన.

''అసలు నాటకానికి శక్తినిచ్చేది సంఘర్షణ. సంఘర్షణకు ప్రాణం పోసేది సమస్య. సమస్యలున్నప్పుడే సంఘం జీవచైతన్యంతో తొణిగిసలాడుతుంది. సమకాలీన సమాజంలో ఇప్పుడు రచయితకు, ప్రగతి దర్శించాలన్న ప్రగాఢైన కాంక్ష ఉంటుంది. కాబట్టే సంఘజీవ చైతన్యానికి సంబంధించిన సమస్యలకు అతడు స్పందిస్తాండు, ఆవేదన పడతాడు. ఆ ఆవేదనే సమాజానికి అందిస్తాడు.''

పి.వి.రమణ చెప్పిన పై మాటలు కంఠంనేని నారాయణరావు రచించిన "విజయం మనదే" అనే ఈ సాంఘీక నాటకానికి నూటికి నూరు పాలు వర్తిస్తుంది. ఆనాటి సమాజంలో సమస్యలను, వేదనలను రచయిత ఈ నాటకంలో ఏడు రంగాలలో చూపించారు. ఆ సమస్యలకు పరిష్కార మార్గంగా కమ్యూనిస్టు బావజాలాన్ని ఈ నాటకంలో సూచించారు. రచయిత కంఠంనేని నారాయణ రావు ధనస్వామ్య పెత్తందారి అనుకూల ప్రభుత్వాల అరచకాలు, దురాగతాలు ప్రజ వ్యతిరేక విధానాలను ఈ నాటకం "విజయం మనదే"లో చూపించారు. ఆ ప్రభుత్వాల పరిపాలనలో ప్రజలు అనుభవిస్తున్న బాధలు ప్రజాప్రతినధులు చేస్తున్న అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ నాటకంలో చూపించారు.

ఇటువంటి సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలంటే పెత్తందారి ప్రభుత్వాలు కూలిపోవాలంటే రాజకీయ మార్పు అవసరం అని గ్రహించి కమ్యూనిజమే ఆ వ్యవస్థలో లోపాలను పరిష్కరించగలరని సామాన్యులందరూ తెలుసుకొని ఒకే మాటపై నిలబడి, ఒకే బాటలో పయణించి కమ్యూనిస్టుల గెలుపుకై నడుం కట్టి ఏకమై విజయం మనదే అంటూ విజయానికి చేరువవుతున్న ఒక సమాజం యొక్క కథయే ఈ నాటకం. ఈ నాటకంలో బడుగు, బలహీన వర్గాల వారి బాధలను మధ్యతరగతి వారి సమస్యలను తెలియజేస్తు వారి సమస్యలకు కారణం అవినీతిపరులు మరియు భూ కబ్జాదారులు. వీళ్ళ ప్రవర్తన వలన మధ్య తరగతి ప్రజలను పేదలను మరింత పేదలుగా మారే సమయానికి వీరి నుండి విముక్తి కలిగించడానికి కమ్యూనిస్టులు చేసే ప్రయత్నమే ఈ "విజయం మనదే" నాటకం.

ఈ నాటకంలో రచయిత కంఠంనేని నారాయణరావు వివిధ పాత్రలను కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించడం జరిగినది. చక్రదర్ ఒక సంఘ సంస్కర్తగా, ఒక కమ్యూనిస్టు బావజాలం కలిగిన వ్యక్తిగా మొదటి నుండి చివరి వరకు కర్త, కర్మ, క్రియగా మొత్తం తానే బాధ్యత వహించి, ఈ సమాజంలో జరిగే అవినీతిని, అన్యాయాలను ఎదిరించి ధైర్యంగా నిలబడి ప్రజల్లో చైతన్యాన్ని తీసుకు రావడం జరిగింది.

శేఖర్ యధార్ధి వారిగా కాలేజీ విద్యార్ధిగా మంచి విద్యార్ధి పెడరేషన్ కార్యదర్శిగా ఉంటూ యువతకు మార్గదర్శిగా నిలుస్తాడు. సుశీలను ఒక టీచర్‌గా, మహిళ సంఘ కార్యకర్తగా ఉంటూ గ్రామల్లో సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేసి మహిళకు ఆదర్శ వంతురాలుగా నిలుస్తుంది.

శేషయ్య ఒక మధ్య తరగతి రైతుగా ఉండి గొప్పలకు పోయి ఉన్న చాలా ఆస్థిని అమ్ముకొని చివరకు తర తప్పును తాను తెలుసుకొని కమ్యూనిస్టు బావజాలలకు ప్రభావితుడై సభలు, సమావేశాలలో పాల్గొని ఉపన్యాసాలు విని వయోజన విద్య పాఠశాలలో విద్య నేర్చుకొని నిరక్షరాస్యత నుండి అక్షరాసుడుగా మారుతాడు. ఈ విధంగా తనతోటి వారికి ఆదర్శవంతుడుగా నిలుస్తాడు.

కమ్యూనిస్టు యొక్క సభలు, సమావేశాలకు వెళ్ళిన

నాగయ్య, సుబ్బడులాంటి వారు అక్కడ ఉపన్యాసాలు విని. కమ్యూనిజం కార్మికుల యొక్క జీవన సౌఖ్యాన్ని కోరుకుంటుందని గ్రహిస్తారు. ఈ విధంగా వారు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తారు.

కమ్యూనిస్టులు కూలీల కూలి పెరగాలని, కార్మికలోకం బాగుపడాలని, ప్రజలందరికీ సమన్యాయ పాలన అందించాలని ఆశిస్తూ వాళ్ళు ప్రజల్లోకి వెళ్లి సమాజంలో జరుగుతున్న దోపిడి విధానం ప్రజలకు తెలిపి, ప్రజలందరినీ ఒకే తాటిపైకి తెచ్చి అందరం కలిసి పోరాడితే "విజయం మనదే అనే భావం ఈ "విజయం మనదే" నాటకంలో రచయిత  తెలియజేసాడు. ఈ నాటకంలో సుశీల అనే మహిళపై అరచకాలు జరుగుతుండటంతో ఆమె బరించలేక చివరకు ఆత్మహత్య వరకు వెళ్ళి, చక్రదర్ ప్రేరణ నుంచి ఆమె మహిళా సంఘు నాయకురాలై తనలాంటి మహిళలతోపాటు అనేక మంది మహిళలకు మార్గదర్శికరాలుగా నిలిచింది. సుశీల, నాగయ్య, సుబ్బారావులు కలిసి ఈ విధంగా నినాదిస్తారు.

ప్రజాసంఘాలు వర్ధిల్లాలి
ప్రజాకంటకుల  రాజ్యం నశించాలి
దోపిడీ విధానం అంతరించాలి
సోషలిజం స్థాపించాలి
ప్రజాస్వామ్యం నెలకొల్పాలి.

స్త్రీలు విద్యావంతులవ్వాలని, మహిళా సంఘాలు ఏర్పడలాని, ఈ మహిళా సంఘాలు, సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి మహిళలను చైతన్యవంతులను చేయాలని సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై పోరాడాలని చక్రదర్ సూచించారు. శేఖర్ లాంటి విద్యార్థులు చక్రదర్ ప్రేరణచే ఉన్నతంగా చదువుకొని విద్యార్థి సంఘాల నాయకుడుగా ఉంటూ యువజన సంఘాలను కూడా స్థాపించి ఎందరో యువకులకు మార్గదర్శికంగా నిలుస్తాడు. కమ్యూనిస్టు బావజాలం గల చక్రదర్ శేఖర్, సుశీల వీళ్ళు. ఈ సమాజానికి చీడ పురుగైన కాంతారావు వంటి నాయకుల పరిపాలన పోవాలని ఈ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేదని ఎక్కడ చూసిన దౌర్జన్య, అవినీతి, దొంగ రవాణా వీటితో ప్రజలు నానా అవస్థలు గురికావటం. రైతులకు సరియైన సమయంలో ఎరువు దొరకకపోవడం జరుగుతుంది.

ఇటువంటి అక్రమాలకు పాలపడిన కాంతారావు వంటి నాయకులు తిరిగి కమ్యూనిస్టులపై దాడి చేయడం మొదలుపెడతారు. చివరకు కమ్యూనిస్టుల పాలన వస్తే రైతులకు కూలీ ఉండదని, అంటే కమ్యూనిస్టులు రైతుల భూమిని పంచిపెట్టేస్తారనే తప్పుడు సమాచారం ప్రజల్లోకి ప్రచారం చేస్తారు. ఈ తప్పుడు సమాచారమునకు దీటుగా చక్రదర్ సమాదానం ఇలా చెబుతాడు. మేము ఏ ఒక్కరి పొలం పంచమని చెప్పడం లేదు. అది అసలు పరిష్కారం మార్గం కాదు. దేశి వ్యాప్తంగానే వ్యవసాయ సంబంధాలు మార్పులు రావాలి. అట్టడుగు జీవన స్థాయి పెరగాలన్న, ఆహార స్వయం సంవృద్ధి సాధించాలన్న, పరిశ్రమల అభివృద్ధి కావాలన్న భూ సమస్య కీలకాంశం. అది పరిష్కరించనదే దేశం ఒక్కడుగు ముందుకు పోదు. ఇది దేశిదేశాల చరిత్రలు చాటి చెబుతున్న విషయం. ఈ విషయాన్ని గాంధీజి, కాంగ్రేస్ పార్టీ కూడా అంగీకరించిందే. అంటేకాని ఏ ఒక్కరి పొలం పంచినంత మాత్రాన జరిగేదేమి లేదు. అలా కమ్యూనిజం చెప్పదు. అనే విషయాన్ని చక్రదర్ చక్కగా తెలియజేసారు. ఈ నాటకంలో కమ్యూనిస్టు బావజాలాన్ని వివిధ సన్నివేశాలలో చక్రదర్ పాత్రతో ఈ విధంగా తెలిజేసారు.

1. సంపద సృష్టిస్తున కష్టజీవులు పార పనులున్నప్పుడు పార పనులు చేసి, నాట్లు వేసి, కోతలప్పుడు కోతలు కోసి, కుప్పలు వేసి, నూర్చి పంటలు పండిస్తున్నారు. అలాగే ప్యాక్టీరిల్లో అరణ్యాల్లో, గనులలో ఇంకా ఎన్నెన్నో చోట్ల చమటోడ్చే శ్రామిక వర్గం కూటికి కటకటలాడుతుంటే ఆ కరువు పోవడానికి అందరం కలిసికట్టుగా నిలబడి ఈ న్యాయమైన హక్కును సాధించుటకు కమ్యూనిజం ప్రయత్నిస్తుంది.
2. కమ్యూనిస్టు సిద్ధాంతాలు అమలు చేస్తున్న దేశాలలో దోచుకొనేవాళ్ళు-దోచుకోబడేవాళ్ళు, పీడించేవాళ్ళు

-పీడింపబడేవాళ్ళు, మోసగించేవాళ్ళు- మోస గింపబడేవాళ్ళు లేకుండా కూడు-గుడ్డ, విద్య - వైద్యం, ఇల్లు-వాకలి కలిగి సుఖ జీవనాన్ని గడుపు తున్నారు.

3. అమెరికాలో ఉన్న చికాగో పట్నంలోని కార్మికులు రోజుకి 8 గంటలు పని నిర్ణయించమని ప్రభుత్వాన్ని కోరితే దానికి ప్రభుత్వం ఇష్టపడలేదు. అప్పుడు న్యాయమైన హక్కు కొరకు కార్మికులు సమ్మె చేస్తే మే నెల 1వ తేదినాడు ప్రభుత్వం కార్మికులను తుపాకి గుండ్లకు గురిచేసింది. ఆ మే 1వ తేదీనే "మేడే" పేరుతో ఈ నాటికీ ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నాము.

4. అన్యాయాలను అరికట్టడం, న్యాయం, ధర్మం, నీతి, కర్తవ్యం ఈ గురుతర బాధ్యతను నెరవేర్చ పూను కున్నది ఈ కమ్యూనిజం. కత్తి,సుత్తి గుర్తు కలిగి రక్తం రంగుతో ఉన్న ఈ జండా కష్ట జీవుల ప్రతిబింబం.

5. రైతు సంఘం పన్నుల భారాన్ని తగ్గించాలని, ఎరువులు కంట్రోలు రేటికి సకాలంలో రైతులకు అందేటట్లు చేయాలని, సహకార బ్యాంకుల్లో డబ్బు సన్నకారు రైతులకు, పేదవాళ్ళకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని ఈ కమ్యూనిజం ఆందోళన చేస్తుంది.

6. విద్యా బిల్లు, భూ సంస్కరణ బిల్లు, కౌలుదారు రక్షణ బిల్లు మొదట ప్రస్తావించింది కమ్యూనిజమె. ఏడు లక్షల ఎకరాల బంజర పొలమును, పొలం లేని పేద ప్రజలకు పంచిపెట్టింది కూడా ఈ కమ్యూనిజమే.

7. రష్యన్ ప్రఖ్యాత రచయిత గోర్కి వ్రాసిన "అమ్మ" నవల, ఈ నవలలోని అమ్మ నిరకుంశవాదుల పరిపాలనలో నలిగిపోతున్న దేశం కోసం ప్రజలు కోసం తన సర్వస్వం త్యాగం చేసిన వీర వనిత జీవిత చరిత్రను మహిళలందరూ చదవవలసిన పుస్తకంగా చక్రదర్ సూచించారు.

ఈ విధంగా వివిధ దేశాలలో కమ్యూనిస్టు నాయ కులు చేసిన పోరాటాలు ఆయా దేశాల ప్రగతికి కార్మికుల అభ్యున్నతికి ఏలా తొడ్పాడ్డాయో ఈ "విజయం మనదే" నాటకం సంక్షిప్తంగా తెలియజేసింది. ఆనాటి జమాజంలో పదవిని అడ్డుపెట్టుకుని స్వార్ధ పూరిత అవినీతిమయ రాజకీయాలు నడిపే నాయకులను ఎదిరించే శక్తిగా సాధారణ ప్రజానికాన్ని కమ్యూనిస్టు బావజాలనతో ఏకం చేసి పోరాటం వైపు నడిపించి విజయనాకి చేరువ చేసింది ఈ "విజయం మనదే" నాటకం.

**పాదసూచిక - 1 :**

1. తెలుగు సాంఘీక నాటకం-పరిణామ వికాసం - పి.వి.రమణ
జవం జీవం కోల్పోతున్న సాంఘిక నాటకం అనే వ్యాసంలో 1వ పేజి

**ఉపయుక్త గ్రంధాలు :**

1. "విజయం మనదే" నాటకం - కంఠంనేని నారాయణరావు
2. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు - వి.సిమ్మన్న
3. తెలుగు సాంఘీక నాటకం - పరిణామ వికాసం - డా॥ పి.వి.రమణ
4. ఆధునిక తెలుగు నాటకం - సాహిత్యం-ప్రయోగాలు - సం. ఆచార్య శరత్ జోత్స్నా రాణి.

★★★

# తెలుగు జానపదుల వైద్య విధానం

- *గంటెపోగు రత్నకుమారి,* పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప.

జనపదాలలో నివసించే వాళ్ళు జానపదులని వారికి సంబంధించిన విజ్ఞాన సంపదను జానపద విజ్ఞానం అని అంటారు. జానపదుల ప్రధాన వృత్తి వ్యవసాయం. దాదాపుగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే జానపదులందరు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. కొండలు, కోనలు, చెట్లు చేమలు, పుట్టలు గుట్టలు అడవులలో నిరంతరం సంచారం చేస్తూ ఆయా ప్రాంతాలల్లో ఉండే చెట్టు, ఆకు, పువ్వు, కాయతో, వేర్లతో కలిగే ఉపయోగాలను గురించి తెలుసుకొని ఏ మూలికను ఎలా ఉపయోగించుకోవాలి అనే విషయాలను తమ అనుభవాల ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ అనుభవాలు ఏ ఒక వ్యక్తికి గానీ, కులానికి గానీ, ప్రాంతానికి గానీ పరిమితమైనవి కావు. ప్రస్తుతం మన పూర్వికుల నుండి మౌఖికంగా మనకు సంక్రమిస్తూ వస్తుంది.

ప్రాచీన కాలంలోనే ఉపవేదాలలో ఒకటైన ఆయుర్వేదంలో వైద్యపరమైన విషయాలు ఎన్నో చెప్పబడ్డాయి. జానపద వైద్యం అతి పురాతనమైనది. ప్రకృతే మొట్టమొదటి ఔషధశాల అని చెప్పవచ్చు. అయితే ఆదిమానవుడు వివిధ రోగాల నుండి తన ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడానికి మొక్కలపైనే ఆధారపడ్డాడు. ఇలా జానపదులు ఏ ప్రాంతంలో ఉన్న వాళ్ళు ఆ ప్రాంతంలో లభించే మొక్కల ద్వారా కషాయాలు, పైపూతలను అనారోగ్య సమయంలో ఉపయోగించుకోవడం వల్ల అవి రోగాలను నయం చేస్తాయని జానపదుల నమ్మకం.

ఆంధ్రదేశం మూలికలకు పుట్టినిల్లు వంటిది. అడవులు విస్తారంగా ఉన్నందువల్ల అటవి సంపదకు ఆంధ్రదేశంలో ఎలాంటి లోటు లేదు. అడవి ప్రాంతాలలో నివసించే జానపదులు ఎటువంటి చదువు, ప్రజ్ఞా పాండిత్యాలు లేకపోయిన ఏ వస్తువును ఏ వైద్యానికి ఎలా ఉపయోగించుకోవాలి అనే విషయాలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు బాగా తెలుసు. అక్కడక్కడా మనం గమనించినప్పుడు వీధుల్లో మూలికలను అమ్ముకుంటూ ఏ మూలిక ఏ వ్యాధిని నయం చేస్తుంది వాటి ఉపయోగాలను గురించి చెపుతుంటారు. ఉదాహరణకు అజీర్ణ సమస్యతో బాధపడే వారికి 'వెంపలి చెట్టు' వేరుని నలగగొట్టి ఆ రసాన్ని నీళ్ళల్లో కలిపి తాగించిన వెంటనే జీర్ణమై ఆకలి కలిగేల చేస్తుంది.

జానపదుల నుండి మనకు సంక్రమించిన వైద్యాలను మన నిత్య జీవితంలో చూస్తున్నాం. ఇవి చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి, అందుబాటులో ఉండేవి.

జానపద వైద్యానికి నాటువైద్యం అని పేరు. అక్షర జ్ఞానంలేని పల్లెల్లో నివసించే ప్రజలు ఎలాంటి శాస్త్రీయమైన పరిజ్ఞానం లేకుండా కేవలం వారి అనుభవాల ద్వారా తెలుసుకున్న పద్ధతులతో రోగనివారణ చేయడాన్ని నాటువైద్యం అని అంటారు.

ఒకప్పుడు మారుమూల పల్లెల్లో నివసించే వారికి సరైన వైద్య సౌకర్యాలు ఉండేవి కావు. ఎండకు, వానకు, చెట్లల్లో, రాళ్లల్లో సంచరించే జానపదులు ఎన్నో సమస్యలు ఎదుర్కొనేవారు. అలాంటి సందర్భంలో తమకు అందుబాటులో ఉండే ప్రకృతి సిద్ధమైన వస్తువులతో ఎలాంటి వ్యయ ప్రయాసలు లేకుండా నాటువైద్యం ఉపయోగపడింది. ప్రస్తుత కాలంలో మెరుగైన వైద్య సౌకర్యాలు ఉన్నప్పటికీ నాటువైద్యం వాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కానీ ఇంగ్లీషు మందులు అందుబాటులోకి వచ్చాక చాలా మంది నాటువైద్యం వాడటం తక్కువైంది. అయినా కూడా 'కామెర్లు' వంటి జబ్బులు వచ్చినప్పుడు చదువుకున్నటువంటి వారు కూడా నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు.

జానపద వైద్యం గురించి ప్రతి ఒక్కరికి కొంత అవగాహన ఉన్నప్పటికి అందరిని నాటువైద్యులు అని పిలువరు. నాటువైద్యంలో హస్తవాసి తిరిగినవారు ఊరికి

ఒక్కరు లేదా ఇద్దరు ఉంటారు. వారిని నాటువైద్యులుగా గుర్తిస్తారు. చిన్న చిన్న వైద్యానికి లొంగని జబ్బుల్ని నయం చేయడానికి నాటువైద్యుణ్ణి ఆశ్రయిస్తారు. ఇలా నాటువైద్యం చేసే వారు ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాల్లో వారి వైద్యం ద్వారా ప్రసిద్ధి పొందారు.

## చిట్కా వైద్యం ద్వారా :

అప్పుడప్పుడు వచ్చే చిన్న చిన్న అనారోగ్య సమస్యల్లో తలనొప్పి, జలుబు, జ్వరం, కడుపు నొప్పి, కాళ్ళనొప్పులు, కీళ్ళ నొప్పులు మొదలైన సమస్యలకు హాస్పిటళ్ళకు వెళ్ళి డాక్టర్ దగ్గర చూపించుకునే అవసరం లేకుండా మన ఇంట్లో ఉండే అమ్మమ్మలు, అమ్మలు, తెలిసిన వారి ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా మనకు అందుబాటులో లభించే వస్తువులతో చేసే చికిత్సను చిట్కా వైద్యం అంటారు. ఇది ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరికి అందుబాటులో ఉంటుంది.

నిరంతరం మనం తీసుకునే ఆహార పదార్థాలలో వంటకు ఉపయోగించే ధనియాలు, మిరియాలు, వాము, జీలకర్ర, బెల్లం, చక్కెర, అల్లం, ఏలకులు, పసుపు, మెంతులు మొదలైన మసాల దినుసులను కేవలం వంటకు మాత్రమే కాకుండా వైద్యానికి కూడా ఉప యోగించుకోవచ్చు. వాటితోపాటు ఆవుపాలు, నూనె, నెయ్యి, వెన్న, నిమ్మకాయ మొదలైన కూరగాయలు, పండ్లు అన్ని కూడా తాత్కాలిక రోగాల నుంచి విముక్తి కలిగించడంలో ఉపయోగపడుతున్నాయి. ప్రతీ చిన్న రోగానికి హాస్పిటల్‌కి పరుగెత్తాల్సిన అవసరం లేకుండా ఇంట్లోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యం చేసు కోవచ్చు. ఈ వైద్యం చేసుకోవడానికి పెద్ద పెద్ద చదువులు, తెలివితేటలు శాస్త్రీయమైన పాండిత్యం అవసరం లేదు. అందరికి అందుబాటులో ఉండే చిట్కా వైద్యం, జానపదులు గ్రామీణ ప్రాంతాలలో ఉండేవారు వైద్యు లను వెతుక్కుంటూ వెళ్ళి వేలకు వేలు డబ్బు ఖర్చు పెట్టవలసిన పనిలేకుండా సొంతంగా వైద్యం చేసు కునేందుకు చిట్కా వైద్యం ఉపయుక్తంగా ఉంటుంది. గోరుతో పొయ్యేదానికి గొడ్డలి తీసుకున్నట్లు కాకుండా నైపుణ్యం ఉన్నవారు ఎంతో నేర్పుగా చేసుకోవడానికి సులభంగా ఉండే విధంగా చిట్కా వైద్యం ఉపయోగ పడుతూ ఉంది. ప్రతీ రోగానికి అనేకమైన చిట్కాలను మనం చూస్తున్నాము. ఉదాహరణకు కొన్ని చిట్కాలను పరిశీలిద్దాం.

### అజీర్ణం :

సాధారణంగా ప్రతీ ఒక్కరికి వచ్చే సమస్య ఇది. వివిధ కారణాలవల్ల అజీర్ణ సమస్యతో బాధపడుతుంటాము. అలాంటి సమయంలో ఒక గ్లాసు నిమ్మరసం తాగాలి. చిటికెడు ఉప్పు వేడినీటిలో వేసుకొని తాగినా, అరటిపండు తిన్నా, వామును పొడిచేసుకొని నీటిలో కలుపుకొని తాగిన లేదా కొన్ని బియ్యం నమిలి మింగినా బాగా జీర్ణమై ఆకలి కలిగేల చేస్తాయి. కాబట్టి ప్రతిరోజూ మనకు అందు బాటులో ఉండే వస్తువులను ఉపయోగించుకొని అజీర్ణ సమస్యను నివారించుకోవచ్చు.

### తేలుకాటు :

తేలు కుట్టిన చోట కొద్దిగా చక్కెర వేసి కట్టు కట్టాలి. లేదంటే కుంకుడు కాయ, వక్కకాల్చి కాటుపైన పెట్టడం వల్ల నొప్పి తగ్గిపోతుంది. లేదా తేలు కుట్టగానే బెల్లం, ఉల్లిగడ్డ కలిపి నమిలి మింగడం వల్ల కూడా నయమై పోతుంది.

### కోరింత దగ్గు :

ఎంద్రకాయల్ని దంచి ఆ రసం తాగాలి. లేదంటే కానుగకాయను మెడకు కడతారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఈ వైద్యం కనబడుతుంది.

### పులిపిర్లు :

జీలకర్ర నూరి పెడితే పులిపిర్లు పోతాయి. నీరుసున్నం, అల్లం సమానంగా అరగదీసి పులిపిర్లు ఉన్నచోట రాయడం వల్ల పులిపిర్లు ఊడిపోతాయి.

### మూర్ఛ వ్యాధి :

మూర్ఛ రోగులకు నువ్వుల నూనెను పాదాలకు రోజు బాగా మర్ధన చేయడం వల్ల ఈ సమస్య తగ్గుతుంది. అలాకాకుండ ముక్కులో రెండు చుక్కల ఉల్లిపాయ రసాన్ని వేయడం ద్వారా మూర్ఛపోయిన వ్యక్తి చాలా తొందరగా తేరుకుంటాడు. లేదా కుంకుడు పండ్ల రసాన్ని

5, 6 చుక్కలు నోట్లో వేసినా కూడా ఈ వ్యాధికి గురైన వ్యక్తి తొందరగా కోలుకునే అవకాశం ఉంది.

### గొంతు నొప్పి :

కొత్త సున్నం గొంతు కింది భాగంలో పూయాలి. సున్నం మునగాకు రసం కలిపి గొంతుకు పూసినా నొప్పి పోతుంది. వేడి నీటిలో ఉప్పువేసి గొంతులో వేసుకొని బయటకి ఉమ్మేయాలి.

### చెవి నొప్పి :

ఆముదంలో వెల్లుల్లి పాయలు వేసి కాచి చల్లార్చి నులివెచ్చగా ఉన్నప్పుడు చెవిలో మూడు చుక్కలు వేయాలి. నువ్వుల నూనెలో హారతి కర్పూరం వేసి చెవిలో పోయాలి లేదా తులసిరసం చెవిలో పోయాలి. వావింటాకు, తెల్లగడ్డ కలిపి పసరు చెవిలో వేసినా చెవినొప్పి తగ్గుతుంది.

### తలనొప్పి :

శొంఠి కణతలకు రాసుకోవాలి. వేడివల్ల వచ్చిన తల నొప్పికి మల్లెపూలు, ఆముదపు ఆకులు తలకు కట్టాలి. శీతాకాలమైతే పారుడు మట్టిని తలకు పూయడం వల్ల నొప్పి తగ్గిపోతుంది. పది మిరియాలు మెత్తగా నూరి వేడిచేసి నుదిటిపై పట్టు వేసుకోవాలి.

### నోటిపూత :

జామ ఆకుల రసం కానీ, కషాయం కానీ నోట్లో వేసుకొని పుక్కిలించాలి. ఎండు కొబ్బరి, గసాలు నమిలి బుగ్గలో ఉంచుకోవాలి లేదా దానిమ్మ పిందెలు చాలసేపు నమిలి ఉమ్మేయాలి.

### మొలలు :

ఉత్తరేణి వేరును బియ్యం కడిగిన నీటిలో వేసి అందులో తేనె కలిపి కొద్ది రోజులు వరుసగా తీసుకోవడం వల్ల కొంత ఫలితం ఉంటుంది. దానిమ్మ చెట్టు బెరడుతో కషాయం కాచి తాగితే రక్తం పడడం తగ్గుతుంది. ఉల్లిపాయ కూర తింటే మొలల రోగం అంతరిస్తుంది.

### వడదెబ్బ :

వడదెబ్బ తగిలిన వ్యక్తికి ఉల్లిగడ్డ రసం తాగించాలి. లేదా ఉల్లిగడ్డ వాసన చూపించిన సరిపోతుంది.

### మోకాళ్ళ నొప్పులు :

మోకాళ్ళ నొప్పులు ఉన్నవాళ్ళు ప్రతిరోజు వేపనూనెతో మర్దన చేయడం వల్ల మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. శొంఠిని కొద్దిగా వేడి చేసి భోజన సమయంలో నేతితో కలిపి తినాలి.

### మంత్రవైద్యం లేదా భూతవైద్యం :

మంత్రం అనేది ప్రధానంగా శబ్దశక్తికి సంబంధించినది. మంత్ర శక్తితో దేనైనా సాధించవచ్చన్ని జానపదుల నమ్మకం. మంత్రాలకు చిత్తశుద్ధి అనేది చాలా అవసరం. కేవలం బట్టీ పట్టి నేర్చుకున్నంత మాత్రాన మంత్రాలు పని చేయవు. ప్రశాంతంగా మనస్సు కేంద్రీకరించి ఏదైన మాట అన్నప్పుడు అది తప్పకుండా జరుగుతుందని వీరి నమ్మకం.

ఏదైన సమస్యకు, రోగాలకు గురైనప్పుడు జానపదులు ఊహించే కారణాలు వివిధ రకాలుగా ఉంటాయి. దుష్టవక్తులు ఆవహించడంవల్ల రోగాలు వస్తాయని జానపదుల నమ్మకం. వైద్యం ద్వారా తగ్గిపోని కొన్ని రోగాలను మంత్ర తంత్రాలతో నయం చేయడానికి ప్రయత్నిస్తారు. రోగం వికటించిన సందర్భంలో చేతబడి చేయడంవల్ల ఇలా జరిగి ఉంటుందని భావిస్తారు. మంత్ర వైద్యానికి సంబంధించిన పలు రకాల వైద్య విధానాలు చూస్తుంటాము. చిన్న పిల్లలు పోరుపెట్టినా, నిద్రలో ఉలిక్కి పడినా, పాలు తాగకపోయినా, దిష్టి తగిలినా, విభూదిని మంత్రించి ఇస్తారు.

ఇలా జానపదులు ప్రకృతిలో లభించే రకరకాల వస్తువులను సేకరించుకొని వాటిలోని ఔషధ గుణాలను కనుగొన్నారు. ఈ విద్య కొంత మందికే సంక్రమిస్తుంది. ప్రతీ పల్లెలోనూ ఇలాంటి వైద్యులు ఉంటారు. వీరికి తెలిసిన మూలికల రహస్యాలను ఇతరులకు చెప్పరు. ఒకవేళ అలా చెప్పడం వల్లా ఔషధ గుణం తగ్గిపోయి ఆ మందు పనిచేయదని వారి నమ్మకం.

నేటి ఆధునిక కాలంలో వైద్యశాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందినా కూడా నేటికీ కొన్ని రోగాలను నివారించు

భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

కోవడానికి కొందరు జానపదవైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. తరతరాలుగా వస్తున్న జానపద వైద్యాన్ని తరువాత తరాల వారికి కూడా అందిస్తూ ప్రకృతిని కాపాడుకుంటు అడవుల వల్ల మానవాళికి కలిగే ప్రయోజనాలను తెలియ జేయడంలో జానపదులు అనుసరించిన వైద్య విధానాలను గురించి పరిశోధనలు జరగాలి. కనుమరుగై పోతున్న జానపద విజ్ఞాన సంపదను పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని భావిస్తున్నాను.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగునాట జానపద వైద్య విధానాలు - డా॥ ఎం.కె. దేవకి
2. ఆంధ్రుల సాంఘిక చరిత్ర - సువరం ప్రతాపరెడ్డి
3. ఆంధ్రుల జానపద విజ్ఞానం - ఆర్.వి.ఎస్. సుందరం

★★★

# విభిన్న సృజన సాహిత్య ధోరణులు – సుజనా దేవి

– పర్లపల్లి శ్రీశైలం, పరిశోధకులు, తెలుగు విభాగం కాకతీయ విశ్వవిద్యాలయం.

తెలుగుకు సుసంపమైన మౌఖిక, లిఖిత సాహిత్య సంప్రదాయం ఉంది. హితేన సహితం సాహిత్యం" అంటే మేలును చేకూర్చేది సాహిత్యం అని అర్థం. భాషా పరిణామాన్ని తెలియజెప్పేదే కాకుండా సంస్కృతికి అద్భుతమైన లిఖితాధారం సాహిత్యం. మానవుణ్ణి పశుత్వం నుండి పరమేశ్వరత్వం వైపుకి నడిపించే సాధనం కుడా సాహిత్యమే. ఇది మనిషిని మనిషిలాగా తీర్చిదిద్దుతుంది. అనాగరికంగా ఉన్న మానవుడు ఆలోచన విచక్షణ తెలిసినప్పటినుండి ఊహానుసారంగా జీవించడం ప్రారంభమైంది. అప్పటి నుంచి నిర్మాణం చేయడం ప్రారంభించాడు. అలా ప్రస్తుత ఆధునిక జీవితంలో మనుషులు అందిపుచ్చుకున్న ప్రతిదీ మానవ నిర్మాణమే. అలాగే మానవుడు ఈ భాషను తన భావననూ వ్యక్తీకరించడానికి నిర్మించుకున్న అద్భుతమైన సాధనం. ఎప్పుడైతే మానవుడు నిర్మించుకున్నాడో తన ఊహలకు అనుగుణమైన వ్యక్తీకరణకు ఆ భాషను ఉపయోగించడం ప్రారంభించాడు. ప్రస్తుతం భారతీయ భాషల్లో వెలువడుతున్న అనేక రకాల సాహిత్యం భాష ఆధారితం గానే కొనసాగుతుంది. అలా భారతీయ సాహిత్యంలో వచ్చినటువంటి అనేక ప్రక్రియలు తెలుగు సాహితీవేత్తలు అందిపుచ్చుకొని రచనలను కొనసాగిస్తున్నారు.

## ఆధునిక సాహిత్యం – ప్రయోజనాలు :

ఆధునిక కాలంలో ఎన్నో ధోరణులతో వైవిధ్యంగా తెలుగు సాహిత్యం విస్తృతి పొందింది. పాశ్చాత్య విద్యా విధానం, ధోరణుల్ని విస్తృతిని పొందింది. ముద్రణ వ్యవస్థ అభివృద్ధి చెందడం వల్ల తెలుగు సాహిత్య రచనలో వేగం పెరిగింది. పాశ్చాత్య పాలన, ఆంగ్ల భాషా ప్రభావం, అచ్చు యంత్రం రావడం వంటి అనేక కారణాలు తెలుగులో ఆధునిక సాహిత్యం రావాడానికి కారణం అయింది. ఆధునిక కాలంలో అనేక సాహిత్య పక్రియలు పుట్టాయి. అనేక వాదాలు, ధోరణులు వచ్చాయి. సాహిత్యోద్యమాలు అనేకం పరిఢవిల్లాయి. ఇలా ఆధునిక కవిత్వంలో అనేక వైరుధ్య, వైవిధ్యాలు చోటు చేసు కున్నాయి. ప్రస్తుతం తెలుగులో వచన సాహిత్యం ఎక్కువగా వస్తోంది.అందువల్ల చాలావరకు సాహిత్యం ప్రజలను ఆకర్షిస్తుంది.మానవ జీవన మనుగడపై ఎక్కువ సాహిత్య ప్రభావం వుండటం వల్ల అనేక ప్రయోజనాలను మనం చూడవచ్చు.

## సాంస్కృతిక అవగాహన :

సాహిత్యం పాఠకులకు విభిన్న సంస్కృతులు, దృక్కోణాలు మరియు చారిత్రక సందర్భాలను బహిర్గతం చేస్తుంది మరియు అవగాహనను పెంపొందిస్తుంది.

## క్రిటికల్ థింకింగ్ :

సంక్లిష్టమైన కథనాలు మరియు ఇతివృత్తాలతో నిమగ్నమవ్వడం పాఠకులకు వివిధ దృక్కోణాలను విశ్లేషించడానికి, అర్థం చేసుకోవడానికి మరియు విమర్శించడానికి ప్రోత్సహిస్తుంది.

## భాషా నైపుణ్యాలు :

సాహిత్యం చదవడం వల్ల పదజాలం, గ్రహణశక్తి మరియు వ్రాత నైపుణ్యాలు మెరుగుపడతాయి, మెరుగైన కమ్యూనికేషన్‌కు దోహదపడుతుంది.

## ఎమోషనల్ కనెక్షన్ :

సాహిత్యం బలమైన భావోద్వేగాలను రేకెత్తిస్తుంది, పాఠకులకు వారి భావాలను మరియు అనుభవాలను సాపేక్ష పాత్రలు మరియు కథల ద్వారా ప్రాసెస్ చేయడంలో సహాయపడుతుంది.

## ఊహ మరియు సృజనాత్మకత :

విభిన్న కథనాలను బహిర్గతం చేయడం సృజనాత్మకతను ప్రేరేపిస్తుంది, ఆలోచించడానికి మరియు కొత్త ఆలోచనలను అన్వేషించడానికి ప్రోత్సహిస్తుంది.

### నైతిక మరియు నైతిక ప్రతిబింబం :

అనేక సాహిత్య రచనలు నైతిక సందిగ్ధతలను అన్వేషిస్తాయి, పాఠకులకు వారి విలువలు మరియు నమ్మకాలను ప్రతిబింబించేలా చేస్తాయి.

### వినోదం :

సాహిత్యం ఆనందాన్ని మరియు పలాయనవాదాన్ని అందిస్తుంది, పాఠకులు వివిధ ప్రపంచాలు మరియు సాహసాలలో మునిగిపోయేలా చేస్తుంది.

### సృజన సాహిత్య ప్రక్రియలు - సుజనా దేవి :

ఆధునిక సాహిత్యంలో కాల్పనికోద్యమం, అస్తిత్వ వాదం, ప్రతీకవాదం, అధివాస్తవికలో, భావచిత్రవాదం, డాడాయిజం, చైతన్య స్రవంతి, మానవతావాదం, వ్యక్తివాదం, మార్క్సిజం, హేతువాద ప్రభావాలతో సాహిత్యం వచ్చింది. వీటి తర్వాత స్త్రీవాదం, దళితవాదం, మైనారితీవాదం, బహుజనవాదం, ప్రాంతీయవాదం నేపథ్యంలోంచి సాహిత్యం వచ్చింది. వచన కవితలో మినీ కవిత, హైకూ, గజల్, నానీలు, వంటి అనేక ప్రక్రియలు వచ్చాయి. ఆధునికసాహిత్యంలో ప్రగతిశీల భావాలు ఉండాలనేది ఒక అంశంగా ముందుకొచ్చింది. దాంతో వాస్తవికత, సాంఘిక సమస్యలు, సమకాలీన సమాజం వర్తమానతెలుగు సాహిత్యాన్ని అత్యధిక భాగం ఆవరించుకుంది.

ఇలా కాలంతో పాటుగా వస్తున్న మార్పుల్ని ఇముడ్చు కుంటూనే విస్తృత రచనలు చేస్తున్న రచయిత్రినామాని సుజనా దేవి. మానవతవాదం నిండుగా కనిపించే పున్నమి వెన్నెలలాంటి అనేకమైన రచనలను సుజనా దేవి గారు చేయడం జరిగింది. ఓ కవితలోని అర్థాన్ని చూసినట్లయితే "ఆత్మహత్యలతో మట్టిలో మాయమవుతుంటే భావి తరానికి మట్టిని ప్రేమించమని చెప్పే వాళ్ళు ఎవరు?"అన్న ఆమె ప్రశ్నహృదయాంతరాలన్నీ చీల్చుకుని వచ్చిన అరుదైన ప్రశ్న.దీనితో వర్తమాన సాహిత్య రంగంలో సుజనా దేవి ఆలోచనలు చాల పదునైనవి అని అర్థం అవుతుంది. ఈమె తన సాహిత్య ప్రయాణంలో కొనసాగించిన ప్రత్యేక పక్రియాలను చూస్తే కవిత్వం, కథ, నవల ఇలా మనకు వివిద రూపాలలో కన్పిస్తాయి.

### కవిత్వం :

సుజనా దేవి గారు జీవితాన్ని అర్థం చేసుకోవడానికి, అర్థమైనదాన్ని నలుగురితో కళాత్మకంగా పంచుకోవడానికి కవిత్వ మార్గాన్ని ఎంచుకున్నారు. ఎంతోమంది నుంచి పరిసరాల నుంచి స్వీకరించి విషయాలనే కవిత్వంగా రాయగలుగుతున్నారు. కవిత్వాన్ని మొదలుపెట్టిన కొద్ది కాలానికే కవిత్వా రచన అనేది ఒక బాధ్యతగా స్వీకరిం చారు. బాధ్యతతో పనిచేస్తున్న రైతులు, కార్మికులు, తల్లులు తండ్రులు ప్రచారాన్ని కోరుకోవడం లేదు కదా మరి కవి మాత్రం ప్రచారాన్ని ఆర్భాటాన్ని ఎందుకు కోరుకోవాలి? ఇక్కడ సుజనా దేవి గారి కవితల్ని చూసి నట్లయితే తన కవితల ద్వారా ఆ పాత్రలని ప్రచారం చేస్తున్నారు. అంటే వారి యొక్క బాధ్యతల్ని తెలియ చెప్తున్నారు. అలాంటి ఎన్నో కవితలతో ఎదలయలో, హృదయ నేత్రం అనే సంపుటాలను తీసుకువచ్చారు. అందులోని కవితలను చూసుకున్నట్లయితే నాన్న అనే కవితలో..

"చిరాకుతో ఏడ్చిన వేళ
బొమ్మలతో అలరించినావు
పని విసుగులో అమ్మ కోప్పడిన వేళ
దగ్గరకు తీసుకుని లాలించినావు" ( పుట 23)

నేటి సమాజంలో తండ్రి యొక్క బాధ్యతని తను చూపిస్తున్న పరోక్ష ప్రేమని పిల్లలు అర్థం చేసుకోవడం అనే విషయం కనుమరుగైపోతుంది. ఎక్కడో నూటికో కోటికో వెతికితే తప్ప తండ్రిని అర్థం చేసుకున్న పిల్లలు కనిపించరు. మరో కవిత "సమ్మోహనం"

"నవ్వులో పరిమళం నడతలోని అమృతత్వం
ఏదో గమ్మత్తు ఉందినీలో నీ ధ్యాసలో నిరంతరం
తడిసి అనుక్షణం తలపోస్తూ ఆరాధించే
అమాయక జీవిని కలల్లో కదులుతావు
ప్రతికదలికలో మెదులుతావు" (హృ . నే. పుట 44)

ఒక మనిషిని ప్రేమిస్తున్నాము అంటే ఆ మనషిలో ఏదో ప్రత్యేకత ఉన్నట్లే. ఆ ప్రత్యేకత ప్రేమించిన వారికి మాత్రమే కనబడుతుంది. ఆ రహస్యం ఏమిటో ఎవరో చెప్పలేరు. అది అనుభవిస్తున్న వారికి కూడా అంత

స్పష్టంగా తెలియదు. ఇది ప్రేమ యొక్క మహాత్యం అని చెప్పుకోవచ్చు.ఇలాంటి ఎన్నో అద్భుతమైన కవితలను సుజనా దేవి గారి యొక్క రచనలలో మనం చూడవచ్చు.

**కథ :**

సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలువున్నా.. అన్నిటిలో కెల్లా విశిష్టమైనది కథాప్రక్రియ. సాహిత్యం మనిషి జీవితానికి అద్దంలాంటిదంటారు. జీవితంలోని సంఘటనలు, సందర్భాలు, సంఘర్షణలను, వేదనలను, ఆనందాలను, ఆలోచనలను అన్నింటినీ గుదిగుచ్చి ఒక చోట చేర్చి ఆకట్టుకొనేలా చెప్పగలిగిన అక్షర రూపమే సాహిత్యం. అయితే ఆ సాహిత్యంలో ఉండే ఎన్నో ప్రక్రియలలో జీవితంలోని అన్ని పార్శ్వాలను వివరంగా అక్షరీకరించ గలిగిన విశిష్ట సాహితీ ప్రక్రియ 'కథ'.

ప్రత్యేకంగా నామని సుజనా దేవి గారి కథలను చూసినట్లయితే 2009 సంవత్సరం నుంచి ప్రస్తుతం వరకు ఐదు కథా సంపుటాలను రాయడం జరిగింది.

మరి ఈ కథలోని వస్తువు శిల్పము శైలి ఏ విధంగా ఉంటాయంటే, చదువుతున్న పాఠకుణ్ణి ఆకర్షిస్తాయి. అందులో లీనం చేసుకుంటాయి. చదవడం పూర్తయిన తర్వాత కచ్చితంగా ఆలోచింపజేస్తాయి. అంతేకాకుండా ఆ కథలను చదువుతున్నప్పుడు పాఠకుడు అందులో లీనం అవ్వడమే కాక అందులో ఉన్న పాత్రలతో ముచ్చ టించడం కూడా జరుగుతుంది. మరి అంతటి ప్రాముఖ్యత కలిగినటువంటి ఈ కథ సంపుటాలలో ఏ ఏ వస్తువును స్వీకరించారు అన్న విషయాన్ని విశ్లేషించు కున్నట్లయితే మానవ' జీవితంలో బాల్య దశ మొదలుకొని వృద్ధాప్య దశ వరకు ఉన్నటువంటి దశలను తను ముందుగా విభజించుకొని బాల్య కథలు, యవ్వన కథలు మలి వయసు కథలు, వృద్ధాప్య కథలు అంటూ ఇలా తాను ఒక ప్రణాళిక ఏర్పరచుకొని రాశారు. అంతేకాకుండా సామాజిక చైతన్యాన్ని, సంఘటనల నుండి స్ఫూర్తిని పొందినటువంటి ఆదర్శవంతమైన కథలను, అలాగే భార్యాభర్తల సంబంధాన్ని, తల్లిదండ్రుల బంధాన్ని, వావి వరసల యొక్క బలాన్ని, ఇంకా ప్రత్యేకంగా మహిళా చైతన్యాన్ని, సమాజాన్ని పట్టి/ పీడిస్తున్నటువంటి మూఢా చారాల గురించి, ఇలా అన్ని కోణాల నుంచి ఆలోచింప జేసేటటువంటి ప్రభావితం చేసేటటువంటి కథలను రచించగలిగారు సుజనా దేవి గారు.

సుజనాదేవి గారు కథా వస్తువు కోసం ఎక్కడో అన్వే షించలేదు. ఎక్కడి నుంచోతీసుకురావాలని ఆలోచనతో లేదు. కేవలం తన జీవితము, తన చుట్టూ ఉన్న పరిసరాలే ఆమె కథా వస్తువు. ఒక్కొక్కసారి ఆమె తీసుకున్న కథ వస్తువు హాస్యస్పదంగా అనిపించినప్పటికీ కథను నడిపించిన తీరు ముచ్చట కలిగిస్తుంది.

**నవల :**

విద్యా అనే రత్నాన్ని సాధించడానికి పూనుకున్న ముగ్గురు యువతుల కథే ఈ నవల ఇతివృత్తంగా చెప్పు కోవచ్చు. వెళ్లాలి అన్న స్థిర నిర్ణయం తీసుకున్నప్పుడే దారి కనపడుతుంది. దారి చెప్పేవాడు కనపడతాడు. అలా నిర్ణయం తీసుకొని ఎన్ని ఆటంకాలు ఎదురైనా లక్ష్యాన్ని సాధించిన ముగ్గురు అమ్మాయిల కథగా ఈ ముగ్గురు అమ్మాయిల సవాల్ అనే నవల రచింపబడింది. రెండు కళ్ళు ఒకే దృశ్యాన్ని చూసిన, రెండు నాసికలు ఒకే వాసన పీల్చిన, ఒకటిగా ఉండే నాలుక మాత్రం రెండు రకాలుగా కాదు, నాలుగు రకాలుగా మాట్లాడుతుంది. అలాంటి మాటలను భరిస్తూ సమాజంలో వారి కర్తవ్యం బాధ్యతతో పాటు వారి గమ్యాన్ని మర్చిపోక పూర్తి చేసుకొని ఆదర్శంగా నిలిచిన అమ్మాయిలు సాహితీ, వైష్ణవి, భార్గవిలుగా పాత్రల్ని తీసుకువచ్చి ఈ నవలలో చూపించడం జరిగింది. ఈ ముగ్గురమ్మాయిలకి పేర్లు కూడా సరస్వతి, లక్ష్మీ, పార్వతి, అమ్మవారి ప్రతీకలుగా ఈ పేర్లు పెట్టడం రచయిత్రి కున్న భిన్నమైన ఆలోచన దృక్పథం అని చెప్పుకోవచ్చు. అంతేకాకుండా వారి అలవాట్లను కూడా అలాగే పెట్టారు.సమాజానికి హితం చేకూర్చేది సాహిత్యం అంటారు. మహిళలు భయపడక ధైర్యంగా ముందుకు వెళ్లడానికి ఈ సాహిత్య కృషి చేసినటువంటి నామని సుజనా దేవి గారిని అభినందించక ఉండలేరు ఎవరైనా.

**సామాజిక జీవన విలువలు :**

''సాంఘిక శాస్త్రాలకు సమాజ శాస్త్రం ఆధారం. మానవుడు పట్టుకతో సంఘజీవి. సమాజం అవసరం

లేకుండా మానవుడు మనుగడ సాగించలేడు'' అని రాజనీతి శాస్త్ర పితామహుడు అరిస్టాటిల్ పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రతి సమాజానికీ కొన్ని లక్షణాలు ఉంటాయి. ఒక సమాజాన్ని మరో సమాజంతో పోల్చి, తులనాత్మక అధ్యయనం చేయటం వల్ల ఆ సమాజాల మధ్య తార తమ్యాలు తెలుస్తాయి. భారత సమాజంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, మతపరమైన అంశాలు పాశ్చాత్య సమాజాల కంటే భిన్నంగా ఉన్నాయి. మతాలు, జాతులు, భాషలు, కులాలు, తెగల్లో అంతర్గత ప్రత్యేకతలను స్పష్టంగా గుర్తించవచ్చు. ఇంత వైవిధ్యం ఉన్నా భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప సామాజిక నిర్మితి భారత సమాజంలో ఉంది.

సామాజిక శాస్త్ర అధ్యయనంలో సామాజిక నిర్మితి ఒక ముఖ్యాంశంగా నమ్ముతారు నామని సుజనా దేవి గారు. సామాజిక జీవనంలో వ్యక్తుల పరస్పర చర్యల వల్ల సంబందాలు ఏర్పడతాయని అంటారు. వ్యక్తులు మారినప్పటికీ సమాజ నిర్మితి కొనసాగుతోంది. వ్యక్తులు తమ సామాజిక అవసరాల కోసం అనేక సంస్థలను ఏర్పాటు చేసుకుంటారు. ఈ సంస్థలు సామూహిక జీవితా నికి అనివార్యం. వ్యక్తులు, సంస్థల విశిష్ట అమరికను నిర్మితి అంటారు. అలాంటి విభిన్న సంస్థల సమగ్ర నిర్మితిని సమాజ నిర్మితిగా చెప్తూ తాము రచనలు చేస్తారు. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సమాజానికి తగిన రచనలు చేయడం సుజన దేవి గారి యొక్క ప్రత్యేకత. అయితే ఆమె చేసిన రచనలు ప్రస్తుత సమాజ కోణాన్ని చూపించే విషయాలే అయినా అందులో మానవత్వాన్ని, మనిషి యొక్క స్థానాన్ని, మనిషి యొక్క స్థాయిని, విలువలను మాత్రం కచ్చితంగా తెలియజేసే ప్రయత్నం చేశారు.

సుజనా దేవి గారి రచనలు చాలా ప్రత్యేకం. ఎందుకంటే ప్రతి మనిషి తమ జీవితంలో ఎన్నో సంఘటన లను అనుభవాలను చూస్తూనే ఉంటారు. కానీ కొన్ని సంఘటనలు మాత్రం వేరువేరు రీతుల్లో జరగవచ్చు కానీ ఉద్దేశం ఒకటే అయి ఉంటుంది. అదిగో ఆ ఉద్దేశాన్ని సుజనా దేవి గారు వస్తువుగా స్వీకరిస్తారు. అందుకే ఆమె సాహిత్యం అందరినీ మెప్పిస్తుంది . అంతేకాకుండా ఆమె ఎవరి జీవితంలో అయినా లేదా తన జీవితంలో అయినా ఇలా జరిగితే బాగుండు అనే ఊహ వస్తుందో ఆ ఊహకు కూడా అద్భుతమైన రూపాన్ని ఇవ్వగలరు. ఒక కూతురి నుండి తల్లి వరకు కుటుంబ పాత్రలే కాక సమాజంలో ఉద్యోగిల స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని అనుభవిస్తున్న సుజనా దేవి గారి జీవితంలో ఎన్నో అనుభవాలను చవిచూసి ఉంటారు. అందులో నుండి వచ్చిన జీవిత విలువలు తెలిపేటటువంటి ఉత్తమ కథలను రచించగలిగారు సుజనా దేవి గారు.

## సర్వం ప్రేమతత్వం :

తత్ ం త్వం అనే రెండు పదాల కలయిక "తత్వం". సంస్కృత భాషలో "తత్" అనే శబ్దానికి ఉన్న అర్థం "అది". అది అంటే కనబడని ఒక శక్తి.. ఈ విశ్వాన్ని నియమించే ఒక మహత్తరమైన చైతన్య స్వరూపం. ఆ శక్తిని భారతీయులు భగవంతుడు అని పిలుస్తారు. త్వం అంటే నీవు. ''నీవు'' ఇది చదువుతున్నప్పుడు ''నేను''. నాకు-భగవంతునికి లేదా కంటికి కనిపించని ఈ జగత్తును శాసించే ఒక మహత్తర శక్తికి నాకు మధ్య ఉన్న సంబంధాన్ని తత్వ జ్ఞానం అంటారు. ఈ తత్వ జ్ఞానాన్ని తెలుసు కోవడానికి ఉపయోగపడే శాస్త్రం తత్వశాస్త్రం. అనాదిగా మానవుడు ఈ తత్వజ్ఞానాన్ని ఆశిస్తూ సాధన చేస్తూనే ఉన్నాడు. ఈ సాధన వైయక్తికమైనది కాబట్టి పుట్టిన ప్రతి మనిషి ఈ సాధనచేస్తూనే ఉంటాడు. ఇలా కాలంలో పుట్టే గిట్టే మనుషుల్లో ఎంతమందికి ఈ తత్వజ్ఞానం పూర్తిగా తెలిసింది అనేది గుహ్యమైన విషయం. మరి అంతా జ్ఞానంతో కూడి ఉన్న రహస్యం ఏమై ఉంది అంటే ఈ ప్రశ్నకు సుజన దేవి గారి జవాబు చూస్తే మనిషి ఈ సమాజంలో బ్రతుకుతున్నప్పుడు తనకి కావలసింది కేవలం ప్రేమ అంటారు. ప్రేమతో దేనినైనా జయించ వచ్చు. అంతేకాదు ఈ భూమిపై ఉన్న ప్రతి ప్రాణిని జయించవచ్చు అనే విషయాన్ని తన సాహిత్యం ద్వారా చెప్పారు. అధి ఏ విధంగానో చూస్తే ''మౌనం'' అనే కవితలో.

''ప్రత్యర్థుల నడుమ సంధికి వారధి అవుతుంది.

ప్రేమికుల నడుమ మధురభాష అవుతుంది.
చిన్నారులనడుమ అల్లరవుతుంది.
ఆషాడంలో నవదంపతులను వేధించే వెన్నె లవుతుంది.''

(హ్మ. నే పుట.. 33)

ప్రేమను మౌనంగా పోల్చి రాసిన కవిత ఇధి. ప్రేమ రెండు అక్షరాల చిన్న మాటే కానీ, అందులో గొప్ప ఐక్యతా భావన, అనంత శక్తి దాగున్నాయి. మనిషి సంఘజీవి. ఏకాకిగా ఎక్కువ కాలం ఉండలేడు. ప్రేమ కావాలి. ప్రేమకు బదులు మరేదైనా ఎక్కువ సేపు గడపలేడు. ఏ బంధమైనా ఒదిగిపోయేది ప్రేమలోనే. మనిషి మనుగడకు మూలం ప్రేమ. మానవ సంబంధాలు నిలబడేది, కొనసాగేది ప్రేమ పునాది పైనే. 'ప్రాణం పోసే మహత్తర శక్తి ప్రేమకు వుంది.

ఈ ప్రేమ గురించి ఎన్ని కవితలు కావ్యారచనలు వచ్చిన తక్కువే కానీ అన్ని కోణాల్లో నుండి ఎన్నో హావ భావాల నుండి కథలను కూడా రచించారు సుజనా దేవి గారు. తాను రాసిన ఐదు కథా సంపుటాలలో ప్రేమ కథలకు ఒక ప్రత్యేక స్థానాన్ని ఇవ్వవచ్చు. మనిషికి నచ్చే విధంగా, మనిషిని ఆలోచింపజేసే విధంగా, ఆకర్షించే విధంగా ,ప్రతి మనిషిలో ఏదో ఒక సందర్భంలో ఎదురైన సంఘటనలను చిత్రించినట్లుగానే ఉంటాయి.ఈమె ఐదు కథ సంపుటాలలో 208 కథలు రాశారు అందులో 120కి పైగా కథలు ప్రేమ కథలు కావడం విశేషం. అలా రాసిన కొన్ని కథలు గుడ్డి ప్రేమ, తొలిప్రేమ,అందమైన ప్రేమ, ఎస్ఎంఎస్ ప్రేమ, మనసుంటే, సంసారంలో సరిగమలు, పడమటి సంధ్యారాగం ఇలా ఇంకా ఎన్నో.. కవితాల్లోనూ ప్రేమ కవిత్వాలను ఎక్కువగా చూడవచ్చు.

## సుజనా దేవి రచనల్లో నూతన ధోరణులు :

సుజన దేవి గారి యొక్క సాహిత్యం పాఠకుడిని భావోద్వేగానికి గురిచేసి అనుభవాలు మరియు దృక్కోణా లను అన్వేషించడానికి మరియు అర్థం చేసుకోవడానికి సులభంగా వుంటుంది. సుజన దేవి గారి సాహిత్యం పాఠకులను సంక్లిష్ట ఆలోచనలతో నిమగ్నమవ్వడానికి, విమర్శనాత్మకంగా ఆలోచించడానికి మరియు ప్రపంచం గురించి వారి జ్ఞానాన్ని మరియు అవగాహనను విస్తరించ డానికి సవాలు చేస్తుంది.అది సృష్టించబడిన సమాజాలు మరియు కాలాల యొక్క సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు మరియు చారిత్రక సందర్భాలను ప్రతి బింబిస్తుంది.

సుజనదేవి గారి సాహిత్యం చదువుతున్నప్పుడు అందులో ప్రతి పాఠకుడు నిమగ్నమవుతాడు.ఈమె యొక్క భాషా నైపుణ్యాలు, పదజాలం మరియు తనను తాను సమర్థవంతంగా వ్యక్తీకరించే సామర్థ్యం గొప్పగా వుంటుంది. ఇంకా ఈమె సాహిత్యం ఊహాశక్తిని రేకెత్తి స్తుంది మరియు సృజనాత్మకంగా ఆలోచించమని పాఠకు లను ప్రోత్సహిస్తుంది, నైతిక మరియు నైతిక సమస్యలను అన్వేషిస్తుంది, ఇది పాఠకులకు వారి స్వంత విలువలు మరియు నిర్ణయాత్మక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుజనదేవి గారి యొక్క రచనలలో మనిషిని మనీషిగా చూడటానికి, దురాచారా లను రూపుమాపటానికి, సాంఘిక శ్రేయస్సును దర్శించ డానికి, యువతరానికి ప్రేమ విలువ తెలియజేయడానికి తన సాహిత్యంతో ముందుకు నడుస్తున్నారు.ఇంక తన సాహిత్యం లో నవల, కథ, కవిత్వం వ్యాసం ఇంతేనా అనుకుంటే పొరపాటే.. తాను ఎన్నో విభిన్న ప్రక్రియల్లో రచనలు చేసారు అవి హాస్య సాహిత్యం, స్త్రీ వాద సాహిత్యం, బాలల సాహిత్యం, లేఖ సాహిత్యం, మినీ కథల సాహిత్య. అంతే కాకుండా తన సాహిత్యంలో భిన్న దృక్పథాలను చూపించడం జరిగింది అవి రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలు.

## ముగింపు :

సంక్షిప్తంగా చెప్పాలంటే సమకాలీన సాహిత్యం మనల్ని మరియు మనం జీవిస్తున్న ప్రపంచాన్ని అర్థం చేసు కోవడానికి సహాయపడుతుంది. సమకాలీన సాహిత్యం సమకాలీన సమాజానికి సంబంధించిన ఆందోళనలు మరియు సమస్యలను ప్రతిబింబిస్తుంది. ఇది గుర్తింపు, జాతి, లింగం, తరగతి, రాజకీయాలు మరియు సాంకేతికత వంటి థీమ్లను అన్వేషిస్తుంది. ఇదే తరచుగా సంప్రదాయ నిబంధనలు మరియు విలువలను సవాలు చేస్తుంది,

ఏది ఆమోదయోగ్యమైనది మరియు ఏది కాదు అనే సరిహద్దులను నిర్ణయిస్తుంది..

కవిత్వంలో ఇమడ్చలేని ప్రజల ఆకాంక్షలను, మానవ సంబంధాలను, అనుభవాలను స్వీయాఅనుభావాల నుంచి, పరిశీలన నుంచి, జ్ఞానం నుంచి చిత్రించాలనే కథా రచయితల ఆర్తి, వచన వ్యాప్తి అంటున్నామంటే మనం మాట్లాడుకునేది వచనం. బోధనలో వచనం. ప్రసార సాధనాల్లో ఎక్కువగా ఉపయోగిస్తున్నది వచనం. నిర్ణీత ప్రయోజనాల కోసం మనం వాడేది వచనం. ఇంత వచన వ్యాప్తి వున్నప్పుడు సృజనాత్మక రచయితలు కూడా తమ అభివ్యక్తికి వచనాన్ని ఒక వాహికగా ఎంచుకోవడంలో ఆశ్చర్యం లేదు. అట్లని కవిత్వంవెనకబడినట్లు ఉద్దేశం కాదు. కవిత్వ సంకలనాలు చాలా వస్తున్నాయి. కవిత్వ వస్తువు మీద, రూపం మీద శ్రద్ధ వున్న మంచి కవులు మనకు లేకపోలేదు. ఐతే కొత్త కొత్త సామాజిక వర్గాల నుంచి, ప్రాంతాల నుంచి, ఉప ప్రాంతాల నుంచి చదువుకున్న వారి సంఖ్య పెరిగింది.

వారిలో కొందరు సృజనాత్మక కల్పనా సాహిత్యం మీదా, ముఖ్యంగా కథల మీద మునుపటి కంటే ఇప్పుడు ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారు. ఈ కోవలో నామని సుజనా దేవి మొదటివరుసలో నిలిచే కథా రచయిత్రి.

నామని సుజనా దేవి కవిత్వం, నవల, నాటకం, వ్యాసం కథ ఇలా ప్రక్రియపరమైన వైవిధ్యమే కాకుండా కథ సాహిత్యంలోనూ వైవిద్యతలు పరిపూర్ణత నిరూపించిందని చెప్పాలి అందుకే తన కథల్లో విభిన్నమైన దృక్పదాలు, విభిన్నమైన వస్తు వైవిధ్యాన్ని ప్రాధాన్యత సంతరించుకొని కన్పిస్తాయి. మానవ జీవితంలోనిత్యం ఎదురయ్యే సమస్యల చుట్టూ కథలను అల్లడం అవి సమాజంలో ఉన్న జీవన విదానాల పై ప్రగాఢమైన ప్రభావం చూపడం జరిగింది.

సాహిత్య వైవిధ్యం సరళంగా కనిపించిన కథల్లో ఆ గాఢత, నిగూఢత ఆంతర్యం ఆ కథలను పరిశోధించేటప్పుడు, చదివేటప్పుడు తెలిసేటువంటి అంశం. సామాజిక అంశాలను సరళీకృతం చేసి, చదివే పాఠకులను, వర్ధమాన కథా రచయితలను కథా వస్తు వైవిధ్యంలో తనదైన ముద్రనువేసుకుంది.

## ఉపయుక్త గ్రంథ సూచి :

1. సుబ్బమ్మ మల్లాది - పాతివ్రత్యం నుండి ఫెమినిజం దాకా -1991
2. విహారి- కథ కృతి- 2009
3. రంగనాథచార్యులు కే.కే- బహుముఖం- 2014
4. కాత్యాయని విద్మహే - తెలుగులో స్త్రీల సాహిత్యం - 2003
5. ఐలయ్య బన్న డా.- తెలంగాణ సాహిత్య సాంస్కృతిక చైతన్యం - 2006
6. హరికృష్ణ మామిడి- కథారచన - 2022
7. రామారావు శ్రీ పరకాల పట్టాభి- స్త్రీ విముక్తి ఉద్యమం నాడు నేడు రేపు- 2000
8. తులసి చాగంటి - ఓల్గా నుంచి గంగకు - 2013
9. శోభారాణి కందల - తెలుగు సాహిత్యంలో స్త్రీవాద విమర్శకులు - 2015
10. ఓల్గా -రాజకీయ కథలు -2023
11. సుజనా దేవి నామని - హృదయనేత్రం- 2012
12. సుజనా దేవి నామని -ముగ్గురు అమ్మాయిల సవాల్ - 2022
13. సుజనా దేవి నామని - ఎదలయలో - 2009
14. సుజనా దేవి నామని- మనోవీచిక - 2012
15. సుజనా దేవి నామని- పంచామృతం- 2016
16. సుజనా దేవి నామని- మనో స్పందన- 2009
17. సుజనా దేవి నామని- కొత్త వెల్లువా మనసు వెన్నెల - 2022
18. సుజనా దేవి నామని-స్పందించే హృదయం - 2019

★★★

# భూతం ముత్యాలు మొగలి నవల - ఒక పరిశీలన

- ఫుల్ల కుమారస్వామి, పరిశోధక విద్యార్థి, తెలుగుశాఖ, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్.

భూతం ముత్యాలు స్వస్థలం నల్లగొండ జిల్లా, నాంపల్లి మండలం, తిరుమలగిరిలో జన్మించారు. అదే జిల్లా మునుగోడు మండలం, గంగూరిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈయన రచనలు 'సూర', పురుడు, ఇగురం నవలలు, 'బేగరి కథలు' 'బుగాడ కథలు', దగ్ధం కథల, సంపుటాలు, 'దుగలి కవితాసంపుటి', నియతి ఆత్మకథ, మాండలికం (కులవృత్తి పదకోశం) మాలవారి చరిత్ర గ్రంథాలు వెలువరించారు.

ప్రముఖకవి, రచయిత భూతం ముత్యాలు మరో నవల మొగిలి (2016) ఈ నవల 2019న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారం పొందిన నవల. ఈ నవలలో ప్రధాన పాత్ర మొగిలి. అతని తల్లిదండ్రులు ఎల్లమ్మ, మనెయ్య. తాత ఎంకటనర్సయ్య ఒక కుటుంబం అయితే మరో కుటుంబం వీరడు, అతని తల్లి భార్తమ్మ భార్య కల్లెమ్మ.

దళితుడైన మొగిలి ఆ ఊరి దొర బిడ్డను ప్రేమించడం, దొర అతని మీద పగబట్టడం, దొర అన్యాయాలపై అతని పోరాటం, చివరకి ప్రేమికులు ఒక్కటవ్వటం, కూలీలుగా మొగిలి తల్లిదండ్రులు పడిన కష్టాలు ఈ నవల ఇతివృత్తం. తెలంగాణ పలుకుబళ్లు, జాతీయాలు, సామెతలు ఈ నవలలో అడుగడుగునా కనిపిస్తాయి. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలే మార్గమన్న అంబేద్కర్ తాత్వికత ప్రధాన భూమికగా సాగే ఈ నవల 2016లో ప్రచురితమైంది.

భారతీయ సమాజంలో కులవ్యవస్థ కొన్ని యేండ్ల కాలంగా కొనసాగుతుంది. భారతదేశం అంటేనే హిందూ కులాల సమూహం అని చెప్పవచ్చు. ఈ నేలపై పుట్టిన ఆదివాసులు, ఈ దేశ మూలవాసులు అయినా దళితులు నేడు అంటరాని జాతులుగా పిలువబడుతున్నారు. ప్రపంచ చరిత్రలో ఎప్పుడైన, ఎక్కడైన గెలిచినవారే చరిత్రను లిఖించుకున్నారు. అయితే ఓడినవారు బానిసలుగా, అంటరాని జాతులుగా గెలిచిన వారిచే ముద్రించబడి నాగరిక సమాజం నుండి వెలివేయబడినారు. పరాజితులైన ఆదివాసులు ఈ దేశ మూల వాసులకు తమదైన చరిత్ర సంస్కృతి ఉంది. అదినేటికి సజీవమై ఈ సమాజంలో జీవనదియై అంతర్వాహినిలా ప్రవహిస్తూనే వుంది. చరిత్రలో గుణాడ్యుడు అనే అతను శాతవాహనుల కాలంలో ఒక రాజుకు మంత్రిగావున్నాడు. అతను రాసిన కావ్యం బృహత్కథలో 'మాకుమారుని' వృత్తాంతం ఉన్నది. ఈ కథను ఈ నవలలో కథగా చెప్పడం జరిగింది. అంబేద్కర్ భావజాలంతో అంటరాని జాతులు నేటికి కులపీడనకు, వివక్షకు గురవుతున్నారు. ఆ జాతి అస్తిత్వాన్ని చరిత్రయెవనిక పై నిలిపే ప్రయత్నంలో భాగంగా ఒక తరం కిందటి మనుషుల జీవితాలలో జరిగిన సంఘటనలు వారి అనుభవాలను తెలిపే ఇతివృత్తమే ఈ నవల.

దళిత వాడలో కూలినాలి కష్టజీవనం, పాలేరు తనం, గ్రామీణ వాతావరణం, పల్లెసౌందర్యం, పిల్లల ఆటలు, ఆడపడుచుల కోలాహలం, కలుపు పాటలు, పల్లెలో జరిగే జాతరతో కొండపూర్‌లో మొదలైన సంబురాలు. ఆ జాతరలో మొగిలి, జయంతి ప్రేమకు భీజం పడడం. జమిందారి ధిక్కారం వీరని మరణం కలెమ్మ తెగింపు సమయస్ఫూర్తితో ముందుచూపు కలిగి అందరూ సమానమే, కులాలు లేని సమాజాన్ని కలలుగనే రచయిత పేర్కొన్నాడు. అతనికి మల్లే సమసమాజ బాటలు పరిచిన మొగిలి, జయంతీదేవీలు ప్రేమ పరాకాష్టకు చేరి కులాంతర వివాహంకు దారి తీస్తుంది. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలు చిలికి చిలికి గాలివానై వీరడు మరణించడం, ఆ కసితో కలెమ్మ జమిందారుపై పగ

తీర్చుకోవడం, చీకట్లు అలుముకొని మూగబోయిన పల్లెల్లో కొండపై గుడిలో దీపం వెలగడంతో పేదల బతుకులో చీకట్లు తొలిగి రాబోయే రేపటి పొద్దుకు సంతకంగా ఆ దీపం కల్పించడం, కలెమ్మ కొడుకు బడికి బాటపట్టడంతో ముగుస్తుంది. ఇలా అంబేద్కర్ భావజాలంతో అంటరాని జాతులుగా నేటికీ పీడనకూ వివక్షకూ గురౌతున్న జాతి అస్థిత్వాన్ని, చరిత్రను భూమిపై నిలిపే ప్రయత్నంలో భాగంగా ఒక తరం కిందటి మనుషుల జీవితాలలో జరిగిన సంఘటనలు వారి అనుభవాల ఇతివృత్తమే ఈ నవల.

'వొసంత కాలపు వెన్నెల ఇర్గ కాసింది. పండె వెన్నెల పిండారబోసినట్లు భూమంతా పర్చుకుంది. ఆ ఎన్నెల పందిట్లో ఆకాశపు కప్పుకింద అమ్మ పక్క నుంచి సిన్నగా లేసిఆడుకుంటూ, ఆడుకుంటూ తాత పక్కన జేరిండు మొగిలి. తాత చేప్పే కథలంటే మొగులడు చెవ్వుకోస్కుంటాడు. తాతజెప్పే కథలకు ఉబ్బితబ్బితడు మొగ్లి. అతనికి కథలంటే అంతపాణం. అంత పావురం, అందుకే రోజూ తాతను అడ్గి కథలు జెప్పించుకుంటాడు మొగలడు. రోజులెక్కనే ఆ రోజు తాత దరిజేరిండు'' (మొగళి పుట : 20) అంటూ ఈ నవల ప్రారంభమవుతుంది. పసితనంలో మొగ్లి జీవనం, తనకు, తన తాతకు ఉన్న అనుబంధంతో మంచి ఆకాశాన్ని వెన్నెలను వర్ణిస్తూ ఈ నవల ప్రారంభ మవుతుంది.

ఈ నవల ప్రధానంగా కుల ప్రాతిపదికన రాసిన నవలగా చెప్పవచ్చు. అగ్రకులాల వాళ్ళు అట్టడుగు కులాల వారిని తన కాళ్ళకిందే ఉండాలనే స్వభావంతో ఈ నవల కొనసాగుతుంది. చివరకు కింది వర్గాలవారే అంతిమంగా విజయం సాధిస్తారు. మాల గూడానికి దగ్గర్లో ఊరు ఉంటుంది. మాల గూడెం వారు ఊరి చివర చెరువుకు దగ్గరగా జీవనం కొనసాగిస్తారు. ఆ గూడెంలో అక్షరజ్ఞానం లేని నిరుద్యోగులే అధికశాతం ఒకరిద్దరు తప్ప 'దొర ఊర్లో వేల ఎకరాల భూస్వామి. ఆయన అప్పుడప్పుడు ఊరికి వస్తూ, కొంత కాలం పట్నంలో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తాడు. పంటల సమయంలో ఊర్లో ఉండి కొన్ని పనులు చూసుకుంటాడు.

ఈ నవలలో ప్రధాన పాత్రలు ఈరడు, మొగిళి, జీవన్ వీళ్ళు కొంచెం అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తులు. ఆ ఊరి దొర జగన్నాథరావు ఆ దొరకు ఒక్కగానొక్క కూతురు పేరు జయంతిదేవి. చిన్నతనంలోనే తన తల్లిని పోగొట్టుకున్నది జయంతి. దాంతో తన తండ్రి మరో పెళ్లి చేసుకుంటాడు జయంతిదేవి పట్నంలో పెరిగి చాలా రోజుల తర్వాత తన స్వంత ఊరికి వస్తుంది. ఆ ఊర్లో జాతర జరుగుతుంది. అక్కడి వాతావరణం తనకు బాగా నచ్చుతుంది. ఆ జాతరలో జయంతిదేవిని చూస్తాడు మొగిలి. మొగిలి చాలా మంచి దేహధారుడ్యం కలిగిన వ్యక్తి. చాలా ధైర్యం కలిగినవాడు. మొదటిసారి జయంతి దేవిని జాతర్లో చూసి ఇష్టపడతాడు. తనతో మాట్లాడే ప్రయత్నం కూడా చేస్తాడు. ఆ దొరసానితో ఊర్లో మాట్లాడిన వ్యక్తి బహుశా మొగిలి అని చెప్పవచ్చు.

''చూస్తూనే'' ఏయ్ పిల్లా ఏవూరు, కొత్తగా అగు పడ్తున్నవ్, నిన్నెప్పుడూ ఇక్కడ చూడలేదే, ఇక్కడే కాదూ ఈ చుట్టుపట్టూ చూడలేదు ఎవరు నువు? అని పదే పదే గుచ్చిగుచ్చి అడిగిండు. అడుగుతూనే, ఆమెను అలా చూస్తూనే ''ఇంతకీ నీ పేరేంది, నీ అందం నన్ను కట్టి పడేసింది. నీలాంటి జవ్వనిని ఇంతవరకు చూడలే. పై నుంచి నాకోసమొచ్చిన నా కలల రాకుమారివా? నిన్ను చూస్తుంటే నాకాలు నిల్వనంటుంది. పాణం గుంజుతుంది. నువ్వులేకుండా మనస్సు ఉండలేకనంటుంది'' అంటూ జనం గుంపులు గుంపులుగా ఎర్రైసాగుతుంటే ఆమెకు అతిదగ్గరగా చొచ్చుకొచ్చి అడగసాగిండు. అలా మాటలతో చిన్న గాలమేసి సూసిండు. అతను సూపురాన్కి సాయనల్పుగా వున్న అతని ముఖంలో కాంతి తల్కున ఉట్టిపడ్తుంది. అందరి దూరాలను పసిగట్టే అతని విశాలమైన కళ్ళు ఈటెల్లా దూసుకొచ్చే అతని మాటల నేర్పు, అతని మాటకారితనం, అతని తెగువ, ధైర్యం అంత మందిలో ఎవరిని లెక్కజేయక దూకుడుగా దూసుకొచ్చి మాట్లాడుతుంటే ఒకింత ఆచ్చర్యానికి గురైనా తొలిసారి ఒక్క మగాడిన్ని చూశానే అనే భావన ఆమెకు కల్గింది.. ఆమెతో ఇంతవరకు ఎవరూ అలా సాహసం చేసి

మాట్లాడింది లేదు. తను ఎదురైతే పక్కకు తొలిగేవారే ఎక్కువ. తను చదివే కాలేజిలో సైతం అలాంటి తెగువ వున్న వాడ్ని చూసిఎరుగదు. అలాంటిది జాతరలో అతను అలా మాట్లాడుతుంటే ఎగాదిగా తేరిపార అతన్ని చూస్తుంది ఆమెకు అతనిపై కోపంరావటం కాని, తొందరపాటు నిర్ణయం తీసుకోవటం గాని జర్గలే, ఆమె తనకు తెలియకుండానే అతనిపై మనసు పారేసుకుంది, ఆమె కూడా అతనికి, అతని మాటల ప్రవాహానికి దాసోహమైంది'' (మొగలి పుట : 51).

అదే సమయంలో ఆ జాతరలో చాలా బలిష్టమైన కోడె ఒకటి అందర్ని పొడుచుకుంటూ వస్తుంది. మొగలి, జయంతిదేవి ఉన్న సమీపానికి వస్తున్న సమయాన అది గమనించిన మొగలి జయంతిదేవిని కాపాడుటకు ధైర్యంగ ముందుకు వెళ్ళి రంకేస్తున్న కోడె ముక్కు శిఖం బట్టి పగ్గంతోటి కొమ్ములకు బిగించి, కోడెగిత్త మెడలు వంచి, కింద పడదోసి జనం చేత జేజేలు అందుకుంటాడు. భీముని లాగా నిలువెత్తు దేహంతో కోడెను పడేసిన తీరు చూసి అక్కడున్న జనాలతో పాటు జయంతి దేవి కూడా మనసులో అతని గురించి గొప్పగా తలచుకుంటుంది. ఆ జాతరకు వచ్చిన వారు అందరు అతన్నే చూస్తారు. ఎంత ధైరవంతుడు అని కొనియాడి అతనివైపే చూస్తుంటే తన చూపులు మాత్రం జయంతిదేవిని చూస్తూ మంత్ర ముగ్దుడవుతాడు. "ఎవడ్రా వాడు? అన్నాడు జమీందారు'' ''వాడా దొర మాలమొగలిగాడు. మాల మనెయ్య కొడ్కు, మల్లని మనవడు'' అన్నరు వారు. 'కాటి కాపరి కొడ్కు, మాలవాడు శానా ధైర్యవంతుడు' అని మరొకతను వారి మాటలకు వొంతపాడిండు. 'ఔనౌను కొండంత ధైర్యం వాంది'. అంటూ మరొకతను పల్కిండు. "మాల గూడెంలో ఇంకెవ్వడన్నవుండా ఇట్ల'' అన్నడు జమీందారు. 'ఇంకోడుండు వాడు ఈరడు. అన్నరు వారు జమీందారు వైపు చూస్తూ. అరే ఊర్ని మనం పైపైనే చూస్తున్నం, శానా లోతుకు చూడాలి. ఏదో ఆలోచిస్తున్న వాడిలా అన్నడు జమీందారు. ''ఔనౌను అన్నరు వారు. జమీందారు మాటకు వొంతపాడుతూ ...

''మాలోడా? ఆ కులంల అంత మొనగాడా? ఊరిలో ఇంత మంది మున్నా ఒక్కరూ వాన్ని సరితూగ లేకపోయారు'' అంటూ ఒకింత అసహనానికి లోనయ్యాడు జమీందారు. అలా అంటూనే 'వాడ్ని మనగడిలో బంట్రోతులెక్క ఉంచుకుంటే సరి అరే వాడు ఊరిలో ఏం జేస్తుండు'' అని మళ్ళి ప్రశ్నించాడు జమీందారు. ''అయ్యా ఆడు నల్లగొండ టౌనులో అంతో ఇంతో కాలేజి దాకా సదివిండు, కాని ఎప్పుడు ఊల్లనే ఉంటడు. ఈ మధ్య తెలంగాణా కొరకు ఉద్యమం జరుగుతుంటే, అల్ల ముంగల ఉండి తెలంగాణ జెండెత్తి జై కొడ్తడు, పోరలను పోరుకు ఉషిగొల్పుతడు'' అట్లనా అయితే మనకక్క రొస్తడు అక్కరకు రాకుంటే ఆనికి కీలెర్గి వాతపెడ్తేసరి'' (మొగలి పుట : 52) ఇలా దొరకు కింది కులాలంటే ఒక రకమైన అభిప్రాయం ఉంది.

కాని మొగిలి మొదటి సారిచూడగానే జయంతి దేవితో ప్రేమలో పడిపోతాడు. జయంతిదేవికి కూడా మొగిలి అంటే ఇష్టం ఏర్పడుతుంది. మొగిలి జాతర్లో కోడెను ఛేదించడం చూసి దాంతో పాటు మంచి మాటకారి మొగిలి. మొగలి ఇష్టపడుతున్న జయంతిదేవి ఒకరోజు మొగలి ఇంటికే వస్తుంది. జయంతీదేవి తమ ఇంటికే రావడంతో మొగిలి ఎంతో సంతోషపడతాడు. ఆమె మీద తనకెంత ప్రేమ ఉందో చెపుతాడు. ఇలా ఒకరినొకరు ఇష్టాష్టాలు ఏర్పరచుకుంటారు. ఇష్టం కాస్త ప్రేమ వరకు వెళుతుంది. ఇదంతా గమనించిన దొర తన రెండవ భార్య అయిన జయంతితో కలిసి కుట్రపన్నుతాడు. జయంతీ దేవి, మొగలి ఇద్దరు కలిసి ఒక దగ్గర ఉన్నప్పుడు కొంత మంది దుండగులతో కలిసి వస్తారు.

ఆ పరిస్థితి చూసి తన పిన్ని జయంతితో జయంతిదేవి మేం ఇద్దరం ప్రేమించుకుంటున్నాము అని నిర్భయంగా తెలుపుతుంది. ఎదురించి మాట్లాడుతుంది. ఆమె పిన్ని "ఒరి దిక్కులేని కులంతక్కువ, మాల కుక్క. పరాయి ఆడపిల్లలకు లేనిపోని ఆశలు కల్పించి, మరుగు మందుబెట్టి మలుపుకున్నావ్‌రా'' అని చాలా దారుణంగా తిడుతుంది. అంతే కాకుండా వారిని తన వెంట తీసుకొని

వచ్చిన, కిరాయి గుండాల చేత మొగిలిని మొగిలికి తోడుగా వెళ్ళిన జీవన్, ఈరన్ని చాలా తీవ్రంగా తలలు పగిలేలా కొట్టిస్తుంది. అంతటితో ఊరికి జయంతిదేవిని అక్కడి నుండి దొర గడిలకు తీసుకుని వెళ్ళి ఒక గదిలో బంధిస్తారు. తర్వాత మొగిలి అతని మిత్రులు కలసి ఆ దొర గడిలోకి చొరబడి జయంతిదేవిని అక్కడి నుండి తీసుకొనివెళ్ళి గుట్టదగ్గర ఉండే దేవుని సన్నిధిలో కలెమ్మ, ఈరడు, జీవన్ కొంత మంది సహాయంతో పసుపుకొమ్ము కట్టి పెళ్ళి చేసుకోవడం జరుగుతుంది. విషయం తెలుసుకున్న వెంకట్రావు దొర తీవ్రంగా వేదనకు గురై ఎలాగైనా వారిని అంతమొందించాలని పన్నాగాలు పడుతాడు. తన దగ్గరున్న డబ్బుతో, తన తోటి అగ్రకుల పెద్దల సలహాలతో అర్ధరాత్రి అందరు నిద్రిస్తున్న వేళ మొగలి ఇంటికి పోలీసులు వచ్చి మొగిలిని తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తారు. ఎందుకు అతన్ని తీసుకెళుతున్నారు అని ప్రశ్నించినందుకు ఈరన్ని కూడా అమావాస్య రోజు ఎవరు లేనిది చూసి వాళ్లను పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళి వెంకట్రావు దొర సలహా మేరకు రక్తాలు కారి పోయేలా కొడతారు. ఈరన్ని కడుపులో తన్నుతారు. చిత్రహింసలు పెట్టి వారం రోజుల పాటు నానా విధాలు చిత్రహింసలు పెట్టి కొట్టి వదిలేయడం జరుగుతుంది. ఇంతలో జయంతిదేవి కూడా మొగిలి నుండి దూరంగా వెళ్లిపోయి పట్నంలో ఒంటరిగా ఉంటుంది.

కొన్ని రోజులు అలా గడుస్తాయి. ఈరడు చిన్నప్పటి నుండి ఇష్టపడిన కళమ్మను పెళ్ళి చేసుకుందామనే సరికి ఇలా జరుగుతుంది. తీవ్రమైన అనారోగ్యం పాలవుతాడు. పరిస్థితి చూసి తట్టుకోలేక తనకు సేవలు చేస్తూ ఉంటుంది. అప్పటికే ఈరని చేత గర్భం ధరిస్తుంది. చాటు మాటుగా ఈరని తల్లి వారికి పెళ్ళి చేస్తుంది. కొంత కాలానికి చాలా తీవ్రమైన కడుపునొప్పితో కొన్ని రోజులకు ఈరడు చనిపోవడం జరుగుతుంది. కళమ్మ చాలా బాధపడుతుంది. మొగిలి తనవల్లే ఈరన్న చనిపోయాడు అని తీవ్రంగా బాధపడతాడు. అతని తోడుగా జీవన్ అప్పుడప్పుడు ఉంటాడు. జీవన్ మంచి కవి తన జాతి కోసం, తన జాతి బాగు కోసం రచనలు చేస్తుంటాడు. అతన్ని అగ్రవర్ణాల వారు రకరకాలుగా చిత్రహింసలు పెడతారు. ఏం చేయాలో అర్థంకాని పరిస్థితిలో నా వల్ల ఈరన్న చనిపోయాడని, చేసుకున్న భార్య తనకు దూరంగా వెళ్ళిందని తాగుబోతుగా మారతాడు మొగిలి. జీవన్ కూడా చాలా ఇబ్బందుల పాలు అవుతాడు. దొర మాత్రం చాలా హాయిగా సంతోషంగా మాకు ఎదురు తిరిగితే ఈరడు, మొగిలి లాగా అయిపోతారు అని చెప్పుకుంటూ తిరుగుతాడు.

ఒకరోజు తన గూడెంలో ఉన్న అందరిని పోగేసి చరిత్రలో జరిగిన విషయాలు మనం అగ్రవర్ణ కులాల చేత ఎలా నష్టపోతున్నామో కూలంకషంగా పాట ద్వారా వివరిస్తాడు. అప్పుడు ఆ గ్రామంలో ఉన్నవారు కొంత ఆలోచనలో పడతారు. కొన్ని రోజులకు తిరిగి జయంతిదేవి మొగలి దగ్గరికి వస్తుంది. తను లేనంత కాలం జరిగిన విషయాలు అన్ని తెలుసుకుంటుంది. తను కూడా తన తండ్రి దగ్గర కాకుండా ఒంటరిగా పట్నంలో ఉన్నానని తెలిపి కళమ్మను తలుచుకొని బాగా ఏడుస్తుంది. చివరకు తను తండ్రి అయిన పర్వాలేదు అని, కులం పునాదుల మీద ఈ సమాజం నడుస్తుంది. కాబట్టి ఈ కుల పునాదులను కొల్లగొట్టాలి అని, మార్పును తీసుకురావాలి అని అందరితో అంటుంది. చివరకు కళమ్మ ఒంటరిగా దొర వున్న గడికి వెళ్ళి అతన్ని పొడిచి చంపివేస్తుంది. అప్పుడు మొగిలి, జయంతిదేవి అక్కడికి వెళ్ళి చూస్తారు. రక్తం మడుగులో కొట్టుకొని చనిపోయి ఉంటాడు, దొర తన తండ్రి చనిపోయాడనే బాధ లేకుండా, కొత్త సమాజంగా ఈ గ్రామం మారబోతుందని ఒక వెలుగు రాబోతుందని ధైర్యంగా ముందుకు నడుస్తుంది.

భావవీణ
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

**ఉపయుక్త గ్రంథసూచి :**

1. ముత్యాలు, బూతం, 2007, పురుడు, గుంపు సాహితీ సంస్థ, నల్లగొండ.
2. ముత్యాలు, బూతం 2012, ఇగురం గుంపు సాహితీ సంస్థ, నల్లగొండ.
3. ముత్యాలు, బూతం, 2015, మొగలి గుంపు సాహితీ సంస్థ, నల్లగొండ.
4. కృష్ణయ్య బి, 2011, అంబేద్కర్ అనంతర దళిత ఉద్యమాలు, సాహిత్యం, సవాళ్ళు, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

★★★

# సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య సేవ

- **సాలి ధనావత్,** రీసెర్చ్ స్కాలర్, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

తెలుగు ప్రాంతాలలో సాహిత్యాన్ని రాసిన కవులు, రచయితలు రెండు కోణాల్లో దర్శనం అవుతారు. అందులో ఒక వర్గం తమ వ్యక్తిగత అభిప్రాయాలను, కోరికలను, సాహిత్య రూపంలో వ్యక్తం చేసేవారు.మరొక వర్గం సామాజిక ప్రయోజనం కోసం రచనలు చేసేవారు. మొదటి రకం రచయితల సాహిత్యంవారి ఆత్మ సంతఅప్తికి దోహదం అవుతుంది. రెండవ రకం రచయితల సాహిత్యం జాతి ప్రయోజనాలకు దోహదం చేస్తుంది. సురవరం ప్రతాపరెడ్డిని ఈ రెండవ రకానికి చెందిన రచయితగా భావించవచ్చు. ఆయన రచనలు, సాహిత్య సేవ ద్వారా ఏ విధంగా తెలుగు సాహిత్యంలో చైతన్యాన్ని కలిగించాడో తెలియజేయడం ఈ వ్యాసం ఉద్దేశం.

తెలుగు కవుల్లో తెలుగు భాషా సంస్కఅతుల వికాసానికి కఅషి చేసిన మహనీయులలో సురవరం ప్రతాపరెడ్డి ఒకరు. సురవరం అంటేనే ఒక వెలుగు. ఆయన తెలుగు సాహిత్యానికి ఒక వరం. చరిత్ర ఉన్నంతకాలం వీరి పేరు ప్రతి ఒక్కరి మదిలో మార్మోగుతూనే ఉంటుంది. రాజకీయ, సాంఘిక చైతన్యానికి మారు పేరైన సురవరం ప్రతాపరెడ్డి మే 28, 1896లో జన్మించాడు. పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కఅషి మరువలేనిది.

తెలంగాణలో 354 మంది కవులతో కూడిన 'గోల్కొండ కవుల సంచిక' గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలో భద్రపరచిన విమర్శకుడు, వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి ఒక నూతన అధ్యాయం. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఆంగ్ల భాషలలో ఆయనకు పట్టు అధికంగా ఉండేది. గోలకొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, గ్రంథాలయోద్యమం మొదలైనవి ఆయన ఇతర ముఖ్య రచనలు. సురవరం రచనలను మనకు లబిస్తున్న సమాచారం ఆధారంగా ఈ క్రిందివిధంగా పేర్కొనవచ్చు.

- రామాయణ విశేషములు
- మొగులాయి కథలు
- ప్రాథమిక స్వతము
- సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు
- సురవరం ప్రతాపరెడ్డి సంపాదకీయాలు
- ఉచ్ఛల విషాదము
- యువజన విజ్ఞానము
- భక్త తుకారాం
- ప్రజాధికారములు

ఈ విధమైన సాహిత్య కఅషి ద్వారా సురవరం తెలుగు సాహిత్యంలో ఒక శాశ్వతమైన ప్రత్యేక గుర్తింపుని పొందినారు. వాటిని వ్యాసం పరిమితి రిత్యా ప్రాథమికంగా పరిచయం చేయడం ద్వారా సురవరం కఅషిని, సాహిత్య సేవని అర్థం చేసుకోగలం. ఇందులో సృజనాత్మక మరియు పరిశోధనాత్మక రచనలున్నాయి.

### రామాయణ విశేషము :

ఇది 1957లో వెలువరించిన రచన. దీనిని ఆంధ్ర రచయితల సంఘము, హైదరాబాదు వారు ప్రచురించారు. ఇది 402 పుటల గ్రంథం. ఆంధ్ర రచయితల సంగం నాటి కార్యదర్శి బి. రామరాజు సంపాదకీయ వాక్య రాశారు. అందులో విభూది పత్రిక సంపాదకులు విదిరె మఠము వీరభద్రశర్మ వాక్య కూడా చూడవచ్చు.పెండ్యాల వెంకట సుబ్రహ్యమణ్య శాస్త్రి 6 పుటల పీఠికను రాశారు. అనుముల వెంకట సుబ్రమణ్య శాస్త్రి జనగామ గారు

మలి పీఠిక రాశారు. రామాయణము - ఇలియడ్ పురాణము - చ్యవన రామాయణము - భృగువెవ్వరు - వాల్మీకి యెవరు-రామాయణ ప్రాశస్త్యము - ఇలియడ్ పురాణము - హెూమరు కాలము - దేశి విదేశీ పురాణాలు - వివిధ రామాయణ కథలు - జైన రామాయణము - జైనకథ - రాక్షసవానరోత్పత్తి - రావణునిదిగ్విజయము - హనుమంతుని జన్మకథ - శ్రీరాముని జననము - సీతాపహరణము - సీతాన్వేషణము - యుద్ధకాండము వంటి అంశాలను సురవరం ప్రతాపరెడ్డి విశ్లేషించడం జరిగింది.

## మొగిలాయి కథలు :

ఇవి సంపుటాలుగా వెలువడినాయి. అణా గ్రంథ మాల ప్రచురణ సంస్థ వీనిని వెలువరించింది. దాని ప్రకాశకులు వెల్దుర్తి మాణిక్యాల రావ్, కె.సి. గుప్తా గార్ల వచనాలు గ్రంథ ప్రారంభంలో చూడవచ్చు. 38 పుటల రెండవ భాగములో ఐదు కథలున్నాయి. అవి 1. భేతాలు బేటీ 2. రంభ 3. చేద్దామంటే పురసతు లేదు 4. ఫకీరు బిడ్డ 5.రుమాలును బర్రె తినిపోయింది.

## ప్రాథమిక స్వతము :

సురవరం ప్రతాపరెడ్డి మరొక రచన ఇది. దీనిని 1938లో ప్రచురించడం జరిగినది. ఇది సమాజంలో నివసించే సగటు మనిషికి ఉండే స్వతంత్ర్యములు ఎటువంటివి, వాటిని అందించడానికి వ్యక్తులు చూపాల్సిన విచక్షణను సాహిత్య కోణంలో తెలిపిన గ్రంథం ఇది. దీనిలో వ్యక్తికి వ్యవస్థకి మధ్య గల సామాజిక వంతెనను ఇందులో దర్శించవచ్చు . దీనిలో భావ - స్వాతంత్ర్యం - సమావేశ స్వాతంత్ర్యం - మత స్వాతంత్ర్యం - సమావేశ స్వాతంత్ర్యం - ఆత్మ స్వాతంత్ర్యం - రచనా స్వాతంత్ర్యం - వాక్ స్వాతంత్ర్యం మొదలైన అంశాలను సురవరం వివరించడం జరిగింది. అందులో భాగంగా న్యాయస్థానాలు, పత్రికలు పోషించాల్సిన పాత్రని తెలపడం జరిగింది.

## సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు :

ఈ వ్యాసాల రెండోభాగం గ్రంథాన్ని 1988లో ప్రచురించడం జరిగింది. దీనిని సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ఆంధ్ర సారస్వత పరిషత్తు హైదరాబాద్ వారు ప్రచురించారు. ఇందులో 25 వ్యాసాలలో ఈ రచయిత తెలుగు ప్రాంతాల్లోని విశిష్టమైన వ్యక్తుల గురించి, కవుల గురించి, సాహితీ మూర్తుల గురించి, బహుముఖ ప్రజ్ఞాశీలుల గురించి విశ్లేషించడం చేశారు. ఈ వ్యాసాల్లో పానగల్లు కోట, మా ఊరు హజరత్ ఉమర్ రాజా, జయసింగ్ దివాన్, బహదూర్ వి నాగమయ్య, పండిత మాడపాటి హనుమంతరావు, రాజ బహదూర్ వెంకట రామారెడ్డి, కొండా వెంకట రంగా రెడ్డి, ఆంధ్రుల కుల వ్యవస్థ, ప్రాచీనార్యుల వర్ణ వ్యవస్థ, వర్ణాంతర వివాహాలు, హిందూ ధర్మ శాస్త్రం అందు స్త్రీల స్థానము, తెలంగాణ చరిత్రము, హైదరాబాదు రాష్ట్రం లోని చారిత్రక స్థలములు మొదలైన అంశాలతో కూడిన విలువైన వ్యాసంలున్నవి.

## సురవరం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రిక సంపాదకీయాలు :

నిజాం కాలంలో ఉర్దూ చదువుకునే భాషగా పరిపాలన భాషగా ఏలుబడిలో ఉన్నటువంటి కాలంలో తెలుగు సాహిత్యాలు రాణించటము ప్రత్యేకించి తెలుగులో వ్యాసాలు సంపాదకీయాలు రాయటం అనేది చాలా ధైర్యంతో కూడిన పని. దానిని సురవరం ప్రతాపరెడ్డి ఎంతో సాహసంతో చేశారని చెప్పాలి. దీని మొదటి గ్రంథాన్ని సురవరం ప్రతాపరెడ్డి సాహిత్య వైజయంతి ఆంధ్ర సరస్వతి పరిషత్తు హైదరాబాద్ వారు ప్రచురించారు. దీనిలో ఫాదరీల దౌర్జన్యం, హైదరాబాద్ పరిశ్రమలు, సరోజినీ దేవి గారి నిర్బంధము, హైదరాబాద్ స్త్రీల ఉత్సాహము, సత్యమును మెచ్చిన మంత్రి, 21 రోజులు ఉపవాస దీక్ష, నిజాం రాష్ట్రం నందు ఖద్దరు, రాజకీయంలో నిజాం రాష్ట్ర ప్రజలు, భావ కవిత్వం, ఆర్య సమాజ ఉత్సవములు, సిరిసిల్ల ఆంధ్ర మహాసభ హైదరాబాద్ పరిపాలన నివేదిక, పరిశోధక మండలి మొదలైనటు వంటి విలువైన వ్యాసాలున్నవి. ఈ వ్యాసంలలో ప్రతాపరెడ్డి ఆనాటి సమాజాన్ని ఆవిష్కరించారు.

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

వీటితోపాటు ఉచ్చల విషాదము, యువజన విజ్ఞానము, భక్తతుకారం, ప్రజాధికారములు అనేటువంటి రచనలు సురవరం ప్రతాప్ రెడ్డి వెలువరించారు. ఈ విధంగా సురవరం ప్రతాప్ రెడ్డి తన జీవితకాలంలో ప్రామాణికమైన రచన వ్యాసంగంతో పరిశోధనాత్మక కోణంలో చక్కని వ్యాసాలను వెలువరించి తెలుగు నాట శాశ్వతమైన కీర్తిని పొందినారు.

తెలుగువారికి చూపునిచ్చిన మహానుభావుల్లో సురవరం ప్రతాపరెడ్డిగారొకరు. వారి స్వాతంత్ర్య మహత్వాకాంక్ష గొప్పది. 'ప్రజాధికారములు' 'ప్రాథమిక స్వత్వములు' అనే రెండు పుస్తకాలు చూడండి. మానవుడి ప్రాథమిక హక్కుల కోసం వారెంత పోరాడిందీ 'ప్రాథమిక స్వత్వములు' తెలియజేస్తుంది. వారి చారిత్రక దఅష్టి గురించి ఇవాళ మనం ప్రత్యేకించి చెప్పుకోదగ్గ పని లేదు. ఈ పుస్తకాలు రెండూ 1939నాటి 'భారత ప్రభుత్వ చట్టం' వచ్చిన కాలంలో రాసినవి కాబట్టి వీటికి ఎంతో చారిత్రక ప్రాధాన్యత వుంది. ఇవన్నీ నడుస్తున్న చరిత్రగా వున్నప్పటి కాలానికే వెళ్ళి మనం చదువుకోవచ్చు. తెలుగులో చరిత్రను ఆధునికత వైపు మళ్ళించడంలో సురవరం ప్రతాపరెడ్డిగారి సాహిత్య సేవ చాలా వుందని వారి వ్యాసాలు చూస్తే తెలుస్తుంది. నిజాం సర్కారుతో పోరాడుతున్నా ముస్లిములపట్ల అత్యంత సోదరభావంతో మెలిగారనీ, ఇస్లాం పట్ల వారికి గౌరవభావం మెండుగా వుండేదనీ వారి 'హజరత్ ఉమర్' వ్యాసం చూస్తే అర్థమవుతుంది. హజరత్ ఉమర్ గురించి మాట్లాడేటప్పుడు పొరపాటు దొర్లకుండా ముస్లిమైన ప్రతివాడూ జాగరూకత వహిస్తాడు. అలాంటిది హజరత్ ఉమర్ గురించి అక్షరం పొల్లు పోకుండా రాయగలిగారంటే వారి అవగాహనా సామర్థ్యం ఎంత లోతైనదో అర్థం చేసుకోవచ్చు.

ఈ విధంగా ప్రజలను చైతన్యం చేస్తూ రచనలు సాగించిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు సాంస్కృతిక చరిత్రలో ఒక అధ్యాయం అని చెప్పొచ్చు. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులు. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి సంపాదకుడిగా, పత్రికా రచయితగా ప్రసిద్ధి చెందాడు. ఆంధ్రుల సాంఘిక చరిత్ర, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, గ్రంథాలయోద్యమము సురవరం ఇతర ముఖ్య రచనలు. నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషి చేశాడు. జీవితం చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు. తెలుగుజాతికి ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పైన ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందింది. 1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను 'కేంద్ర సాహిత్య అకాడమి' అవార్డు లభించింది. ఇలా సుదీర్ఘ కాలం సాహిత్య సాంస్కృతిక ప్రయాణం సాగించిన సురవరం ప్రతాపరెడ్డి జీవితం ఎందరికో ఆదర్శం. ఆయన వెలువరించిన సాహిత్యం నిత్యం ఎందరికో స్ఫూర్తి, ఎల్లప్పుడూ వారి సాహిత్యాన్ని కవులు, పరిశోధకులు ఎక్కోడో ఒక చోట స్మరణ చేస్తూనే ఉంటారు.

**ఆధార గ్రంథాలు :**

1. ప్రతాపరెడ్డి సురవరం - సురవరం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రిక సంపాదకీయాలు మొదటి సంపటం. 1989.
2. ప్రతాపరెడ్డి సురవరం - సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు 2వ భాగం 1988.
3. ప్రతాపరెడ్డి సురవరం - రామాయణ విశేషము, 1957.
4. ప్రతాపరెడ్డి సురవరం - ప్రాథమిక స్వతము, 1938.
5. సురవరం ప్రతాపరెడ్డి టీ.వికీపీడియా.ఆర్గ్/వికీ, గూగుల్.

★★★

Southern Private Lecturers Teachers Organisation (SPLTO) ఆధ్వర్యంలో

# డా॥. ఎ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం




ఉస్మానియా కళాశాల సహాచార్యులు డా॥. మండి అన్వర్ హుస్సేన్ గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు



డా॥. లంకపల్లి బుల్లయ్య కళాశాల సహాచార్యులు
డా॥. అంగటి పైడిరాజు గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు



యం.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల సహాచార్యులు
డా॥. కప్పాల పుష్పమ్మ గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు



ఆర్.జి.యు.కె.టి. ఐఐఐటి, ఇడుపులపాయ కళాశాల సహ చార్యులు
డా॥. విరుపాక్షి ప్రభాకర్ గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు



ఎస్.పి.ఎల్.టి.ఓ స్టేట్ ప్రెసిడెంట్ (కాలేజ్ విభాగం)
శ్రీ కె. గోవిందరాజులు గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు,
ఎ.సి. కళాశాల ప్రిన్సిపల్ డా॥. మోజెస్.

భావవీణ

November 2024

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

ISSN No. 2456-4702

RNI No. APTEL/2003/12253


## Southern Private Lecturers Teachers Organisation (SPLTO) ఆధ్వర్యంలో

## డా॥. ఎ.పి.జె. అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం




ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారిని సత్కరిస్తున్న ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు




ఎ.సి. కళాశాల ప్రిన్సిపల్ డా॥. మోజెస్ గారిని సత్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు మరియు ఎస్.పి.ఎల్.టి.ఓ సభ్యులు


Edited, Printed and Published by Dr. P. Nagaiah, # 135-14-716, Dwaraka Nagar, 12th Lane, Nagaralu, Guntur - 522034. Cell : 9949929674, 7989088274.
E-mail : bhavaveena2024@gmail.com, Printed at : GLS Graphics, Guntur - 2. Ph. 9494660509.